


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:39 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | సోమవారం , అక్టోబర్,05, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## నిరసనల్లో మహిళా జర్నలిస్టులపై పోలీసుల లైంగిక వేధింపులు..



జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న నిరసనలు.
ముగ్గురు మహిళా జర్నలిస్టుల ఫిర్యాదు.
పోలీసులపై లైంగిక వేధింపుల ఆరోపణలు.
ఫిర్యాదులు క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ.

## అవును..

### విమానాన్ని కూల్చేయాలనుకున్నా:

నేరాన్ని అంగీకరించిన కోపైలట్



## జాన్వీ ఏఐ వీడియోపై హైదరాబాద్‌లో కేసు నమోదు



సినీ నటి జాన్వీ కపూర్ ఏఐ వీడియో పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# మల్లమ్మకుంట రైతులకు శుభవార్త

**నష్టపరిహారం పెంచాల్సిందిగా సీఎంని కోరిన సంపత్ కుమార్**

**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**



అలంపూర్ నియోజక వర్గంలోని తుమ్మిళ్ళ లిఫ్ట్ కింద నిర్మించబోయే మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ పూర్తి అయ్యి భూ నిర్వాసితులకు ఇవ్వాల్సిన నష్ట పరిహారం విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్. ఏ సంపత్ కుమార్ సుదీర్ఘ చర్చలు జరిపారు. ఇంతకు ముందే ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎకరాకు పదహారు లక్షల యాభై వేలు రూపాయలు కాకుండా ఆ నష్ట పరిహారాన్ని( మరింత పెంచాలని ముఖ్యమంత్రి సంపత్ కుమార్ కోరారు. సంపత్ కుమార్ విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిని కోల్పోయే రైతులకు ఇబ్బంది లేకుండా తగిన నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంలో సంపత్ కుమార్ కీలకంగా వ్యవహరించి అలంపూర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం కొరకు చూపుతున్న శ్రద్ధను సీఎం ప్రశంసించారు.

# 2029లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం: చంద్రబాబు



తెనాలి: ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2029లోపు వందశాతం ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. 12 ఏళ్లలో నాలుగు కోట్లకుపైగా పక్కా ఇళ్లు నిర్మించిన ఏకైక ప్రభుత్వం ఎన్డీయే అని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం బుర్రిపాలెంలో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణ పైలెట్ ప్రాజెక్టుకు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. "ప్రతి కుటుంబానికి భరోసా.. కూటమి ప్రభుత్వం. సంక్షేమం, అభివృద్ధితోపాటు ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తాం. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీలో ఇళ్ల నిర్మాణం చేస్తున్నాం. ఈ సాంకేతికతతో రెండేళ్ల సమయానికి బదులుగా.. మూడు నెలల్లోనే నిర్మాణం పూర్తవుతుంది. ఇలా 117 ఇళ్ల నిర్మాణాన్ని ప్రయోగాత్మకంగా చేపడుతున్నాం.

పేజి 2లో ▶

## వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్‌రావు

**6 గ్యారెంటీల అమలులో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్‌రావు.**



- మైనారిటీలకు రూ.4 వేల కోట్ల హామీ ఏమైందని ప్రశ్న.
- మైనారిటీ సంక్షేమ నిధులు తగ్గాయని ఆరోపణ.
- మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని విమర్శ.
- కల్యాణలక్ష్మి బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్.
- 2 లక్షల మంది సాయం కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడి.
- గజ్వేల్‌లో అభివృద్ధి మందగించిందని ఆరోపణ.
- కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ.

## గృహ నిర్మాణంలో నవ శకం మొదలైంది:

**డిప్యూటీ సీఎం పవన్**



# తెలంగాణలో కరవు పరిస్థితి చూస్తుంటే బాధగా ఉంది: కవిత

హైదరాబాద్: రాష్ట్రంలో కరవు పరిస్థితి చూస్తుంటే బాధగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వరుణయాగం చేసి.. చేతులెత్తేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికీ కరవు మండలాలను ప్రకటించలేదన్నారు. కరవు మండలాలను ప్రకటిస్తే.. రైతులకు కేంద్రం సాయం చేస్తుందని చెప్పారు. మీడియా సమావేశంలో కవిత ఈమేరకు మాట్లాడారు.

"కృష్ణ జలాలు కుప్పం వరకు తరలిపోయాయి. మన పాలమూరుకు రాని పరిస్థితి. సీఎం రేవంత్‌రెడ్డి.. చంద్రబాబుకు నీళ్లను గిఫ్ట్‌గా ఇస్తున్నారు. హైదరాబాద్ సహా చాలా పట్టణాల్లో నీటి కొరత ఉంది. సాగుకు ఆరేడు గంటలకు మించి విద్యుత్ ఎక్కడా రావడం లేదు. కరెంటు కోతలు నిరూపించేందుకు కొండారెడ్డిపల్లికీ వస్తాను. ప్రభుత్వం రైతులకు కరెంటు ఇచ్చి తీరాల్సిందే" అని కవిత పేర్కొన్నారు.



# త్వరలోనే తీపి కబురు

**పోడు భూముల సమస్యను పరిష్కరిస్తా**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశంలో మంత్రి పొంగులేటి పాల్గొని, ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, బృందాలుగా గ్రామ, మండల స్థాయిలో విస్తృతంగా పనిచేయాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ప్రజాపాలనలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా ముందుకు సాగుతున్నాం అని అన్నారు.

పేజి 2లో ▶

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం:

**ఆలూరు సీఐ**

- దేవరగట్టు బన్ని ఉత్సవంలో అల్లర్లకు పాల్పడొద్దు: పోలీసులు.
- విరుపాపురంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.
- తనిఖీల్లో 62 రింగు కర్రలు స్వాధీనం.
- పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచన.



# ఎస్ఎల్‌బీసీలో క్లిష్ట దశను దాటాం

- ప్రమాదం జరిగిన ప్రాంతంలోని బలహీన
- శిలల మండలాన్ని దాటిన తవ్వకాలు
- ఐదారు నెలల్లో సుమారు 700 మీటర్ల పురోగతి
- అదనపు యంత్రాలు, జర్మనీ నుంచి లోకోమోటివ్‌తో పనుల వేగం పెంపు
- 2028 జూన్ నాటికి నీటి సరఫరా లక్ష్యం.. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం
- -మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



# సంపాదకీయం

## ఇక్కడా... అక్కడా ఒకటి మిస్!

రాజకీయ ప్రత్యర్థులను ఆత్మరక్షణలోకి నెట్టడంలో తెలంగాణ సీఎం చూపిస్తున్న తెగువను ఏపీ సీఎం చంద్రబాబు ఒంటబట్టించుకోవాలని తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు భావిస్తూ ఉండగా.. నాయకులు, కార్యకర్తలను కలుపుకొని వెళ్లడంలో చంద్రబాబును చూసి తమ సీఎం రేవంత్ నేర్చుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు.
రేవంత్‌లో అంతులేని తెగువ ఉంది. రాజకీయ రణ క్షేత్రంలో ప్రత్యర్థులను మాటలతో చీల్చి చెండాడడంలో మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన ఏ మాత్రం తీసిపోరు. అధికారంలో ఉండి కూడా ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడవేయగల నేర్పరితనం రేవంత్ సొంతం. అయితే పార్టీలో అందరినీ కలుపుకొని వెళ్లడంలో మాత్రం ఆయనకు మైనస్ మార్కులే వేయాల్సి ఉంటుంది.
ఇబ్బందికర పరిస్థితి ఎదురైనప్పుడల్లా రేవంత్ అఫెన్స్ మార్గాన్ని ఎంచుకుంటారు. రాజకీయాల్లోనే కాదు ఏ అంశంలోనైనా డిఫెన్స్‌లో ఉండటం కన్నా అఫెన్స్‌లో ఉండటమే వాంఛనీయం.
తెలంగాణ వనరులను కేసీఆర్ కుటుంబం దోచుకుందని ప్రజలను నమ్మించే ప్రయత్నం ద్వారా తమ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల నుంచి ఆయన ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు.
కాంగ్రెస్ పార్టీలో అత్యధికులు రేవంత్ వ్యవహార శైలి పట్ల సంతోషంగా లేని మాట వాస్తవం. ఒకరిద్దరు మినహా మిగతా మంత్రులలో ఏదో తెలియని అసంతృప్తి! ఎమ్మెల్యేలలో కూడా ఇదే పరిస్థితి. రాజకీయ ప్రత్యర్థులను అలవోకగా ఆత్మరక్షణలో పడవేయగలుగుతున్న రేవంత్ ఆయా సందర్భాలలో లౌక్యం కొరవడటం, అందరినీ కలుపుకొని వెళ్లలేక పోవడం వల్ల సొంత పార్టీ వ్యవహారాల్లో ఆత్మరక్షణలో పడుతున్నారు.
రాజకీయ గురువు చంద్రబాబుతో పోల్చితే రేవంత్‌లో తెగువ, తెంపరితనం ఎక్కువ. అయితే సహనం విషయంలో మాత్రం రేవంత్ చంద్రబాబుకు సరిరారు. భూదేవికి ఉన్నంత ఓర్పు చంద్రబాబుకు ఉంటుంది. రాజకీయంగా తనను తీవ్రంగా దూషించే వాళ్లను కూడా కలుపుకొని వెళ్లగల నేర్పు, ఓర్పు ఆయన సొంతం.
ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన రాజకీయాలు మాత్రమే చేస్తారు. రాజకీయమే శ్వాసగా

## ఎస్ఎల్‌బీసీలో క్లిష్ట దశను దాటాం

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,**
అక్టోబర్ 4: శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల్లో అత్యంత క్లిష్టమైన భూగర్భ పరిస్థితులను అధిగమించి కీలక ముందడుగు వేశామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో ప్రమాదం జరిగిన ప్రాంతంలోని బలహీన శిలల మండలాన్ని (షియర్ జోన్) జాగ్రత్తగా దాటడంతో పనుల వేగం పెంచేందుకు మార్గం సుగమమైందన్నారు. అదనపు యంత్రాలను రంగంలోకి దించి, తవ్విన రాళ్లు, మట్టిని బయటకు తరలించే వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో వేగంతోపాటు కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కీలక నీటిపారుదల ప్రాజెక్టుల అమలుపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, అదనపు యంత్రాల వినియోగంపై చర్చించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతంలోని మెట్ట ప్రాంతాలకు 30 టీఎంసీలకు పైగా నీటిని అందించి, ఏళ్ల తరబడి వేధిస్తున్న నీటి కొరతను తీర్చాలన్నదే లక్ష్యమని తెలిపారు. 2028 జూన్ నాటికి నీటిని అందించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించి, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**ఐదారు నెలల్లో 700 మీటర్లు**
గడిచిన ఐదారు నెలల్లో సొరంగం తవ్వకాలు సుమారు 700 మీటర్లు ముందుకు సాగినట్లు ప్రాజెక్టు బృందం మంత్రికి వివరించింది. అవుట్‌లెట్ వైపు సుమారు 450 మీటర్లు, ఇన్‌లెట్ వైపు 250 మీటర్ల మేర పురోగతి నమోదైందని తెలిపింది. తీవ్రమైన భూగర్భ, సాంకేతిక సమస్యలతోపాటు యంత్రాలు, తవ్విన పదార్థాల రవాణాలో ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తూ ఈ పురోగతి సాధించినట్లు పేర్కొంది. మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన సొరంగం పనులు సుమారు 79 శాతం పూర్తయ్యాయని, మరో 9.1 కిలోమీటర్ల మేర తవ్వకాలు మిగిలి ఉన్నాయని వివరించింది. అత్యంత ప్రమాదకరమైన షియర్ జోన్‌ను దాటడం ప్రాజెక్టులో ముఖ్యమైన ముందడుగని ఉత్తమ్ పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసిన అధికారులు, కార్మికుల కృషిని అభినందించారు. ఈ పురోగతిని కొనసాగిస్తూ సొరంగంలో 20 కిలోమీటర్లకు పైగా లోపల పనిచేస్తున్న సిబ్బంది భద్రతను కాపాడేందుకు అధికారులు, గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాగ్రత్తగా సాగిన తవ్వకాలు
సొరంగం పనులకు నేతృత్వం వహిస్తున్న భారత సైన్యానికి చెందిన సొరంగ నిర్మాణ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఇన్‌లెట్ వద్ద ఎదురైన పరిస్థితులను వివరించారు.
బలహీనమైన నేల, రాళ్లు ఒక్కసారిగా విరిగిపడే రాక్ బర్స్ట్ వంటి ప్రమాదకర పరిస్థితుల కారణంగా మరో ప్రమాదం జరగకుండా తొలి నెలల్లో తవ్వకాల వేగాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించినట్లు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) చిక్కుకుపోయిన ప్రాంతాన్ని చుట్టి వెళ్లేలా చేపట్టిన మళ్లింపు తవ్వకాల్లో మరింత బలహీనమైన శిలల మండలం ఎదురైందని వివరించారు. ఈ ప్రాంతాన్ని సురక్షితంగా దాటేందుకు 140 మిల్లీమీటర్ల సీమ్‌లెస్ పైపులతో తవ్వకాలు జరిగే భాగానికి ముందుగా గొడుగు మాదిరి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బలమైన రిబ్‌లను అమర్చడం, దశలవారీగా తవ్వడం, ముందున్న శిలల పరిస్థితిని తెలుసుకునేందుకు పరీక్షా డ్రిల్లింగ్ చేయడం, అదనపు రక్షణ ఏర్పాట్లతో ప్రమాదాలను నియంత్రిస్తూ ముందుకు సాగినట్లు చెప్పారు. ప్రస్తుతం శిలల పరిస్థితి మెరుగుపడుతుండటంతో సాధారణంగా పనులు సాగించే అవకాశం ఏర్పడుతోందని తెలిపారు.

**యంత్రాలతో వేగం పెంపు**
ప్రస్తుతం రెండు వైపులా కలిపి రోజుకు సుమారు ఎనిమిది మీటర్ల మేర పురోగతి నమోదవుతోందని ప్రాజెక్టు బృందం తెలిపింది. నిరంతరంగా సాధిస్తున్న పురోగతి రోజుకు ఏడు నుంచి ఏడున్నర మీటర్లుగా ఉందని, ఒకట్రెండు రోజుల్లో పది మీటర్లకు కూడా చేరిందని వివరించింది. అవుట్‌లెట్ వద్ద మూడు డ్రిల్లింగ్ భుజాలున్న బూమర్ యంత్రం ఇప్పటికే పనిచేస్తోందని, అక్కడ పనులు అవసరమైన వేగానికి చేరువలో ఉన్నాయని తెలిపింది. ఇన్‌లెట్ వద్ద కూడా ఇదే తరహా మరో యంత్రం అక్టోబరులో అందుబాటులోకి రానుందని పేర్కొంది. విద్యుత్‌తో నడిచే లోడర్లు, అధునాతన ఎక్స్‌కవేటర్లను కూడా పనుల్లో వినియోగిస్తున్నట్లు వివరించింది. జర్మనీ నుంచి తెప్పిస్తున్న రైలు ఇంజిన్ (లోకోమోటివ్) అక్టోబర్ నెలాఖరుకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని వినియోగంతో తవ్విన రాళ్లు, మట్టిని వేగంగా బయటకు తరలించవచ్చని, తద్వారా ఒక్కో దఫా పనికి పట్టే సమయం తగ్గుతుందని వివరించారు. సొరంగంలో 21 కిలోమీటర్ల వరకు దూరం నుంచి తవ్విన పదార్థాలను తరలించాల్సి రావడం ప్రధాన అవరోధంగా ఉందన్నారు.
తరలింపు ఆలస్యమైతే రాళ్లు, మట్టి లోపల పేరుకుపోయి, వాటిని తొలగించే వరకు తవ్వకాలు నిలిపివేయాల్సి వస్తోందని తెలిపారు. గతంలో ఒక్క దఫా పని చక్రం పూర్తయ్యేందుకు సుమారు 48 గంటలు పట్టేదని, ప్రస్తుతం దానిని 20 నుంచి 24 గంటలకు తగ్గించినట్లు ప్రాజెక్టు బృందం వివరించింది. అదనపు యంత్రాలు, వేగవంతమైన తరలింపు వ్యవస్థతో ఈ సమయాన్ని పది గంటలకు తగ్గించగలమని అంచనా వేసింది. అక్టోబర్ చివరి లేదా నవంబర్ ప్రారంభం నుంచి పనుల వేగం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అవసరమైన యంత్రాలను సకాలంలో సమకూర్చి, తవ్వకాల ప్రతి దశలో సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు.

**2028 మే--జూన్‌లో ప్రధాన సొరంగం అనుసంధానం లక్ష్యం**
టన్నెల్--1లో రెండు వైపుల నుంచి సాగుతున్న తవ్వకాలు 2028 మే--జూన్ నాటికి కలిసే దశకు చేరుకుంటాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. తవ్వకాలతోపాటే సొరంగం లోపలి గోడలను బలపరిచే స్ప్రే లైనింగ్ పనులు చేపడుతున్నారని, దీంతో సొరంగం అనుసంధానం పూర్తయ్యేలోపే లైనింగ్‌లో అధిక భాగాన్ని పూర్తి చేసే అవకాశం ఉందని సమీక్షలో వివరించారు. ప్రధాన సొరంగంతోపాటు టన్నెల్--2, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఇతర అనుబంధ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. వీటిలో ఏ పని అసంపూర్తిగా ఉన్నా నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. సుమారు 7.1 కిలోమీటర్ల పొడవున్న టన్నెల్--2లో సుదీర్ఘ విరామం తర్వాత లైనింగ్ పనులు తిరిగి ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో ఎంపీలు కె. రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, కె. జైవీర్‌రెడ్డి, వేముల వీరేశం, అనిల్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్; నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్; ఇంజినీర్ ఇన్ చీఫ్ ఓ.వి. రమేష్‌బాబు, సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## 2029లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాన్ని భ్రష్టు పట్టించింది. ఎక్కడో కొండల్లో.. గుట్టల్లో మంజూరు చేసింది. నివాసయోగ్యం కాని ఇళ్లను మంజూరు చేస్తే ఎవరికైనా లాభం ఉంటుందా? కరవు సీమను సిరుల సీమగా మారుస్తామని హామీ ఇచ్చాం. రిలయన్స్ వంటి పెద్ద సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి.
బుర్రిపాలెంలో ఇంకో హీరో వచ్చారు
బుర్రిపాలెం అంటే సూపర్‌స్టార్ కృష్ణ గుర్తొస్తారు. ఇప్పుడు అక్కడ ఇంకో హీరో వచ్చారు. ఆయనే పెమ్మసాని. కృష్ణ సినీ హీరో అయితే.. పెమ్మసాని పొలిటికల్ హీరో. అభివృద్ధి చేయడంలో పెమ్మసాని ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. నాకు కేబినెట్‌లో మొదట గుర్తొచ్చేది నాదెండ్ల మనోహర్. ధరలు పెరగకుండా ఆయన సమర్థంగా పనిచేస్తున్నారు. కూటమి ప్రభుత్వం కోసం త్యాగం చేసిన సీనియర్ నేత రాజేంద్రప్రసాద్. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అనునిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు” అని చంద్రబాబు అన్నారు.

**చంద్రబాబు విజన్.. దేశానికే దిక్సూచి: శివరాజ్‌సింగ్**
మధ్యప్రదేశ్‌కే కాదు.. ఏపీకీ తాను మామయ్యనేనని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో నిర్మించనున్న ఇళ్లకు సీఎం చంద్రబాబుతో కలిసి కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు విజన్ దేశానికే దిక్సూచిగా మారనుందని చెప్పారు. ఆయన సంకల్పం చాలా గొప్పదన్నారు. టెక్నాలజీపై ముందే ఆలోచించి కొత్త అధ్యాయాన్ని ఏపీలో అమలు చేస్తున్నారని చెప్పారు.

## గృహ నిర్మాణంలో నవ శకం మొదలైంది:

మొదటి పేజీ తరువాయి

అమరావతి: త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతతో రాష్ట్రంలో గృహ నిర్మాణంలో నూతన శకం మొదలైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ్ 2.0 కింద 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనపై పవన్ స్పందించారు. దేశంలోనే తొలిసారిగా త్రీడీ ప్రింటింగ్ ఇళ్లు నిర్మించే కార్యక్రమం ద్వారా గృహ నిర్మాణ రంగంలో వినూత్నమైన ఘట్టానికి తెరలేచిందని అభిప్రాయపడ్డారు. భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ పైలట్ ప్రాజెక్టును ఇక్కడ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అత్యాధునిక త్రీడీ సాంకేతికతతో బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెం గ్రామాల్లో 177 ఇళ్ల నిర్మాణం చేపట్టడంపై అభినందనలు తెలిపారు. కేవలం 10 రోజుల్లోనే పూర్తిస్థాయి ఇంటి నిర్మాణం, వ్యర్థాలను గణనీయంగా తగ్గించడంతో పాటు నాణ్యత, దృఢత్వం పెరుగుతాయని పవన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించే దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, సాంకేతిక ఆవిష్కరణలకు మద్దతుగా నిలుస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సాంకేతికత, వేగం, నాణ్యత, సంక్షేమం.. ఈ నాలుగింటినీ అనుసంధానిస్తూ కూటమి ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తోందన్నారు.

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం:

హాలహర్వి: దేవరగట్టులో నిర్వహించే బన్ని ఉత్సవంలో ఎలాంటి అల్లర్లకు పాల్పడ వద్దని ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి అన్నారు. హాలహర్వి మండలం విరుపాపురం గ్రామంలో ఆదివారం హాలహర్వి, హొళగుంద ఎస్సైలు ఈశ్వరరావు, దిలీప్ కుమార్, ఆలూరు సర్కిల్ సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 62 రింగు కర్రలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా అందరూ కలిసి కట్టుగా నిర్వహించుకోవాలని సూచించారు. గొడవలు, అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## త్వరలోనే తీపి కబురు

మొదటి పేజీ తరువాయి

దశాబ్దాలుగా ఉన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపిస్తూ రాష్ట్రంలోని రైతులకు, సామాన్యులకు భూసమస్యల నుంచి ఊరట కలిగిస్తున్నది ప్రజా ప్రభుత్వం అని మంత్రి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తరతరాలుగా పోడు చేసుకుంటూ, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారి భూసమస్యల పరిష్కారంపై, అటవీ భూములకు సంబంధించి కొన్ని అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున, కేంద్రంతో సంప్రదించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వం దానిపై ఆలోచన చేసి కార్యరూపం దాల్చేలా త్వరలోనే తీపి కబురు ప్రకటిస్తాం అని మంత్రి స్పష్టం చేశారు.

## మల్లన్నగండి జలాశయంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గల్లంతు

నర్మెట్ట: జనగామ జిల్లా నర్మెట్ట మండల పరిధిలోని మల్లన్నగండి జలాశయంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గల్లంతయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన పడాల కల్యాణ్(27) ఆదివారం సెలవు దినం కావడంతో ఎనిమిది మంది మిత్రులతో కలిసి నర్మెట్ట మండలం దొంగ చెలిమి తండా శివారులో ఉన్న జలాశయం వద్దకు వెళ్లాడు. మిత్రులతో కలిసి చుట్టుపక్కల ఉన్న ప్రకృతి అందాలను తిలకించి.. అనంతరం గేట్ల ప్రాంతం నుంచి ప్రమాదవశాత్తు జలాశయంలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది



యువకుడి కోసం గాలింపు చేపట్టారు.

## నిరసనల్లో మహిళా జర్నలిస్టులపై పోలీసుల లైంగిక వేధింపులు..

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రెండు రోజులుగా ఆందోళనకారులు నిరసనలు కొనసాగిస్తున్నారు. శనివారం నిరసన జరుగుతున్న సమయంలో పోలీసు సిబ్బంది తమను లైంగికంగా వేధించారని ముగ్గురు మహిళా జర్నలిస్టులు (షఈఎవఅ యశీబతీఋశ్రీఱర్ం) ఫిర్యాదు చేశారు. పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుంటున్న సమయంలో అక్కడ మహిళా సిబ్బంది ఎవరూ లేకపోవడాన్ని ప్రశ్నించినందుకు ఏసీపీ వివేక్ భగత్ తమను అసభ్యంగా తాకుతూ వెనక్కి నెట్టేశారని ఆరోపించారు. దీంతో వారి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ కోసం ఈ ఫిర్యాదులను క్రైమ్ బ్రాంచ్ అధికారుల(జతీఱఎవ దీతీఋఅష్ట్ర)కు బదిలీ చేసినట్లు దిల్లీ పోలీసులు వెల్లడించారు.
మరోవైపు ఈ నిరసనల్లో ఇప్పటి వరకు వెయ్యి మందికిపైగా నిరసనకారులను అదుపులోకి తీసుకొని, కొన్ని గంటల అనంతరం వదిలేసినట్టు పోలీసులు (ఐవశ్రీష్టఱ ూశీశ్రీఱఎవ) వెల్లడించారు. ఆందోళనలపై నిషేధం ఉన్నప్పటికీ సామాజిక సంస్థలు, విద్యార్థి సంఘాల నేతలు జంతర్‌మంతర్ వద్ద గుమిగూడడంతో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ఆదివారం కూడా నిరసనలు కొనసాగే అవకాశం ఉండడంతో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్‌కుమార్ వైదొలగకపోతే ఈనెల 10న దిల్లీలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వెల్లడించింది. దేశప్రజలంతా ఈ నిరసలో పాల్గొనాలని పిలుపునిచ్చింది.
ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మహిళా జర్నలిస్టులపై అనుచిత చర్యలకు పాల్పడిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారని హోంమంత్రి అమిత్‌షాను ప్రశ్నించారు.

## అవును.. విమానాన్ని కూల్చేయాలనుకున్నా:

మొదటి పేజీ తరువాయి

ఫ్లైదుబాయ్ విమానాన్ని హైజాక్ చేయడానికి యత్నించాడని అనుమానిస్తున్న కో పైలట్ హమామ్ అల్–హమ్మామీ తన నేరాన్ని అంగీకరించాడు. విమానాన్ని కూల్చివేయాలని అనుకున్నానని.. పథకం ప్రకారమే కెప్టెన్ స్మిత్ మచ్చర్ దృష్టి మళ్లించి, దాడి చేశానని విచారణలో పేర్కొన్నాడు. తనకు మరణమంటే భయం లేదంటూ వ్యాఖ్యానించాడు. అయితే ఈ కుట్ర వెనుక ఎవరున్నారనే విషయం మాత్రం వెల్లడించలేదు.
అతడికి అంతర్జాతీయ ఉగ్ర ముఠాలతో గానీ, ఇరాన్‌తో గానీ ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే విషయంపై ఇజ్రాయెల్, సౌదీ అరేబియా బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. హమ్మామీ యూఏఈలోనే జన్మించాడు. తండ్రి ఒమన్ జాతీయుడు. తల్లి సిరియా జాతీయురాలు. ఫ్లైదుబాయ్‌లో చేరడానికి ముందు అతడు ఒమన్, సిరియా, మొరాకోల్లోనూ గడిపాడు. సిరియాలో సుదీర్ఘకాలం జరిగిన అంతర్యుద్ధ సమయంలో అతడు అక్కడే ఉన్నాడని..అప్పుడే అతడు ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై ఉంటాడని అధికారులు అనుమానిస్తున్నారు. అతడి సోషల్ మీడియాలో వేల సంఖ్యలోఉగ్రవాద పోస్టులు, సందేశాలు ఉన్నట్లు గుర్తించారు. విచారణ కొనసాగుతోందన్నారు.

## జాన్వీ ఏఐ వీడియోపై హైదరాబాద్‌లో కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సినీ నటి జాన్వీ కపూర్ ఏఐ వీడియో(ఝఱఅష్ట్రజఱ ాాా× జఱఎవశీ)పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ‘దేవర’ సినిమాలోని ‘చుట్టమల్లే’ పాటలో జాన్వీని అసభ్యంగా చూపిస్తూ కొందరు నెట్టింట పోస్టులు పెట్టారు. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి జాన్వీ కపూర్, ఎన్టీఆర్, చిరంజీవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అసభ్యకరమైన కంటెంట్‌ను ఎవరూ చూడొద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఏఐ దుర్వినియోగం కట్టడికి కఠినమైన నిబంధనలు తీసుకురావాలన్నారు.

## వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు (ఝతీఱంష్ట్ర ాశీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. తెలంగాణ తురక కాశ సంక్షేమానికి చేయూత కార్యక్రమంలో భాగంగా గజ్వేల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 90 మంది కాశ కార్మికులకు స్టోన్ కటింగ్ మిషన్లను హరీశ్‌రావు ఈరోజు (ఆదివారం) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో మైనారిటీల సంక్షేమానికి కేటాయింపులు, ఖర్చు తగ్గాయని చెప్పుకొచ్చారు.
మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పింది..
మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని.. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని హరీశ్‌రావు అన్నారు. విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా జీతాలు అందడం లేదని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్లన్నసాగర్‌ను కేసీఆర్ అద్భుతంగా నిర్మించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గజ్వేల్ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌తో గజ్వేల్‌కు సాగునీరు అందించే ప్రయత్నం చేశామని వెల్లడించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు విడుదల చేస్తే మల్లన్నసాగర్‌కు నీరు వస్తుందని వివరించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు విడుదల చేయకపోవడంతో మల్లన్నసాగర్‌కు నీరందడం లేదని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కూలిపోయిందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. మల్లన్నసాగర్ పనుల్లో ఇంకా 5 శాతం వరకు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. కోర్టు కేసులను పరిష్కరించి మిగిలిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ నీటిని హైదరాబాద్‌కు తరలించేందుకు భారీ పైపులైన్లు వేశారని చెప్పారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.
కల్యాణలక్ష్మి బకాయిలను చెల్లించాలి..
వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు కేసీఆర్ హయాంలో ఇళ్లు, మౌలిక వసతులు కల్పించామని ప్రస్తావించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని, వెయ్యి రోజులు దాటినా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. కల్యాణలక్ష్మి పథకాన్ని ఎన్నికల హామీ లేకపోయినా కేసీఆర్ ప్రారంభించారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో 2.50 లక్షల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రతి ఏడాది రూ.2,600 కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి చెక్కుల కోసం రాష్ట్రంలో 2 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. పెళ్లిళ్లు చేసుకున్న పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి సాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పట్టుబట్టారు.
రైతులకు నాణ్యమైన విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్‌లో రోడ్లు, డ్రైనేజీ, ఆస్పత్రులు, కళాశాలలు, పాఠశాలల్లో అభివృద్ధి జరిగిందని చెప్పుకొచ్చారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో గజ్వేల్‌లో అభివృద్ధి మందగించిందని అన్నారు. గజ్వేల్‌లో కొత్త అభివృద్ధి పనుల కంటే ‘ఇళ్లు, దుకాణాలు అద్దెకు’ బోర్డులే కనిపిస్తున్నాయని తెలిపారు. గజ్వేల్ ప్రజలు ఎవరు ఏం చేశారో గమనిస్తున్నారన్నారు. పనులు చేసిన వారినే ప్రజలు గుర్తిస్తారని.. మాటలు చెబితే ప్రయోజనం లేదని చెప్పారు. కళ్ల ముందు కనిపించే అభివృద్ధినే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. గజ్వేల్ అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## జైసల్మేర్‌లో రెండు మగ గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షుల విడుదల

## దశాబ్ద కాలంగా శాస్త్రవేత్తలు, పరిశోధకులు చేసిన కృషికి మైలురాయి: భూపేందర్ యాదవ్

**ఢిల్లీ, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**

తీవ్ర అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ (బట్టమేక పక్షి) సంరక్షణలో కీలక ముందడుగు పడింది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఆదివారం రాజస్థాన్‌లోని జైసల్మేర్ ఎడారి జాతీయ ఉద్యానవనం పరిధిలోని సామ్ ప్రాంతంలో రెండు మగ గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షులను సహజ ఆవాసంలోకి విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో రాజస్థాన్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి సంజయ్ శర్మతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ, దాదాపు దశాబ్ద కాలంగా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరంగా చేసిన కృషికి ఇది మైలురాయి వంటి ఫలితమని పేర్కొన్నారు.గ్రేట్ ఇండియన్ బస్టర్డ్‌తోపాటు ఇతర జీవజాతుల



సంరక్షణకు శాస్త్రీయ సమాజం కృషి చేసేలా నిరంతరం మార్గనిర్దేశం, ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన 'ఎక్స్' వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళల టీమ్ గోల్ఫ్‌లో భారత్‌కు రజతం

## అదితి అశోక్, ప్రణవి శరత్ ఉర్స్, దీక్షా డాగర్‌కు ప్రధాని అభినందనలు

**ఢిల్లీ, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**

ఆసియా క్రీడలు--2026 మహిళల టీమ్ గోల్ఫ్ పోటీలో రజత పతకం సాధించిన భారత క్రీడాకారిణులు అదితి అశోక్, ప్రణవి శరత్ ఉర్స్, దీక్షా డాగర్‌లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.వీరి విజయం క్రీడ పట్ల వారికున్న దృఢ సంకల్పం, అంకితభావానికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ విజయపథంలో కొనసాగుతూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

"ఆసియా క్రీడలు--2026 మహిళల టీమ్ గోల్ఫ్ విభాగంలో రజత పతకం సాధించిన అదితి అశోక్, ప్రణవి శరత్ ఉర్స్, దీక్షా డాగర్‌లకు అభినందనలు. వారి దృఢ సంకల్పం, క్రీడపై ఉన్న మక్కువను ఈ విజయం చాటుతోంది. రాబోయే రోజుల్లో వారు మరిన్ని విజయాలను సాధించాలి" అని ప్రధానమంత్రి కార్యాలయం 'ఎక్స్' వేదికగా పేర్కొంది.

## మెట్టిగూడ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో

## రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్

**ట్రైన్ నైట్ న్యూస్ సికింద్రాబాద్అక్టోబర్:4/102026**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ డివిజన్ నాయకులు మహిళా నాయకురాలు రూప రూత్ క్లారి, కస్తూరి, సంతోషి , సుజాత నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## మళ్ళీ మోదీయే గెలుస్తారని, ఇండియా కూటమికి భయం

## అక్కడ రాహుల్, ఇక్కడ రేవంత్ రెడ్డి వస్తారనేది భ్రమ



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**

దేశ ప్రధానిగా మళ్లీ నరేంద్ర మోదీ నాలుగవసారి పదవిలోకి వస్తారనే భయం ఇండియా కూటమిని పట్టిపీడిస్తోందని, ఏపీ బీజేపీ నేత, ఉమ్మడి ఏపీ మున్సిపల్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ గౌరకపూడి చిన్నయ్య దొర అన్నారు. అందుకే, ఎలక్షన్ కమిషన్ పై లేనిపోని అపోహలు కల్పించి ఉద్యమాలంటూ యాగీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం లక్డీకాపూల్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు లో విలేకరుల సమావేశంలో చిన్నయ్య దొర మాట్లాడుతూ, ఈసీని , ఈవీఎంలను బీజేపీ మేనేజ్ చేసి ఉంటే, విపక్షాలకు వివిధ రాష్ట్రాలలో అన్ని సీట్లు, ఓట్లు దక్కేవి కావన్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చేది కాదని, కర్ణాటకలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వచ్చేవారా అని చిన్నయ దొర ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీన నాయకత్వంతో బాధపడుతోందని వాపోయారు. సాధారణ ఎన్నికలలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలో వస్తుందని చిన్నయ్యదొర ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ మీద, మూడేళ్ల

పరిపాలించిన కాంగ్రెస్ మీద కూడా ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్లో జగన్ మోహన్ రెడ్డి, మళ్ళీ అధికారంలోకి వస్తారనుకోవడం భ్రమ అని, ఇద్దరూ పగటి కలలతో, అధికారం సొంతం అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. భారత దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు మోదీ మళ్లీ నాలుగో సారి అధికారంలోకి రావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని చిన్నయ్య దొర చెప్పారు.

## గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**

అర్హులైన గీత కార్మికులకు లైసెన్సులు, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోసైటీలు రెన్యూవల్ కాలేదన్న సాకుతో పెన్షన్ అర్హుల దరఖాస్తును తిరస్కరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్ బహద్దూర్‌లో గౌర్ తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. సొసైటీలకు లైసెన్సుల కోసం రూ. 1,000 కోట్ల నిధి కేటాయించాలని, గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి డి.జి. సాయిలుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత ఉత్పత్తిదారుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కో- ఆర్డినేటింగ్ సెక్రటరీ బొమ్మగాని నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాను రూ. 10లక్షలు, పెన్షన్ రూ. 5వేలకు పెంచాలని కోరారు. కల్లు దుకాణాల సెక్యూరిటీ డిపాజిట్లు, కాంపౌండింగ్ ఫీజులు రద్దు చేయాలని, గీత కార్మికుల ప్రమాద బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా తాటి, ఈత వనల పెంపుకు 10 ఎకరాల చొప్పున భూమి కేటాయించాలని, కార్మికులకు సేఫ్టీ కిట్లు అందించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో వృత్తి నిర్వహిస్తున్న గీత కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాడంతో పాటు ఈనెల 19.20 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం 70 వార్షికోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిఎల్, మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్, దూసరి శ్రీరాములు, చింతపల్లి పుల్లయ్య, తప్పెట్ల రాములు, బందం నాగేశ్వరరావు, బి. తిరుపతిగౌడ్, జె. ఆనంద్‌గౌడ్, మల్లని సుధాకర్‌గౌడ్, కనుకమామిడి శ్రీశైలంగౌడ్, జె.నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల హక్కులకు భంగం కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ విధానాలు ఉన్నాయని మాజీమంత్రి,

## సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అసహనం వ్యక్తం చేశారు.

**హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్,4.**

ఓటర్ల హక్కులకు భంగం కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ విధానాలు ఉన్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అసహనం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్ లోని బెల్విర్డి గార్డెన్ అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఓటరు నమోదు ఎందుకని ప్రశ్నించారు. నూతన గ్రాడ్యుయేట్ లను మాత్రమే ఓటరు గా నమోదు చేసుకునే విధానాన్ని అమలు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా, ఆ విధంగా జరగడం లేదని అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో కూడా టెక్నాలజీ, కార్యక్రమంపై ఎలాంటి అవగాహన లేని వారిని బి ఎల్ ఓ లు గా నియమించడం వలన గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. దీని వలన లక్షలాది మంది ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించబడ్డాయని తెలిపారు. తిరిగి పేర్లు తొలగించబడ్డ ఓటర్లకు ఎన్నికల కమిషన్ నోటీసులు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై లేదా అని ప్రశ్నించారు.



పెద్ద వ్యవస్థ కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని ఎన్నికల కమిషన్ ఎందుకు తీసుకోవడం లేదన్నారు. త్వరలో గ్రాడ్యుయేట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అర్హులైన గ్రాడ్యుయేట్ లు ఓటరు గా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మీ ప్రాంతంలో, మీకు పరిచయమున్న గ్రాడ్యుయేట్ లు ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని కోరారు. ఓటు ఎవరికి వేయాలి అనేది అది మీ నిర్ణయంపై ఆధారపడి ఉందని, కానీ ముందు ఓటరుగా నమోదు కావాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి అవేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రధానంగా విద్యుత్, త్రాగునీటి సమస్య నెలకొందని అన్నారు. మున్సిపల్, హోం, విద్యాశాఖ మూడు కూడా ముఖ్యమంత్రి తన వద్దే పెట్టుకొని వాటిపై ఇప్పటి వరకు పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. హార్వర్డ్ యూనివర్సిటీ లో చదువుకున్న అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి మాట్లాడే భాష అందుకు భిన్నంగా




ఉందని, ప్రజలు అందరు గమనిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో త్రాగునీరు, విద్యుత్ వంటి సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ చేసి అవసరమైన చర్యలు తీసుకునే వారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రాడ్యుయేట్ లు తమ వివరాలు నమోదు చేసిన ఓటరు నమోదు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, అపార్ట్మెంట్ వాసులు మిట్టపల్లి జగ్గయ్య, రాజశేఖర్, ముకుంద్, సత్యనారాయణ, ఆనంద్, ప్రసాద్, పవన్,మామిడి బాల్ రెడ్డి, డాక్టర్ ఇందిర, బిఆర్ఎస్ పార్టీ బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, వెంకటరమణ, శ్రీకాంత్ రెడ్డి, లంబు శ్రీను,మిట్టపల్లి బాబూరావు,సాయిరాం చారి , హరిచారి, కొత్తూరు వెంకట్, ఎం ఎన్ శ్రీనివాస్, కృష్ణ ముదిరాజ్, నేరెటి రవి,శైలేందర్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఐఏలో ముగిసిన 'స్వచ్ఛతా హీ సేవ--2026'

## అక్టోబర్ 31 వరకు ప్రత్యేక ప్రచారం 6.0 కొనసాగింపు

**ఢిల్లీ, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**

న్యూఢిల్లీలోని అఖిల భారత ఆయుర్వేద సంస్థ (ఏఐఐఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవ--2026'ప్రచారం అక్టోబర్ 2న ముగిసింది. ఏఐఐఏస్వస్థవృత్త--యోగా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛతలో భాగస్వామ్యం--స్వచ్ఛ భారత్, వికసిత భారత్' నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశుభ్రత, బాధ్యతాయుత వ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపై అవగాహన, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా సంస్థ ప్రాంగణంతోపాటు పరిసర ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. ముగింపు కార్యక్రమంలో ఏఐఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) పి.కె. ప్రజాపతి, డీయూ డీన్ ప్రొఫెసర్ (డాక్టర్) మంజూషా రాజగోపాల, రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ (డాక్టర్) రాజగోపాల, ఏఎంఎస్ డాక్టర్ రాజారామ్ మహతోతోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సంస్థ ప్రాంగణమంతా పరిశు



భ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి ఉమ్మడి బాధ్యత అని డైరెక్టర్ పి.కె. ప్రజాపతి పేర్కొన్నారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలోభాగంగాచేసుకోవాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు, పరిశోధకులు, సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. సంస్థ పరిశుభ్రతకు నిరంతరం సేవలందిస్తున్న సఫాయి మిత్రులను ఘనంగా సత్కరించారు.'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా ఎన్‌టీపీసీ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మంజూషా రాజగోపాల, ప్రొఫెసర్ మహేశ్ వ్యాస్, ప్రొఫెసర్ రాజగోపాల, డాక్టర్ రాజారామ్ మహతోతోపాటు సీనియర్ అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

పక్షం రోజులపాటు జరిగిన ప్రచారంలో అధ్యాపకులు, పీహెచ్‌డీ, పీజీ పరిశోధకులు, సిబ్బంది, రోగులు, వారి సహాయకులు భాగస్వాములయ్యారు. నాలుగు విధాల వ్యర్థాల విభజన, ఇంటి వద్ద కంపోస్టు తయారీ, తగ్గించడం--పునర్వినియోగం--రీసైక్లింగ్ (3ఆర్‌లు), ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. శ్రమదానంలో భాగంగా కార్యాలయాలు, సంస్థలోని వివిధ ప్రాంతాలను శుభ్రపరిచారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సమర్థంగా సేకరించడం, వేరు చేయడం, సురక్షితంగా పారవేయడం అనే అంశంతో చేపట్టిన 'ప్రత్యేక ప్రచారం 6.0'ను అక్టోబర్ 31 వరకు కొనసాగించనున్నట్లు ఏఐఐఏ వెల్లడించింది.

## బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -టీపీసీసీ ఓబీసీ బహిరంగ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో తెలంగాణప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచేలా కులగణన నిర్వహించిందన్నారు. లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులను భాగస్వామ్యం చేసి సమగ్రంగా కులగణన నిర్వహించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. బీహార్‌తోపాటు తెలంగాణ కూడా కులగణన నిర్వహించిన రాష్ట్రంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. కులగణన కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదు.. దేశంలోని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల హక్కులకు సంబంధించిన అంశం అని మంత్రి చెప్పారు. దేశవ్యాప్తంగా కులగణన జరగాలి.. ఇదే మా ప్రధాన డిమాండ్ అని మంత్రి స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి దేశస్థాయి వరకు కులగణనకోసంప్రజాఉద్యమాన్నినిర్మించాలన్నారు.

సమావేశాలు,ప్రజాసభలు,రౌండ్‌టేబుల్‌సమావేశాలు, ప్రెస్ కాన్ఫరెన్సుల ద్వారా కులగణన ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. అన్ని బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాలు ఐక్యంగా నిలబడి సామాజిక న్యాయం కోసం పోరాడాలన్నారు. తెలంగాణ ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటం, నిజాం వ్యతిరేక పోరాటాల్లో ప్రజల ఐక్యతే విజయానికి



కారణమైందని మంత్రి పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలన్నారు.

అనేక వెనుకబడిన వర్గాలకు ఇప్పటికీ తగిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదన్నారు. గ్రామపంచాయతీ స్థాయి నుంచి శాసనసభ, పార్లమెంట్ వరకు అన్ని స్థాయిల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. తెలంగాణలో కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభ తీర్మానం చేసిందని మంత్రి తెలిపారు. కేబినెట్ నిర్ణయం తీసుకుని ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న 50 శాతం రిజర్వేషన్ పరిమితి వంటి అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని, రిజర్వేషన్ల విషయంలో ప్రామాణికమైన గణాంకాలు అత్యంత కీలకం అని మంత్రి అన్నారు.

ప్రామాణికమైన గణాంకాల కోసం దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన నిర్వహించాలని,

ప్రతి సామాజిక వర్గం జనాభా, సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు రావాలన్నారు. కులగణన ఆధారంగా సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, రాజకీయప్రాతినిధ్యం నిర్ణయించే అవకాశం ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన అధికారాలను వినియోగించి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభలో చేసిన తీర్మానాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. గ్రామసభల్లో కులగణనకు అనుకూలంగా తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

కులగణన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో జరుగుతున్న పోరాటానికి తెలంగాణ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు . కులగణన - సామాజిక న్యాయానికి పునాదని , అన్ని వర్గాలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఏనుగు బీభత్సం

## మావటికి తీవ్రగాయాలు

**తిరుపతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**

తిరుచానూరుశ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో టీటీడీకిసంబంధిచినఏనుగులభీభత్సంసృష్టించడంతో మావటి చంద్రారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ప్రతిరోజూ సాయంత్రం అమ్మవారి వాహన మండపంలో ఉంజల్ సేవ నిర్వహిస్తారు. ఆ సమయంలో టీటీడీకి సంబంధించిన ఏనుగులు ఆలయం వద్దకు



తీసుకురావడం ఆనవాయతీ. ఊంజల్ సేవ పూర్తైనతరువాతఏనుగులనుతిరిగి ఉద్యానవనానికి తీసుకెళుతుండగాఒకఏనుగుఒక్కసారిగామావటిని కింద వేసి తొక్కివేయడంతో అతనికి రక్త వాంతులు అయ్యాయి. దీంతో భక్తులు హాహాకారాలు చేస్తూ పరుగులు తీశారు. 108 సహాయంతో గాయపడిన మావటిని ఆసుపత్రికి తరలించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
సోమవారం , అక్టోబర్,05, 2026
www.trinetnews.com

# "కామెర్ల రోగికి లోకం పచ్చన"

ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం.



మానవ మేధస్సు ఆలోచన తీరు చాలా కష్టమైనవి క్లిష్టమైనవి బాహ్య ప్రపంచం ఎలా ఉంది అనేదానికంటే దానిని మనం ఎలా స్వీకరిస్తున్నామో అనేదే ముఖ్యం. ఈ విషయాన్ని జనానికి అర్థమయ్యేట్లు చెప్పేదే ఈ సామెత" కామెర్ల రోగికి లోకం పచ్చన". ఈ సామెత శరీరానికి వచ్చే రోగాన్ని కాకుండా, మనసుకు వచ్చే రోగాన్ని గురించి చెబుతున్నది.

ఇంకో రకంగా చెప్పాలి అంటే మనం ఏ రంగు కళ్ళజోడు పెట్టుకుంటే ఆ రంగులోనే ప్రపంచం కనపడుతుంది. సైకాలజీలకు ఈ జబ్బు ని కాగినేటివ్ బయాస్ లేదా ప్రొజెక్షన్ అని పిలవవచ్చు. ఒక వ్యక్తి తనలో ఉన్న నెగటివ్ భావాలను పక్కవారిపై రుద్దే విషయంలో ఈ సామెత వాడతారు.

ఇంకొన్ని సమయాల్లో ఒకసారి మోసపోయిన వ్యక్తి లేదా అందరినీ మోసం చేసే అలవాటు ఉన్న వ్యక్తి లోకంలో ఎవరిని నమ్మలేడు ప్రతి ఒక్కరిని అనుమానపు చూపుతోనే చూస్తాడు. అంతేకాదు ఎవరైనా తప్పు చేస్తే ఆ వ్యక్తి తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి అందరూ తనలాంటి వారే అని వాదిస్తూ ఉంటాడు.

ఉదాహరణకి లంచం తీసుకునే వాడికి లోకంలో అందరూ లంచగొండులుగానే కనబడతారు. దీన్నే తత్వజ్ఞానంలో "యద్భావం తద్భవతి" అంటారు. అంటే మన భావం ఎలా ఉంటుందో చుట్టూ ఉన్న సృష్టి కూడా అలానే కనపడుతుంది. అని అర్థం. ఈ సామెతకు సైంటిఫిక్ అర్థం ఏంటంటే"కాలేయం అంటే లివర్ సరిగా పని చేయనప్పుడు రక్తంలో "బిలిరుబిన్"అనే పచ్చటి పిగ్మెంట్ స్థాయి పెరుగుతుంది. దీనివల్ల కామెర్ల రోగికి కళ్ళు, గోళ్ళ ,చర్మం పసుపు రంగులోకి మారుతాయి. ఇంకా తీవ్రమైనప్పుడు ,వారు చూసి చూపులో కూడా పసుపు రంగు ఛాయలు కనపడతాయి. ఈ లక్షణాన్ని తీసుకొని మనుషుల మనస్తత్వాలు తప్పుదారిలో పోతున్నప్పుడు ఈ సామెత వాడతారు. దీని ప్రకారం చెడ్డవాడికి అందరూ చెడ్డగానే కనపడతారు అలాగే మంచి వాడికి కూడా అందరూ మంచిగానే కనపడతారు. అలాగే కొంతమందికి అనుమానించే రోగం ఉంటుంది. వాళ్లు ప్రతి దాన్ని సందేహ పడుతూనే ఉంటారు. ఉదాహరణకి ఒక చిన్న కథ చెప్తాను. అదేమిటంటే..

ఒక వ్యక్తికి కడుపులో కొంచెంగా నెప్పి వస్తుంది.

అతను డాక్టర్ దగ్గరికి పోయి వైద్యునితో తన నొప్పి సంగతి చెప్పి, కడుపులో ఏదో ఉంది అని భయంగా ఉంది డాక్టర్ గారు . ఓందయచేసి దాన్ని తీసేయండి అని చెప్తాడు. డాక్టర్ కి అతడి మనస్తత్వం అర్థమవుతుంది. వెంటనే మత్తు ఇచ్చి నట్లు నటించి అతడికి చిన్న రంధ్రం వేసి ఒక పురుగును తీసేసాను అని చెప్పి, ముందుగా ఏర్పాటు చేసుకున్న ఒక పురుగును చూపిస్తాడు. అతడు చాలా సంతోషంగా ఇంటికి వెళ్తాడు. కొన్నాళ్ళకి అతన్ని కలవటానికి అతని మిత్రుడు వస్తాడు. అతనితో తనకొచ్చిన సమస్య గురించి చెప్పి, డాక్టర్ ఎలా ఆ సమస్యను తగ్గించాడో చెప్పి, మహదానంద పడిపోతాడు .అప్పుడు అతని స్నేహితుడు అతనితో "ఒరేయ్ డాక్టర్ నీకు ఆపరేషన్ చేసి పురుగును అయితే తీశాడు కానీ ఆ పురుగు కడుపులో పిల్లల్ని పెట్టి ఉంటే అవన్నీ ఈపాటికి ఎన్ని అయ్యుంటాయో కదా అని చెప్తాడు. మళ్లీ కథ మామూలే. మళ్లీ వాడికి అనుమానం రోగమే.

ఇలాంటి మనస్తత్వాలు వల్ల ఎన్నో నష్టాలు జరుగుతూ ఉంటాయి. ఎప్పుడు పక్కవారి తప్పులు వెతుకుతూ ఉంటే ,వారెవరు దగ్గరికి రారు. అనుమానంతో ఏ పని చేయలేక వచ్చిన అవకాశాలను పోగొట్టుకుంటారు. కామెర్ల వ్యాధికి వైద్యం చేయించుకుంటే కంటి చూపు

సాధారణ స్థితికి వస్తుంది. మనసులో ఉన్న సంకుచిత ధోరణిని తగ్గించుకోవటం లేదా పూర్తిగా తీసివేయడం ద్వారా జీవితం సుఖమయం అవుతుంది. అంతేగాని మనలో లోపం పెట్టుకొని అదే దృష్టితో అందరిని చూస్తూ ఉంటే సమాజంలో మూర్ఖుడిగా ముద్ర పడిపోతాము.

శుభోదయం..... శశిబాల

# రోస్టర్ విధానాన్ని సవరించాలి





ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4 :
ఎస్సీ రిజర్వేషన్లలో అమలవుతున్న రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించి, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, చట్టబద్ధమైన ప్రాతినిధ్యం కల్పించేలా సవరణలు చేయాలని మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో 'మాలల మహాగర్జన సభ' నిర్వహించారు. మందాల భాస్కర్ ఆధ్వర్యంలో, మాదాసు రాహుల్ రావు, నామ సైదులు అధ్యక్షతన జరిగిన సభకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు హాజరయ్యారు. సభకు 2,500 మందికిపైగా హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భాగ్యరెడ్డి వర్మ, పి.వి. రావు చిత్రపటాలకు నివాళులర్పించారు. ప్రొఫెసర్లు హరగోపాల్, లింబాద్రి, కొండా నాగేశ్వరరావు, మల్లెపల్లి లక్ష్మయ్య తదితరులు మాట్లాడుతూ ప్రస్తుత రోస్టర్ విధానాన్ని సమగ్రంగా సమీక్షించాలని కోరారు. తెలంగాణలో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను గ్రూప్–1కు 1 శాతం, గ్రూప్–2కు 9 శాతం, గ్రూప్–3కు 5 శాతంగా వర్గీకరించారని, గ్రూప్–3లో 26 కులాలు ఉన్నాయని తెలిపారు. తక్కువ పోస్టుల భర్తీలో గ్రూప్–3కు ప్రాతినిధ్యం తగ్గకుండా తొలి 20 రోస్టర్ పాయింట్లలోనే తగిన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత నియామకాలు, విద్యా ప్రవేశాల్లో గ్రూప్–3 ప్రాతినిధ్యంపై ప్రభుత్వం గణాంకాలు వెల్లడించి, లోటు ఉంటే భర్తీ చేయాలని కోరారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల నుంచి భద్రత కల్పించాలి: బీఆర్ఎస్ నేత సాయి శ్రవణ్ రెడ్డి..

## 15 రోజులుగా వేధింపులు, దాడులు జరుగుతున్నాయని ఆరోపణ..





నాచారం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4 :
తనపై గత 15 రోజులుగా వరుసగా దాడులు, వ్యక్తిగత ఆరోపణలు, వేధింపులు జరుగుతున్నాయని మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి నిమ్మల సాయి శ్రవణ్ రెడ్డి (ముద్దు బిడ్డ) ఆందోళన వ్యక్తం చేశారు. మల్లాపూర్ స్వామి వివేకానంద నగర్ లోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు ప్రాణహాని ఉందని, పోలీస్ శాఖ తనకు పీఎస్ఓ భద్రత కల్పించాలని కోరారు. ఇటీవల తన ఇంట్లో తల్లిదండ్రులు ఉండే బెడ్రూమ్ అద్దాలను కొందరు దుండగులు ధ్వంసం చేశారని, ఈ ఘటనలో తన తండ్రి నిమ్మల వెంకట్ రెడ్డి తలకు గాయమైందని, మొబైల్ ఫోన్ కూడా పగిలిపోయిందని శ్రవణ్ రెడ్డి తెలిపారు. తనపై జరిగిన ఘటనలపై నాచారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మూడు ఘటనలకు సంబంధించి ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులను కూడా కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని స్థానిక కాంగ్రెస్ నాయకులు, సూర్య చంద్ర యూత్ క్లబ్ కు చెందిన కొందరు వ్యవహరిస్తున్నారని శ్రవణ్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ లో తాను చిన్ననాటి నుంచే చురుకుగా పనిచేస్తున్నానని, పార్టీ అధినేత కేసీఆర్, ల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోనని స్పష్టం చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, భవిష్యత్ లోనూ ఆయనతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో పనిచేస్తానని తెలిపారు. రానున్న ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేస్తానన్నారు. కాగా, శ్రవణ్ రెడ్డి తల్లిదండ్రులు నిమ్మల వెంకట్ రెడ్డి, నిమ్మల అమృత మాట్లాడుతూ తమ కుమారుడిపై దాడులు, వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తమ కుమారుడి పుట్టుకపై డీఎన్ఏ పరీక్షల గురించి మాట్లాడటం తీవ్రంగా బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు లేకపోవడంతో శ్రవణ్ రెడ్డిని దత్తత తీసుకున్నామని అన్నారు. అలా దత్తత తీసుకోవడం తప్పా అని ప్రశ్నించారు. కొందరు స్థానిక నాయకులై తమ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ వ్యవహారంపై పరువునష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. తమ కుమారుడికి ఏదైనా హాని జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# సైబర్ నేరాలు అండ్ బాలలపై ఆన్ లైన్ వేధింపులు

# బాలల అక్రమ రవాణా అండ్ శిశువుల విక్రయం '' అనే పుస్తకాలు ఆవిష్కరణ

**ఉచిత న్యాయ సేవలను క్షేత్రస్థాయికి చేర్చడంలో పారా లీగల్ వాలంటీర్ల పాత్ర కీలకం**
**-సుప్రీం కోర్టు న్యాయమూర్తి,**
**మరియు నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ విక్రమ్ నాథ్,**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04:
నల్సా సౌత్ జోన్ రీజినల్ సదస్సు రెండో రోజు సాంకేతిక సదస్సులో జస్టిస్ విక్రమ్ నాథ్ ప్రసంగిస్తూ, 'సురక్షిత డిజిటల్ బాల్యం: నివారణ, అవగాహన కమ్యూనిటీ ఆధారిత చట్టపరమైన రక్షణ' అనే ప్రధాన అంశంపై, అందులో భాగంగా 'సురక్షిత డిజిటల్ బాల్య నిర్మాణం: అవగాహన మరియు నివారణ నుండి రక్షణ వైపు' అనే ఉప అంశంపై సమగ్రంగా వివరించారు. బాల్యానికి రక్షణ కల్పించే బాధ్యత ఇకపై ఇళ్లు, తరగతి గదులు లేదా పరిసర ప్రాంతాలకే పరిమితం కాదని, నేడు డిజిటల్ ప్రపంచం చిన్నారి జీవితంలో అంతర్భాగంగా మారినందున సమాజ రక్షణ బాధ్యత సైబర్ ప్రపంచానికి కూడా విస్తరించాలని ఆయన ఉద్ఘాటించారు.నల్సా సంక్షేమ పథకాల తెలుగు సంచికను ఆవిష్కరించడాన్ని ఆయన స్వాగతిస్తూ, లబ్ధిదారులకు అర్థమయ్యే స్థానిక భాషలో అందుబాటులో లేనప్పుడు ఏ పథకమైనా కేవలం కాగితాలకే పరిమితమవుతుందని, ప్రజలకు అర్థమయ్యే వాడుక భాషలో సమాచారం అందినప్పుడే న్యాయపరమైన అవగాహనకు నిజమైన సార్థకత చేకూరుతుందని ప్రశంసించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని గుర్తుచేస్తూ, "ప్రతి చిన్నారి కూడా భగవంతుడు ఇంకా మానవుడి పట్ల నిరాశ చెందలేదనే సందేశంతోనే జన్మిస్తాడు" అని, డిజిటల్ యుగంలో ఆ పవిత్ర నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కేవలం క్రిమినల్ చట్టాల ద్వారా మాత్రమే డిజిటల్ బాల్యాన్ని సంపూర్ణంగా రక్షించలేమని, కుటుంబాలు, పాఠశాలలు, సమాజం, సాంకేతిక ప్లాట్ఫారమ్లు న్యాయవ్యవస్థల సమన్వయంతో కూడిన నివారణ, రక్షణ, దర్యాప్తు, న్యాయ సహాయం, పునరావాస చర్యలు ఏకకాలంలో సాగాలని స్పష్టం చేశారు. సైబర్ స్పేస్లో చిన్నారుల జీవన ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందని, ఇంటర్నెట్ ఎన్నో అభ్యసన, సృజనాత్మక అవకాశాలను తెచ్చినప్పటికీ, భౌతికంగా కనిపించని ఆన్లైన్ వ్యక్తుల ద్వారా ఆన్లైన్ గ్రూమింగ్, సైబర్ స్టాకింగ్, నకిలీ ప్రొఫైళ్లు (ఇంపర్సనేషన్), వ్యక్తిగత చిత్రాల వ్యాప్తి, మానవ అక్రమ రవాణా, చిన్నారుల లైంగిక వేధింపుల సమాచారం (జుూావీ) వంటి తీవ్రమైన ముప్పులు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) ద్వారా సృష్టించే నకిలీ చిత్రాలు, ఇంపర్సనేషన్లు వాస్తవానికి దగ్గరగా ఉంటూ తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, సాధారణ గేమింగ్ సంభాషణలు లేదా స్నేహపూర్వక సందేశాలతో మొదలయ్యే పరిచయాలు క్రమంగా విశ్వాసాన్ని దోపిడీగా, బలవంతపు చర్యలుగా మార్చేస్తున్నాయని, సైబర్ బెదిరింపులు, ఆర్థిక మోసాలు ఈ ముప్పును మరింత పెంచుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్నెట్ బాల్యానికి శత్రువు కాదని, సాంకేతికతను బాధ్యతాయుతంగా రూపొందించడం, నియంత్రించడం వినియోగించుకోవడమే అసలైన సవాలని చెబుతూ, రక్షణ పేరిట పిల్లలను డిజిటల్ ప్రపంచానికి దూరం చేయకుండా గౌరవప్రదంగా, సురక్షితంగా వారు భాగస్వాములయ్యేలా చూడాలని స్పష్టం చేశారు.

రాజ్యాంగం కల్పించిన గౌరవం, గోప్యత, ప్రత్యేక రక్షణ హక్కులతో పాటు పోక్సో చట్టం (2012), ఐటీ చట్టం (2000), భారతీయ న్యాయ సంహిత (2023), జువైనల్ జస్టిస్ చట్టం (2015), డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం (2023) ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒడంబడిక (ఖచీజ=జ జనరల్ కామెంట్ 25) ద్వారా పిల్లలకు ఆఫ్లైన్లో లభించే హక్కులన్నీ ఆన్లైన్లోనూ సమానంగా వర్తిస్తాయని స్పష్టం చేస్తూ, ఈ చట్టపరమైన రక్షణ అవసరమైన ప్రతి చిన్నారికి చేరాలని పిలుపునిచ్చారు.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న మహిళలు, చిన్నారులపై సైబర్ క్రైమ్ ప్రివెన్షన్ పథకం, ఐ4సి (×4జ) ఆధ్వర్యంలోని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, సెర్ట్–ఇన్ (జజు=ు–×అ) కింద నడుస్తున్న సైబర్ స్వచ్ఛతా కేంద్రం, ఏజఎవతీణశీర్ మార్గదర్శకాల వంటి ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా న్యాయ సేవాధికార సంస్థలు వారధిగా నిలవాలని ఆయన సూచించారు. పిల్లల తొలి రక్షణ కవచం కుటుంబం, పాఠశాల, సమాజాలేనని, పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలని, పిల్లలు భయం లేకుండా మాట్లాడే స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించడంతో పాటు వ్యక్తిగత వివరాలు, పాస్వర్డ్లు, ఫోటోలను ఇతరులతో పంచుకోకుండా అప్రమత్తంగా ఉండేలా నేర్పించాలని చెప్పారు. పిల్లలు సమస్యను చెప్పినప్పుడు వారిని తిట్టడం లేదా నిందించడం చేయకుండా ఓదార్పునిచ్చి అండగా నిలవాలని, మందలింపులు పిల్లలను నిశ్శబ్దంలోకి నెట్టివేస్తాయని, ఆ నిశ్శబ్దాన్నే నేరగాళ్లు ఆసరాగా చేసుకుంటారని హెచ్చరిస్తూ, పర్యవేక్షణ ఎంత ముఖ్యమో పరస్పర విశ్వాసం మరియు సంభాషణ కూడా అంతే కీలకమని పేర్కొన్నారు.

అసురక్షిత ప్రవర్తనను గుర్తించడం, సమ్మతి (జశీఅంవత్), గోప్యతలపై అవగాహన కల్పించడం మరియు హానికరమైన సమాచారాన్ని నివేదించడంపై పాఠశాలల్లో పిల్లలకు నేర్పించాలని, విచక్షణారహితంగా మందలించని ఉపాధ్యాయులు, కౌన్సిలర్లతో కూడిన స్పష్టమైన ఫిర్యాదుల ప్రక్రియ పాఠశాలల్లో ఉండాలని తెలిపారు.

న్యాయ సేవాధికార సంస్థల చట్టం సెక్షన్ 12(ఎ)
నల్సా 2024 పథకం ద్వారా లభించే ఉచిత న్యాయ సేవలను క్షేత్రస్థాయికి చేర్చడంలో పారా లీగల్ వాలంటీర్ల పాత్ర కీలకమని, వారు దర్యాప్తు అధికారులుగా కాకుండా గ్రూమింగ్, సైబర్ బెదిరింపులను గుర్తించి బాధితులను పోలీసు, సీడబ్ల్యూసీ (జఔజ), డీసీపీయూ (ణజూఖ), వన్ స్టాప్ సెంటర్లకు అనుసంధానించే సమాచార వారధులుగా పనిచేయాలని ఆదేశించారు. బాధితులైన పిల్లల గుర్తింపు, చిత్రాలు లేదా వివరాలు బయటకు రాకుండా పూర్తి గోప్యతను పాటించడం అత్యవసరమని, లీగల్ లిటరసీ క్లబ్ల ద్వారా పిల్లలపై ఎలాంటి తప్పు లేదన్న భరోసాను కల్పించాలని, ప్యానెల్ లాయర్లకు పిల్లల అనుకూల ప్రాతినిధ్యం, డిజిటల్ ఆధారాలు, బాధితుల పరిహారంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్దేశించారు.

నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, చైల్డ్లైన్ 1098, ఎన్సీపీసీఆర్ పోక్సో ఈ–బాక్స్, సైబర్ ఫ్రాడ్ హెల్ప్లైన్ 1930, నల్సా లీగల్ ఎయిడ్ 15100 వంటి కీలక హెల్ప్లైన్ నంబర్లపై ప్రాంతీయ భాషల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, ఫిర్యాదు చేయడానికి కూడా అభ్యంతరకర కంటెంట్ను తల్లిదండ్రులు లేదా పౌరులు డౌన్లోడ్ లేదా ఫార్వర్డ్ చేయకూడదని స్పష్టం చేశారు. కేవలం ఎఫ్ఐఆర్ (ఫీ×=) నమోదుతోనో లేదా కోర్టు తీర్పుతోనో వ్యవస్థల బాధ్యత ముగిసిపోదని, ఆన్లైన్ దోపిడీ వల్ల పిల్లల చదువు, మానసిక ఆరోగ్యం దెబ్బతింటాయని, కౌన్సెలింగ్, వైద్య సేవలు, విద్యా కొనసాగింపు, ఆర్థిక పరిహారం వంటి పునరావాస చర్యలను దీర్ఘకాలికంగా అందిస్తూ ప్రతి నిర్ణయంలోనూ పిల్లల ఉత్తమ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలని ఉద్ఘాటించారు. స్థానిక భాషల్లో న్యాయ చైతన్యం ద్వారా 'నివారణ', పారా లీగల్ వాలంటీర్ల నుంచి పోలీసు, సీడబ్ల్యూసీల వరకు స్పష్టమైన మార్గాల ద్వారా 'రక్షణ', ఫోరెన్సిక్ సమన్వయంతో 'దర్యాప్తు', నిపుణులైన లాయర్ల ద్వారా 'న్యాయ సహాయం', కౌన్సెలింగ్ ద్వారా 'పునరావాసం' కల్పించే సమగ్ర కార్యాచరణను ప్రతి రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు అమలు చేయాలని, వ్యవస్థల ప్రగతి అనేది నియమ నిబంధనల ఆధారంగా కాకుండా సహాయం కోరడంలో పిల్లలకు ఉండే ఆత్మవిశ్వాసంపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రసంగ ముగింపులో నోబెల్ పురస్కార గ్రహీత, చిలీ రచయిత్రి గాబ్రియేలా మిస్ట్రాల్ సూక్తిని ఉటంకిస్తూ---"మన పిల్లలను విస్మరించడం, జీవన జలధారను నిర్లక్ష్యం చేయడమే అత్యంత ఘోరమైన నేరం అని అన్నారు. భారత ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి నీరజ్ వర్మ మాట్లాడుతూ, సైబర్ నేరాల నుండి చిన్నారులను రక్షించడంలో ఎదురవుతున్న చట్టపరమైన అంతరాలు, వ్యవస్థాగత లోపాలు మరియు తీసుకోవాల్సిన విధానపరమైన మార్పులపై సమగ్ర గణాంకాలతో కూడిన విశ్లేషణను సమర్పించారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ ) విడుదల చేసిన 'క్రైమ్ ఇన్ ఇండియా 2024' నివేదికను ఉటంకిస్తూ, దేశంలో మొత్తం నేరాలు 10.8% తగ్గినప్పటికీ, చిన్నారులపై జరుగుతున్న నేరాల నమోదులో 46% భారీ పెరుగుదల నమోదైందని ఆయన వెల్లడించారు.చిన్నారులపై నమోదైన సైబర్ నేరాలలో 89% నేరాలు చిన్నారుల లైంగిక వేధింపుల కంటెంట్ (జుూావీ)కు సంబంధించినవేనని, పోక్సో చట్టం క్రింద నమోదవుతున్న కేసులలో 96.6% మంది నిందితులు బాధితులకు ముందే పరిచయమున్న వ్యక్తులేనని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా నమోదవుతున్న సైబర్ నేరాలలో 66.4% కేసులు కేరళ, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, ఛత్తీస్గఢ్ అనే ఐదు రాష్ట్రాల్లోనే నమోదవుతున్నాయని, ఈ ఐదు రాష్ట్రాల్లోనే దేశంలోని 67% సైబర్ పోలీస్ స్టేషన్లు కేంద్రీకృతమై ఉండటమే దీనికి ప్రధాన కారణమని ఆయన వివరించారు. భారతదేశంలోని 800 జిల్లాలకు గాను ప్రస్తుతం కేవలం 441 ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, కాబట్టి ప్రతి జిల్లాలో కనీసం ఒక సైబర్ పోలీస్ స్టేషన్ను తప్పనిసరిగా ఏర్పాటు చేయడమే మన మొదటి జాతీయ వ్యూహం కావాలని పిలుపునిచ్చారు. పోక్సో చట్టంలోని సెక్షన్లు 4, 6 కింద నమోదైన బాధితులలో 98% మంది బాలికలేనని, అందులోనూ 16 నుండి 18 సంవత్సరాల వయస్సు గలవారు అత్యధికంగా 53% ఉన్నారని గణాంకాల ద్వారా వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డీప్ఫేక్స్ ద్వారా అసలు చిన్నారి లేకుండానే రూపొందించే సింథటిక్ లేదా మార్ఫింగ్ లైంగిక చిత్రాలు పెను సవాలుగా మారాయని, మన ప్రస్తుత చట్టాలలో ఈ అంశంపై స్పష్టమైన శిక్షా నిబంధనలు లేకపోవడం అత్యంత ప్రమాదకరమైన చట్టపరమైన లోపమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టెలికాం రంగంలో వచ్చిన మార్పులను ప్రస్తావిస్తూ, 1995లో 2+ నుండి నేడు గ్రామాల వరకు 4+, జిల్లాలన్నింటికీ 5+ విస్తరించిందని, 2030 నాటికి 1 ుఎజూం వేగంతో 6+ అందుబాటులోకి రానుందని, దీని ద్వారా ఏఆర్/వీఆర్ (ూా=/ఎ=) దుర్వినియోగం, క్షణాల్లో వాస్తవంగా కనిపించే సింథటిక్ మీడియా తయారీ వంటి ప్రమాదాలు పెరుగుతాయని హెచ్చరించారు. దేశంలో 120 కోట్ల మంది ప్రజలు 4+ లేదా 5+ ఇంటర్నెట్ను వాడుతున్నారని, 2014లో జీబీ డేటా ధర ?269 ఉండగా నేడు అది ?8కి పడిపోయిందని, ఒక్కో వినియోగదారుడు సగటున నెలకు 27 జీబీ డేటాను వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్, సెర్ట్–ఇన్, సీడబ్ల్యూసీ, రాష్ట్ర సైబర్ సెల్స్ వంటి సంస్థలు వేర్వేరుగా పనిచేస్తున్నాయని, చిన్నారులు నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఒకే ఒక్క సమీకృత పోర్టల్ లేదా వ్యవస్థ లేకపోవడం పెద్ద లోపమని చెప్పారు. సరిహద్దు రహిత డిజిటల్ నేరాలను దర్యాప్తు చేయడంలో ఎన్క్రిప్టెడ్ యాప్ల వద్ద డిక్రిప్షన్ కీలు లేకపోవడం, ఎంలాట్ (మీూూ) ఒప్పందాల ద్వారా ఆధారాలు సేకరించడంలో తీవ్ర జాప్యం జరగడం, ఐటీ చట్టం సెక్షన్ 79 ద్వారా లభిస్తున్న 'సేఫ్ హార్బర్' రక్షణ ప్లాట్ఫారమ్లకు బాధ్యత లేకుండా చేస్తోందని ఆయన విమర్శించారు. సైబర్ నేరాలను సమర్థవంతంగా విచారించేందుకు ప్రత్యేక సైబర్ ప్రాసిక్యూషన్ క్యాడర్, సైబర్ ఇన్వెస్టిగేషన్ క్యాడర్ లేకపోవడం, సైబర్ బెదిరింపులు మరియు సెక్స్టార్షన్లకు స్పష్టమైన చట్టపరమైన నిర్వచనాలు లేకపోవడాన్ని ఎత్తిచూపారు. అంతర్జాతీయ చట్టాలను ఉదాహరిస్తూ, ఆస్ట్రేలియా, యూకే అమలు చేస్తున్న "సేఫ్టీ బై డిజైన్", "కంటెంట్ ఏజ్ గేటింగ్", అమెరికా అమలు చేస్తున్న కేంద్రీకృత క్లియరింగ్ హౌస్ విధానాల తరహా నిబంధనలు భారత చట్టాలలో ఇప్పటికీ కొరవడ్డాయని తెలిపారు.

న్యాయస్థానాల వ్యాఖ్యానాలపై ఆధారపడకుండా, యూకే 1978 నాటి బాలల రక్షణ చట్టం తరహాలో సింథటిక్ మీడియా మరియు నకిలీ చిత్రాలను (సూడో ఫోటోగ్రాఫ్స్) స్పష్టంగా చట్టంలోనే చేరుస్తూ సీఎస్ఏఎం (జుూావీ) నిర్వచనాన్ని సవరించాలని సూచించారు. వేగంగా మారుతున్న సాంకేతికతకు తట్టుకునేలా టెక్నాలజీ–న్యూట్రల్ చట్టాలు రూపొందించడం, ప్లాట్ఫారమ్లకు చట్టబద్ధమైన బాధ్యతలు విధించడం, చిన్నారులపై నేరాలను ప్రత్యేకంగా విభజించడం అనే 5 ప్రాథమిక సూత్రాలను ఆయన ప్రతిపాదించారు. ఐక్యరాజ్యసమితి 2026 ఆగస్టు నివేదికను ఉటంకిస్తూ, యూజర్లను కట్టిపడేసే "అటెన్షన్ ఎకానమీ" నమూనా నుండి ప్లాట్ఫారమ్లు వైదొలగాలని, పరిశోధనలకు అవసరమైన డేటాను పారదర్శకంగా పంచుకోవాలని పేర్కొన్నారు.

నల్సా ఆధ్వర్యంలో మూడు కీలక సంస్కరణలను చేపట్టాలని ప్రతిపాదించారు. అన్ని పోర్టల్లను ఏకీకృతం చేస్తూ చిన్నారుల కోసం 'ఒకే జాతీయ సైబర్ పోర్టల్' ఏర్పాటు చేయడం, 112, 1930, 1098 హెల్ప్లైన్లను సమన్వయం చేస్తూ 'ఒకే ఉమ్మడి హెల్ప్లైన్' నిర్వహించడం, నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ ద్వారా చిన్నారులపై జరిగే సైబర్ నేరాల విచారణను నిరంతరం పర్యవేక్షించడం చేయాలని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిక



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04:
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అటకెక్కించిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు.నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం నగారదుబ్బ తండాకు చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం దేవరకొండలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.రవీంద్ర కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,నిరుద్యోగులు, రైతులు,మహిళలు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.రైతులకు 24 గంటల విద్యుత్ అందించామని చెప్పి అనేక ప్రాంతాల్లో కరెంటు కోతలు విధిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతుబంధు పథకాన్ని కొనసాగించిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అటకెక్కించారని పేర్కొన్నారు.కేసీఆర్ హయాంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేవని, నేడు యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి దాపరించిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలను నమ్మి మోసపోయామని,కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డిండి మండల మాజీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,ఎర్రగుంటపల్లి సర్పంచ్ మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,సింగరాజు పల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో న్యాయాధికారుల పదవీ విరమణ వయసు పెంపు

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని న్యాయాధికారులు అనగా జడ్జీలు, జ్యుడీషియల్ ఆఫీసర్లు మరియు మేజిస్ట్రేట్ల పదవీ విరమణ వయసును 61 నుండి 62 ఏళ్లకు పెంచుతూ అధికారికంగా గెజిట్ జారీ చేయడం జరిగింది.

ఈ కీలక నిర్ణయం ఈ ఏడాది మార్చి 31వ తేదీ నుండే అమల్లోకి వస్తుందని రాష్ట్ర మంత్రి ఫరూక్ స్పష్టం చేయడం జరిగింది. గతంలో 2024 నవంబర్‌లోనే న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 60 నుండి 61 ఏళ్లకు పెంచినట్లు ఆయన తన ప్రకటనలో ప్రత్యేకంగా పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు సైతం న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ




నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# మైనర్ బాలికపై అఘాయిత్యం.. నిందితుడిపై పోక్సో కేసు నమోదు

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా, రైల్వేకోడూరు మండలంలోఅత్యంతఅమానుషమైనమరియుదిగ్భ్రాంతికరమైన ఘటన చోటుచేసుకుంది. పాఠశాలలో ఐదవ తరగతి అభ్యసిస్తున్న ఓ నిరపరాధి అయిన మైనర్ బాలికను లక్ష్యంగా చేసుకుని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా చలామణి అవుతున్న చీర్ల రమేష్ నాయుడు అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడటం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

రాత్రి సమయంలో నిందితుడు పథకం ప్రకారం బాలికను ఆటోలో ఎక్కించుకుని నిర్జన ప్రదేశానికి లేదా వేరే ప్రాంతానికి బలవంతంగా తరలించి, అక్కడ అఘాయిత్యానికి పాల్పడినట్లు బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వివరంగా వెల్లడించారు.

ఈ దారుణం జరిగిన వెంటనే బయటకు చెప్పుకోలేక తీవ్ర భయభ్రాంతులకు గురైన చిన్నారి, దాదాపు రెండు రోజుల తరువాత ధైర్యం తెచ్చుకుని తనకు జరిగిన అన్యాయాన్ని తన తల్లికి వివరించడంతో ఈ అక్రమ దుర్మార్గపు ఘటన వెలుగులోకి వచ్చింది. బాలిక మరియు ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్రమత్తమైన పోలీసులు, వెంటనే స్పందించి



నిందితుడిపై తీవ్రమైన పోక్సో చట్టం కింద అధికారికంగా కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.

అయితే ఈ అపరాధ కేసుకు సంబంధించి అధికార రాజకీయ పార్టీకి చెందిన కొందరు స్థానిక నాయకులు ఈ కేసును ఎలాగైనా నీరుగార్చేందుకు, రాజీ మార్గాల ద్వారా నిందితుడిని రక్షించేందుకు తెరవెనుక తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం వస్తోంది.

ఈ దారుణ ఘటనపై స్థానికంగా ఉన్న మహిళలు, వివిధ ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మైనర్ బాలికకు సత్వరమే పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# చింతకుంట సూర్యనారాయణ స్వామి ఆలయంలో అష్టమి పర్వదినంపురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ.మరియు స్వామి కి పంచామృత అభిషేకం,







అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

జగిత్యాల జిల్లా చింతకుంట గ్రామంలో సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం

**సూర్య భగవానుని విశిష్టత**

ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం

ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.

తదియపర్వదినం పురస్కరించుకొని సూర్య ధన్వంతరి దేవాలయములో సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది.

తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినదితదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు

ఈ కార్యక్రమములోఫౌండర్ &ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్,సహాయ కోశాధికారి గోపి,భారతాల రాజసాగర్, ,వేముల రాజేష్, యాంసాని శంకరయ్య,ప్రవీణ్ కుమార్, లక్ష్మి నారాయణ -జ్యోతి,యాంసాని సత్యనారాయణ, హరీష్, అడ్లగట్ట రవీందర్, పుప్పాల రాజేష్, జంగిలి సురేష్ - లావణ్య, కొక్కు తిరుపతి, అశోక్, సత్యంరావ్,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో అన్ని మండలను కరువు గా ప్రకటించాలి మిగతా 12 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలి.- సిపిఐ ఆలూరు.

( కర్నూలు జిల్లా ఇన్చార్జ్ ) అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)-

ఆలూరు కర్నూలు జిల్లాలో కరువు మండలాలుగా ప్రకటించని, మిగిలిన12 మండలాలను కూడా వెంటనే కరువు మండలాలుగా ప్రకటించాలని. సిపిఐ మండల కార్యదర్శి ఎస్ ఎస్ భాష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కర్నూలు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే కొన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం, మిగతా మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు కరువు సహాయక చర్యలు అందించాలని కోరారు.

, ఆస్పరి, దేవనకొండ, గోనెగండ్ల, కోసిగి, కౌతాళం, మంత్రాలయం, నందవరం, పెద్దకడుబూరు, ఎమ్మిగనూరు, ఆదోని, సి. బెళగల్ మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ఎస్ ఎస్ భాష డిమాండ్ చేశారు.కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు పంట నష్టపరిహారం, రుణాల విషయంలో ఉపశమనం,




అవసరమైన కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఆలూరు టౌన్ కార్యదర్శి బి.సిద్ధి లింగ. ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు కె. శివప్ప సిపిఐ మండల సమితి సభ్యుడు జె.రాజు పాల్గొన్నారు

# మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాల పరిశీలిశీచిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ -సౌకర్యాల కల్పనపై అధికారులకు ఆదేశాలు జారిచెసిన కలెక్టర్

జగిత్యాల అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాల పరిశీలిశీచిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అదేవిధంగావిద్యార్థులకుఅందుతున్న సౌకర్యాలపై వారితో కలెక్టర్ నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను అడిగి



తెలుసుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.నిర్మాణ పనుల పరిశీలనవసతి గృహాల్లో అదనంగా నిర్మిస్తున్న వంటశాలలు, గదుల నిర్మాణ పనులను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు ఎంత మేరకు పనులు పూర్తయ్యాయో, మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేయవచ్చో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు



అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూర్చడంతో పాటు నిర్మాణంలో ఉన్న అదనపు సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

ఈ పరిశీలనలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, ఈఈ, పీఆర్ అధికారి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి జై రాజ్, మండల తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గరుడ పురాణం మరియు పితృకార్యాల ప్రాధాన్యత..!!

**-స్వకులం పీడయేత్ప్రేతః పరచ్ఛిద్రేణ పీడయేత్।**
**జీవన్స దృశ్యతే స్నేహీ మృతో దుష్టత్వమాప్నుయాత్॥**

రాయికల్ అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

హిందువులు నమ్మే ముఖ్యమైన గరుడ పురాణం అనేది ప్రపంచానికి ముందు చూపు అని జగిత్యాలకి ఉన్న జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ అధ్యక్షులు ఆడెపు రాజమౌళి చక్కగా వివరించారు

గరుడ పురాణంలోని శ్లోకం యొక్క సారాంశం చాలా శక్తివంతమైనది. పితృకార్యాలు చేయకపోతే ఏమవుతుంది అనే ప్రశ్నకు సమాధానం ఈ క్రింది విధంగా ఉంటుంది:

ప్రేత రూపం మరియు వాటి పీడన

గరుడ పురాణం ప్రకారం, ఒక వ్యక్తి మరణించిన తర్వాత కొన్ని రోజులు ప్రేత రూపంలో ఉంటాడు. ఈ ప్రేత రూపం నుండి విముక్తి పొందాలంటే, వారి వారసులు వారి కోసం పితృకార్యాలు (శ్రాద్ధ కర్మలు) నిర్వహించాలి. ఈ కర్మలు చేయకపోతే ఆ ప్రేతాత్మలు పై లోకాలకు వెళ్ళలేక భూమిపైనే తిరుగుతూ ఉంటాయి.

కులం/వంశంపై ప్రభావం: మీరు చెప్పినట్లు, తమకు మోక్షం కలిగించని లేదా పితృకార్యాలు చేయని వంశాన్ని ఆ ప్రేతాత్మలే నాశనం చేస్తాయి. ఇది ప్రత్యక్షంగా ఆ వంశీకులను బాధిస్తుంది.

అగర్భ శత్రువులుగా మారడం: జీవించి ఉన్నప్పుడు ప్రేమగా చూసుకున్న వారే, ప్రేత



రూపం నుండి విముక్తి పొందకపోతే, శత్రువులుగా మారి తీవ్రంగా బాధపెడతారు. ఇది ఆ వంశంలో శాంతి, సంపద, ఆరోగ్యం, అభివృద్ధి లేకుండా చేస్తుంది.

కర్మల నిర్దేశంమరణించిన వ్యక్తి ఆత్మకు శాంతి కలగడానికి గరుడపురాణంలో కొన్ని కర్మలు సూచించబడ్డాయి. వాటిని శ్రద్ధగా పాటించడం చాలా ముఖ్యం.

మరణానంతర కర్మలు: దహన సంస్కారం తర్వాత, 11 రోజుల వరకు ప్రతిరోజూ నిర్వహించాల్సిన కర్మలు ఉంటాయి. ఇవి ఆత్మకు కొత్త దేహాన్ని ఏర్పరచడానికి సహాయపడతాయి.

మాసికాలు మరియు సంవత్సరీకాలు: మరణించిన తర్వాత ప్రతి నెల చేసే మాసికాలు, ఏడాదికి ఒకసారి చేసే సంవత్సరీకాలు ముఖ్యమైనవి.మహాలయ పక్షం మరియు అమావాస్య: ఈ సమయాల్లో చేసే పితృకార్యాలు పితృదేవతలను సంతృప్తి పరుస్తాయి. ఈ సమయంలో చేసిన తర్పణాలు మరియు పిండ ప్రదానాలు వారికి శక్తినిస్తాయి.

అకాల మరణం మరియు ప్రాయశ్చిత్తాలు......




ఆత్మహత్య, ప్రమాదాలు, లేదా అకాల మరణం పొందిన వారి ఆత్మలకు మరింత క్లిష్టమైన కర్మలు మరియు ప్రాయశ్చిత్తాలు అవసరం. ఇలాంటి సందర్భాలలో చేసే ప్రత్యేక కర్మల వల్ల మాత్రమే ఆ ఆత్మలు శాంతి పొందగలుగుతాయి.

ముఖ్య సందేశం........

మీరు చెప్పినట్లు, ఈ విషయాలు కేవలం భయం కలిగించడానికి కాదు. మరణించిన మన పూర్వీకులకు మనం చేయాల్సిన బాధ్యతను, కృతజ్ఞతను గుర్తు చేయడానికి. పితృకార్యాలు అంటే మన సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగంగా, మన పూర్వీకులకు ఇచ్చే గౌరవం. ఆత్మకు శాంతి లభించినప్పుడే, ఆ కుటుంబానికి కూడా శాంతి, సౌభాగ్యం లభిస్తాయి.

పైన పేర్కొన్న శ్లోకాన్ని ఒక పలక మీద వ్రాసి పెట్టుకోవడం అనేది చాలా మంచి ఆలోచన. ఇది ప్రతిరోజూ మన కర్తవ్యాన్ని మనకు గుర్తు చేస్తుంది అని వివరించిన ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ జగిత్యా జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి

# జగిత్యాల పట్టణ మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

జగిత్యాల పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పట్టణానికి చెందిన పాంపట్టి శివ, బట్టు శ్యాంసుందర్‌మృతులకుటుంబాలనుపరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే జగిత్యాల మున్సిపల్ రిటైర్డ్ ఉద్యోగి ఆవారి ఆనందం మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆనందం మృతి పట్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి లక్ష్మణ్ విచారం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులను కోల్పోవడం ఎంతో బాధాకరమైనవిషయమని,మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. వారి కుటుంబాలకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో జగిత్యాల ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, పిప్పరి శ్రీనివాస్, కస్తూరి గంగాధర్, మెరుగు సత్తన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.



# మైతపూర్ పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నా గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో బొమ్మెన మమత టీచర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్ లో ఈరోజు చిన్నారుల అన్నప్రాసనకార్యక్రమం నిర్వహించి పోషకాహారం వినియోగం పై అవగహన కల్పించడం



జరిగింది.. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తలారి నాగమణిరాజేష్, ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి,వార్డ్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నవీన్, పంచాయతీ కార్యదర్శి మహేష్, జిపిఓ శ్రీనివాస్ మరియు అంగన్వాడీ టీచర్లు పద్మలత, శాంత, ఆశ వర్కర్స్ శంకరమ్మ,గంగనర్సు,తులసి,మమత మరియు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు

# శ్రీసిటీలో ఫ్యాక్టరీ ప్రమాదంపై విచారణ

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా శ్రీసిటీలో జరిగిన ఫ్యాక్టరీ బాయిలర్ పేలుడు దుర్ఘటనలో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ భీకర ప్రమాద ఘటనపై అధికారులు ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. బాధ్యులపై చర్యల్లో భాగంగా యాజమాన్యం బాయిలర్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేసింది. ప్రస్తుతం పోలీసులు ప్లాంట్ హెడ్ మరియు ఆపరేటర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మరోవైపు దర్యాప్తు బృందం కంపెనీ యాజమాన్యాన్ని కూడా ఈ ప్రమాదానికి సంబంధించి గట్టిగా ప్రశ్నిస్తోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు శ్రీసిటీలోని అన్ని పరిశ్రమల్లోనూ సమగ్ర సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని



అధికారికంగా ఆదేశాలు జారీ అయ్యాయి.

# సీఈసీ జ్ఞానేశ్... బీజేపీ కార్యకర్త: వైఎస్ షర్మిల



అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బీజేపీ కార్యకర్తలా, ప్రధాని మోడీకి ఏజెంట్లా వ్యవహరిస్తున్నారని వైఎస్ షర్మిల తీవ్రంగా ఆరోపించారు.
శనివారం జ్ఞానేశ్ రాజీనామా కోరుతూ ఆమె ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.
దేశంలో 13 కోట్ల ఓట్లను తొలగించడం దుర్మార్గపు చర్య అని, జ్ఞానేశ్ రాజీనామా చేయాలి లేదా తొలగించాలని, విచారణ జరిపి అరెస్ట్ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.
పవిత్రమైన ఓట్లను బీజేపీ చోరీ చేస్తోందని, మోడీ ఓట్ల గజదొంగ అని, ఈసీ మోడీ చెప్పుచేతుల్లో పనిచేస్తోందని ఆమె ఆరోపించారు.

# సంగీతం శ్రీనివాసరావు మృతి పట్ల వైఎస్ జగన్ సంతాపం

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ప్రధాన సారాంశం: ప్రముఖ దర్శకుడు, లెజెండరీ ఫిలింమేకర్ సంగీతం శ్రీనివాసరావు మృతి పట్ల వైయస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు.
తెలిపిన వివరాలు: దక్షిణ భారత సినీ రంగంలో సంగీతం శ్రీనివాసరావు తనదైన ప్రత్యేక ముద్ర వేశారని ఆయన కొనియాడారు.
**బహుముఖ ప్రజ్ఞ:** దర్శకుడిగా, స్క్రీన్ ప్లే రచయితగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, నటుడిగా ఆయన ప్రదర్శించిన బహుముఖ ప్రజ్ఞ చిరస్మరణీయం అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.
**ప్రయోగాత్మక చిత్రాలు:** ఎన్నో విభిన్నమైన, ప్రయోగాత్మక చిత్రాలతో ఆయన సినీ పరిశ్రమకు అందించిన సేవలు



మరువలేనివని అన్నారు.

# ఇంద్రకీలాద్రిపై వీఐపీ దర్శనాలు నిలిపివేత.



వార్తాలోకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి: గుంజి అంకమ్మరావు

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ప్రధాన సారాంశం: ఏపీలోని ఇంద్రకీలాద్రిపై ఇవాళ వీఐపీ దర్శనాలను నిలిపివేశారు. వరుస సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీ భారీగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.
ప్రొటోకాల్ దర్శనాలు: ఘాట్ రోడ్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రొటోకాల్ దర్శనాలను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.
సామాన్య భక్తులకు లబ్ధి: ఈ తాత్కాలిక నిలిపివేతతో సామాన్య భక్తులకు దర్శనం సులభతరమవుతుందని భావిస్తున్నారు.

# ఎల్లుండి నుంచి గ్రూప్-1 అప్లికేషన్లు

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 163 గ్రూప్–1 ఉద్యోగ ఖాళీల భర్తీకి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఎల్లుండి నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానుంది.
ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హత కలిగిన అభ్యర్థులు అందరూ కూడా ఈ నెల 6వ తేదీ నుండి 27వ తేదీ వరకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో తమ దరఖాస్తులను సమర్పించుకోవాలని సూచించడం జరిగింది.
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఇప్పటికే అభ్యర్థుల సౌలభ్యం కోసం ఒక కీలక ఆదేశం జారీ చేస్తూ, ప్రతి ఒక్కరూ తమ వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని స్పష్టం చేసింది.
సాధారణ డిగ్రీ అర్హత పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఈ గ్రూప్–1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి పూర్తి అర్హత




కలిగి ఉంటారు. అయితే ఇందులో ప్రత్యేకంగా డిఎస్పీ (కమ్యూనికేషన్స్) పోస్టులకు మాత్రం అభ్యర్థులు తప్పనిసరిగా బీఈ లేదా బీటెక్ ఇంజనీరింగ్ విద్యార్హత కలిగి ఉండటం అత్యంత ఆవశ్యకం అని అధికారులు వెల్లడించారు.

# మట్టిలో ఇరుక్కుపోయిన డ్రైవర్.. రాత్రి నుంచి సహాయక చర్యలు



అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు మండలం ఎర్రమాడు శివారు ప్రాంతం, తెలంగాణ వెన్నవల్లి వద్ద గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్న సమయంలో తీవ్రమైన ప్రమాదం సంభవించింది. యంత్రం సహాయంతో వాహనంలోకి గ్రావెల్ లోడ్ చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా గట్టు కూలిపోవడంతో లారీపై భారీగా మట్టి పెల్లలు పడిపోయాయి.
ఈ ఊహించని ప్రమాదం కారణంగా యంత్రం నడుపుతున్న డ్రైవర్ మట్టిలోనే చిక్కుకుపోవడం జరిగిందని అధికారులు వెల్లడించారు. శనివారం రాత్రి నుండి ఈ ప్రమాదం కొనసాగుతుండటంతో, డ్రైవర్‌ను సురక్షితంగా రక్షించడం కోసం సహాయక ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది.

# వడ్డెరల రాజకీయ హక్కుల కోసం జాతీయ స్థాయిలో పోరు తప్పదు: జాతీయ వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు ప్రెట్ల శ్రీధర్ పిలుపు

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిందే.. లేదంటే త్వరలో జాతీయ స్థాయిలో ఉగ్ర ఉద్యమం!రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వడ్డెరల సత్తా చాటాలని సంఘం ఉద్యమకారుల ఏకగ్రీవ తీర్మానంఇరు రాష్ట్రాల్లోనూ సమానంగా 5 ఎంపీ, 10 ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని స్పష్టమైన డిమాండ్
వడ్డెర సామాజిక వర్గానికి చట్టసభల్లో సముచిత స్థానం మరియు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని,లేనిచోజాతీయ స్థాయిలో పెద్దఎత్తున తీవ్ర ఉద్యమం చేపడతామని జాతీయ వడ్డెర సంఘంఉపాధ్యక్షులు ప్రెట్ల శ్రీధర్ హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో వడ్డెర వర్గానికి బలమైన రాజకీయ భాగస్వామ్యం దక్కేలా అత్యంత పట్టుదలతో ముందుకు వెళ్లాలని సంఘం




ఉద్యమకారులు అంతా కలిసి ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన వెల్లడించారు.ఇరు రాష్ట్రాల్లోనూ వడ్డెరల రాజకీయ డిమాండ్లు కచ్చితంగా నెరవేరాలని, ఇందులో భాగంగా:
ఆంధ్రప్రదేశ్‌లో: 5 ఎంపీ స్థానాలు, 10 ఎమ్మెల్యే స్థానాలు మరియు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.
తెలంగాణలో: 5 ఎంపీ స్థానాలు, 10 ఎమ్మెల్యే స్థానాలుమరియుఎమ్మెల్సీస్థానాలుకేటాయించాలని కోరారు.ఒకవేళ ప్రధాన రాజకీయ పార్టీలు వడ్డెరల డిమాండ్లను పెడచెవిన పెడితే, త్వరలోనే జాతీయ స్థాయిలో ఉధృతమైన ఉద్యమం చేపడతామని ప్రెట్ల శ్రీధర్ మరియు వడ్డెర సంఘం నాయకులు తేల్చిచెప్పారు. కుల సంక్షేమం, రాజకీయ హక్కుల సాధనే ప్రధాన లక్ష్యంగా రానున్న రోజుల్లో మరింత ఉధృతమైన కార్యాచరణతో ముందుకు వెళ్తామని వారు స్పష్టం చేశారు.

# సుప్రీంకోర్టు మెట్లు ఎక్కే కన్నా.. ముఖ్యమంత్రుల చర్చల మేజాయే మేలు! – గోదావరి, కృష్ణా, కావేరి నదుల అనుసంధానంతోనే దక్షిణ భారతం కరువు రహిత, సస్యశ్యామల భవితకు మార్గం!

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

దక్షిణభారత దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, మునుపెన్నడూఎదుర్కోనంతటి తీవ్రమైన తాగునీటి సంక్షోభాన్ని మరియు సాగునీటి కరువును మన నాలుగు రాష్ట్రాలు – ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకమరియుతమిళనాడు ఎదుర్కొంటున్నాయి. ప్రతి వర్షాకాలంలో వచ్చే నీటి వివాదాలు, రాష్ట్రాల మధ్య ఘర్షణలు, చివరకు సుప్రీంకోర్టుకు వెళ్లి ఏళ్ల తరబడి కేసులు నడపడం వల్ల ప్రజల కష్టాలు తీరడం లేదు, కానీ కక్షలు మాత్రం పెరుగుతున్నాయి. ఈ అపసవ్య ధోరణికి ఇకనైనా చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది.
?సుప్రీంకోర్టు నిర్ణయం – పరిమిత పరిష్కారం:
చట్టపరమైన పోరాటాలు తమ పరిధిలో తాము ముఖ్యమైనవి కావచ్చు, కానీ అవి కేవలం తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తాయి. నదీ జలాల పంపిణీపై కోర్టులు ఇచ్చే తీర్పులు శాశ్వత పరిష్కారాన్నిచూపకపోగా, రాజకీయంగా మరింత చిచ్చు పెడతాయి. నీటి పారుదల రంగంలో నిపుణులు,ఇంజనీర్లుతరచుగా హెచ్చరిస్తున్నట్లుగా, వర్షాలు లేని కరువు కాలంలో కోర్టు ఉత్తర్వులు నదుల్లోకి నీటిని తీసుకురాలేవు. కేవలం న్యాయస్థానాల మీద ఆధారపడటం వల్ల రాష్ట్రాంతర మైత్రి దెబ్బతింటుంది తప్ప, ప్రజల దాహార్తి తీరదు.
**చర్చల మేజా - ఏకైక మార్గం:**
అందుకే, ఇప్పుడున్న ఏకైక మరియు పరిపూర్ణమైన మార్గం.. నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు




రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, ఒకే వేదికపై కూర్చొని "చర్చల మేజా" వద్ద సంప్రదింపులు జరపడం. ఈ సమావేశం ఎవరిపై ఎవరు ఆధిపత్యం చెలాయించాలనే దాని గురించి కాదు, రాబోయే తరాల మనుగడను కాపాడుకోవడం కోసంజరగాలి.నదులుఅనేవిభౌగోళికసరిహద్దులకు లోబడవు, అవి ప్రకృతి ప్రసాదించిన సంపద. ఈ నదులను కాపాడుకోవడం, వాటిని సద్వినియోగం చేసుకోవడం మనందరి ఉమ్మడి బాధ్యత.
**నదుల అనుసంధానం - శాశ్వత పరిష్కారం:**
ముఖ్యమంత్రుల చర్చల ముఖ్య అజెండా "నదుల అనుసంధానం" పైనే కేంద్రీకృతం కావాలి. గోదావరి నదిలో సమృద్ధిగా లభించే మిగులు జలాలను, కృష్ణా నదికి మళ్లించడం, మరియు అక్కడి నుండి నేరుగా కావేరి బేసిన్‌లోకి అనుసంధానించడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చు.
**దీని వల్ల కలిగే ప్రయోజనాలు అపారమైనవి:**
కరువు రహిత దక్షిణాది: ఈ ప్రాజెక్టు పూర్తయితే, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు తమిళనాడు రాష్ట్రాల్లోని ఎండిపోయిన భూములు, కరువు పీడిత ప్రాంతాలు పూర్తిగా కనుమరుగవుతాయి.
**సస్యశ్యామల భూములు:** ఎప్పుడూ నీటితో కళకళలాడే నదుల వల్ల, వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది, తద్వారా దేశానికి ఆహార భద్రత పెరుగుతుంది.
**శాశ్వత మైత్రి:** పరస్పరం నీటిని పంచుకోవడం వల్ల రాష్ట్రాల మధ్య ఉన్న అపార్థాలు తొలగిపోయి, మైత్రి బలోపేతమవుతుంది. సుప్రీంకోర్టుకు వెళ్లాల్సిన అవసరమే ఉండదు.
**తాగునీటి భరోసా:** చెన్నై వంటి మహానగరాలకు, ఇతర ప్రధాన పట్టణాలకు మరియు గ్రామాలకు తాగునీటికి ఎటువంటి ఢోకా ఉండదు.
**ముగింపు - సంకల్పం కావాలి:**
నదులను అంతర్ధానం కాకుండా కాపాడి, వాటిని అనుసంధానిస్తేనే.. దక్షిణ భారతం కరువు పీడను వదిలించుకుని, బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోగలదు. ఈ చారిత్రక మరియు మహోన్నత కార్యానికి శ్రీకారం చుట్టడానికి పాలకులకు కేవలం రాజకీయ సంకల్పం మాత్రమే కావాలి. ఇప్పటికైనా మన ముఖ్యమంత్రులు ఏకమై, ఈ దిశగా చొరవ తీసుకుంటారని, సుప్రీంకోర్టు దాకా వెళ్లకుండా సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుంటారని ఆశిద్దాం!

# నీట్ పరీక్షలో అద్భుత విజయం సాధించి, ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచిత సీటు దక్కించుకున్న వడ్డెర బిడ్డ కావ్య – సమాజానికి గర్వకారణంగా నిలిచిన యువ ప్రతిభ!

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ప్రజాదాసనం (డక్కిలీ) సబ్ డివిజన్ పరిధిలోని డక్కిలీ మండలం డి.వడ్డేపల్లి గ్రామానికి చెందిన వడ్డెర కుటుంబంలో యువ ప్రతిభ వెలుగు చూసింది. ఆ గ్రామానికి చెందిన మహేష్, నర్సింహాచారి, చెల్లమ్మల కుమార్తె అయిన కావ్య.. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా నీట్ పరీక్షలో అద్భుతమైన ర్యాంక్ సాధించారు. ఈ ఘన విజయం ద్వారా ఆమె ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎలాంటి ఫీజు లేకుండా ఉచిత వైద్య సీటును సొంతం చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంగా తెలిపారు.
చదువు చేస్తే కలలు నిజమవుతాయి, విద్యే నిజమైన బలం అనే నానుడిని కావ్య నిజం చేసి




చూపించారు. డక్కిలీ గ్రామంలోని బంధువులు, శ్రేయోభిలాషులు మరియు స్థానిక సన్నిహితులు ఈ గొప్ప విజయం పట్ల తమ హర్షం వ్యక్తం చేస్తూ, ఇది తమ ప్రాంతానికి ఎంతో గర్వకారణమైన విషయమని పేర్కొన్నారు.
తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యుల పూర్తి ప్రోత్సాహం, వెన్నుదన్నుతోనే తను కన్న కలలను కావ్య సాకారం చేసుకోగలిగారు.
నేడు వడ్డెర బిడ్డల ప్రతినిధిగా ఎదుగుతూ, భవిష్యత్తు తరాలకు కావ్య ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. ఈ ఉజ్వల విజయం సాధించడానికి ఎంతగానో కృషి చేసిన విద్యార్థిని కావ్యకు మరియు ఆమెను వెనుకనుండి ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు పలువురు ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విద్యతో ఎదిగే ప్రతి బిడ్డ వడ్డెర సమాజానికే అత్యంత గర్వకారణం అని ఈ సందర్భంగా స్థానికులు కొనియాడారు.

# ఎల్లార్తి ఎస్సీ కాలనీలో అభివృద్ధికి బాటలు – రూ.10 లక్షల సీసీ రోడ్లకు ఘనంగా భూమి పూజ. చంద్రబాబు పాలనలో పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలు – వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ చొరవతో అభివృద్ధి పరుగులు

( కర్నూలు జిల్లా ఇన్చార్జ్ ) అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఆలూరు నియోజకవర్గం పరిధిలోని హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారాచంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సారథ్యంలో, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దార్శనికతతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, అందులో భాగంగానేహొళగుందమండలంఎల్లార్తిగ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు.ఆలూరు నియోజకవర్గ టీడీపీఇంచార్జ్,ప్రజానాయకురాలు గౌరవనీయులు శ్రీమతి వైకుంఠం జ్యోతి మరియు యువ నాయకులు వైకుంఠం శివప్రసాద్ ప్రత్యేక చొరవ మరియు సహకారంతో ఎల్లార్తి గ్రామ ఎస్సీ కాలనీలో రూ. 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఈరోజు అంగరంగ వైభవంగా భూమి పూజ నిర్వహించారు.ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో కాలనీ వాసుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వర్షాకాలంలో బురదమయంగా



మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు సీసీ రోడ్లు మంజూరు చేయించిన వైకుంఠం జ్యోతి గారికి కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ"ఎస్సీ కాలనీల అభివృద్ధే మా ప్రభుత్వ ధ్యేయం. గత ప్రభుత్వం ఎస్సీ కాలనీలను పట్టించుకోలేదు. కానీ మా కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి పల్లెలో, ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలుకల్పించడమేలక్ష్యంగాపనిచేస్తున్నాం. ఎల్లార్తిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు.
ఈ కార్యక్రమంలోటీడీపీ సీనియర్ నాయకులు బోయ మల్లికార్జున , టీడీపీ నాయకులు మాల రామప్ప, టీడీపీ యువ నాయకుడు ఎల్లార్తి చిదానంద, వీరేష్ ,ఎస్సీ కాలనీ పెద్దలు ఎంకోబా , పెద్ద ముకప్ప , దాసుల వెంకటేష్, శేషగిరి, నరసింహులు, రసమన్న, ఎల్లప్ప, హరిజన నాగరాజ్, దుర్గప్ప,టీడీపీ యువ నాయకులు శశికాంత్, చంద్ర, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ కాలనీ మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈనెల 7న, విజయవాడలో జరిగే దేవాలయ భూముల కౌలు,సాగుదారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)



మండలంలో, అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఎల్నినో ప్రభావంతో వర్షాలు పడక దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోవడంతో 2026, అక్టోబర్ 7వ తేదీన ఉదయం 10 గంటలకు, విజయవాడలోనీ, మాకినేని బసవపునయ్య విజ్ఞాన కేంద్రం నందు జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఏపీ కౌలు రైతుల సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, రైతు సంఘం జిల్లా నాయకులు, టి.వెంకటేశ్వరరావు, ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్.షేక్షా అలీ, తదితర ప్రజా సంఘాల నాయకులు కలిసి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతుల సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, రైతు సంఘం జిల్లా నాయకులు టి.వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్.షేక్షాఅలీ, కౌలు రైతు సంఘం నాయకుడు ఆనంద్ గౌడ్, తదితర నాయకులు మాట్లాడుతూ దేవాలయ భూములు సాగుదారుల సమస్యలు చాలా దారుణంగా ఉన్నాయని, ముందుగానే దేవాలయ వేలంపాటలో ఎకరా 20,000/- నుంచి 35 వేల వరకు వేలం పాట పాడి దక్కించుకోవడం కోవడం జరిగిందని, తీరా సాగుదారులు వర్షాలు పడక దేవాలయ భూములు సాగు చేయక తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు, ఒక సంవత్సరం గుత్త రద్దుచేసి, తిరిగి వారిని కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు కార్డులు లేకపోయినా వాస్తవ సాగుదారులను గుర్తించి, నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పేద విద్యార్థికి లయన్స్ క్లబ్ చేయూత ఎంబీబీఎస్ చదువుకు రూ.85 వేల ఆర్థిక సాయం

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

పేదరికం కారణంగా ప్రతిభావంతుడైన విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో మార్కాపురం లయన్స్ క్లబ్ చేయూతనందించింది. పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీకి చెందిన ఎనిబెర స్టీవెన్సన్ నీట్‌లో 1369 ర్యాంకు సాధించి, ముంబైలోని గ్రాంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. అయితే అతని తండ్రి ప్రసాద్ ఆటో డ్రైవర్ కావడంతో కళాశాలలో చేరేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి.విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కశెట్టి జగన్‌బాబు చొరవ తీసుకుని క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, మిత్రులను సంప్రదించారు. వారి సహకారంతో రూ.85 వేల నగదును సమీకరించి ఆదివారం విద్యార్థికి అందజేశారు.మార్కాపురానికి చెందిన ఓ అజ్ఞాత దాత రూ.25 వేలు, ఒంగోలుకు చెందిన బొగ్గవరపు జయరామారావు, సరోజినీ దంపతులు రూ.10 వేలు అందించగా, పలువురు తమకు తోచిన విధంగా సాయం చేశారు.ఈ




సందర్భంగా విద్యార్థి తండ్రి ప్రసాద్ మాట్లాడుతూ తమ ఆర్థిక పరిస్థితిని గుర్తించి జగన్‌బాబు చేసిన సాయం జీవితాంతం మర్చిపోలేమని కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి స్టీవెన్సన్ మాట్లాడుతూ తన తండ్రి ఆటో నడుపుతూ తనను చదివించి.
ఈ స్థాయికి తీసుకొచ్చారని, ఎంబీబీఎస్ సీటు వచ్చినా చేరే పరిస్థితి లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో లయన్స్ క్లబ్ అందించిన సాయం తనలో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జగన్‌బాబు మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులు కేవలం పేదరికం కారణంగా విద్యకు దూరం కాకూడదన్నారు. అవసరంలో ఉన్నవారికి తమకు చేతనైనంత సాయం చేయాలని, స్టీవెన్సన్ ఉన్నత చదువులు పూర్తి చేసి భవిష్యత్తులో సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జోనల్ చైర్మన్ టి. రామకృష్ణారావు, క్లబ్ సెక్రటరీ బి.వి. రంగయ్య, ట్రెజరర్ ఏ.వి. నారాయణరెడ్డి, సభ్యులు ఆర్. రంగాచారి, ఓ. రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
అలాగే కంభం మండలంలోని జంగంగుంట్ల గ్రామం ఎస్సీ పాలెంకు చెందిన పేద కుటుంబం పులుగుజ్జు.మహిత ఎస్సీ కులం. తండ్రి లేదు. ఈ విద్యార్థినికి ఎంబిబిఎస్ సీట్ సాధించింది. దాతల సహాయం కోసం వారి కుటుంబసభ్యులు ఎదురు చూస్తున్నారు.

## శంషాబాద్ బిసి మహాసభకు భారీగా తరలిన ప్రజలు నాయకులు




అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

శంషాబాద్‌లో నిర్వహించనున్న బీసీ మహాసభకు తమ హక్కుల సాధనకై చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అనంతుల శ్రీను గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 70 మంది ప్రజలు, నాయకులు బస్సు, ఇతర వాహనాల్లో పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.
బీసీల హక్కులు, రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాల సాధన కోసం బీసీ సముదాయం ఐక్యంగా పోరాడాలని, శంషాబాద్ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాజీ జడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులుజటావత్ హరి నాయక్,మాజీ అధ్యక్షుడుఅంగిరేకుల నాగభూషణం, ప్రశాంతపురి తండా సర్పంచ్‌కేతావత్ శ్రీనివాస్ నాయక్,గండు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి గౌరారం కొండల్,బొడ్డుపల్లి పర్వతాలు.
ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు విశేష సంఖ్యలో తరలి వెళ్లారు.

## రాష్ట్రంలో ఉన్న 20 లక్షల ఆటో కార్మికులకు 33 నెలల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసిన.

### -మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జీవన్ రెడ్డి

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఆటో రిక్షా డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న దానికి అనుకూలంగా తక్షణమే ప్రభుత్వం ఏర్పడిన నుండి 1000 రూపాయల పెన్షన్ కల్పించలని......
-రాష్ట్ర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు
రాష్ట్రములో దాదాపు 20 లక్షల కు పైగా నిరుద్యోగ యువత ఆటో రిక్షా డ్రైవర్ గా ఉపాధి పొందుతున్నారు కాంగ్రెస్ పార్టీ వారికి 2023 ఎన్నికల ప్రణాళికలో ఆటో రిక్షా డ్రైవర్ కు వారి సంక్షేమార్థం ప్రత్యేకంగా ప్రతి మాసం నెలకు 1000 మంజూరు చేయబడే విధంగా సౌకర్యం కల్పించడం లేకపోవడమే కాకుండా గతంలో కేవలం 1000 రూపాయలు మాత్రమే ఉన్నటువంటి ఫిట్నెస్ ప్రస్తుతం దాదాపు 2000 రూపాయలు పెంచడంతోపాటు ఇన్సూరెన్స్ మరియు పెట్రోల్ డీజిల్ ధరల భారం పెరుగుదల తో ఆటో రిక్షా డ్రైవర్స్ పై భారశీపడడంతో పాటు ప్రయాణికుల ప్రతికూలము తగ్గిపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పకా తప్పదు ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ సమ్మేళనం అనే షాకుతో కార్యక్రమాల అమలు కాలయాపన చేయడం ఆశ్చర్యన్ని కలగజేస్తుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రవాణా శాఖ మంత్రి పోన్నశీ ప్రభాకర్ మరింత కాలయాపన చేయకుండా ఆటో రిక్షా డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ఏర్పడిన 33 మాసాలకు కాలాన్ని పరిగణలోకి తీసుకుంటూ



డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న ప్రతి రిక్షా డ్రైవర్స్ కు పెండింగ్ పెన్షన్ బకాయిలు 33 వేల రూపాయలు చెల్లింపుతో పాటు క్రమేపి ప్రతినెల 1000 రూపాయలు పెన్షన్ తక్షణమే అమలు అయ్యేలా చర్య లు తీసుకోవాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు

## నాయినోనీపల్లి మైసమ్మ తల్లి నీ సందర్శించిన యువత

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

మండలంలోనినర్సింగాయిపల్లి గ్రామ యువత ఆదివారం నాయినోనీపల్లి మైసమ్మ తల్లి నీ సందర్శించి ఆశీస్సులు తీసుకున్నారు.
తెలంగాణ సాంస్కృతిలో గ్రామ దేవతలకు అత్యంత ప్రార్ధనత్వం ఉంది. అందులో నాయినోని పల్లి మైసమ్మ భక్తుల పాలిట కల్పవల్లిగా ప్రసిద్ధి చెందింది ప్రకృతి ఒడిలో వెలిసిన తల్లికి భక్తులు ఎంతో నిష్టతో పూజలు నిర్వహిస్తారు అమ్మవారికి ఇష్టమైన పసుపు వర్ణపు బంతిపూలు చామంతి పూలు మరియు నిమ్మకాయలు దండలతో వేదికను ఎంతో వైభవంగా అలంకరిస్తారు బంగారు వల్లపు కళాశాలలో అమ్మవారి శక్తిగా సాకేత నిలుస్తాయి ప్రత్యేక బోనాలు పట్నాలు వేసి అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడ



ఆచారం కోరిన కోరికలు తీర్చే తల్లిగా ఓరిని కాపాడే రక్షక దేవతగా భక్తులు మైసమ్మను కొలుస్తారు పసుపు కుంకుమలు సమర్పించి తమ కుటుంబాల చల్లగా చూడమని వేడుకుంటారు.

## ముస్లిం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకు లాగా వాడుకుంటున్న కూటమి ప్రభుత్వం - డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఫైర్

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ముస్లింలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చని కూటమి ప్రభుత్వం - దులహన్ పథకం, ఇస్లామిక్ బ్యాంక్, 50 ఏళ్లకే పెన్షన్ హామీలు ఏమయ్యాయి?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా, ఎన్నికల సమయంలో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్రంగా విమర్శించారు.ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు దానిపై ఎలాంటి స్పందన లేదు, ఎలాంటి ప్రకటన లేదు.
అలాగే అర్హులైన మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇస్తామన్నారు. ఆ హామీ ఏమైంది?




దులహన్ పథకం అమలు చేస్తామన్నారు, మూడు సంవత్సరాలు కావస్తున్నా దాని ఊసే లేదు.కేవలం ముస్లింలను ఓటు బ్యాంకు లాగానే చూస్తున్నారు తప్ప, వాస్తవంగా ముస్లింలు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలోనే వీరికి ముస్లింలు గుర్తొస్తారు,అధికారంలోకివచ్చాక మర్చిపోతారు.
గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ముస్లింల సంక్షేమ పథకాల గురించి ఆలోచించాయా? దులహన్ పథకం కానీ, ఇస్లామిక్ బ్యాంకు కానీ, 50 ఏళ్లకే పెన్షన్ కానీ ఇవన్నీ కేవలం ఎన్నికల సమయంలోనే గుర్తొస్తాయా? అధికారంలోకి వచ్చాక ముస్లింల పట్ల ఈ ద్వంద్వ వైఖరి ఎందుకు?ప్రధానంగా మైనారిటీ శాఖ మంత్రులు కానీ, ఇతర మైనారిటీ నామినేటెడ్ పదవుల్లో ఉన్న పెద్దలు కానీ, మైనారిటీ ఎమ్మెల్యేలు కానీ మైనారిటీ సంక్షేమం గురించి ఎందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం లేదు? ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోతున్నారు? కేవలం మీ వ్యక్తిగత లాభమే మీకు ముఖ్యమా? ముస్లిం మైనారిటీల గురించి మీరు పట్టించుకోరా?ముస్లిం సంక్షేమానికి కేటాయించిన నిధులు ఎక్కడ ఉపయోగిస్తున్నారు? షాదీఖానా భవనాలు పెండింగ్ లోనే ఉన్నాయి. మీరు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు? లేనియెడల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీ ద్వంద్వ వైఖరిని గమనించి బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో పిల్లెం వెంకయ్య హత్య కేసు గురించి కుటుంబ సభ్యులు ఆందోళన







అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, దర్భగూడెంలో ఇటీవల సంచలనం సృష్టించిన పిల్లి వెంకయ్య హత్య కేసుకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ హత్య వెనుక ఉన్న అసలు నిజాలు బయటకు రావాలని, తమ కుటుంబానికి న్యాయం జరగాలని వారు కోరుతున్నారు.
ఈ హత్య ఘటనపై తమకు పలు అనుమానాలు ఉన్నాయని, దర్భగూడెం నేషనల్ హైవే పై రోడ్డు మీద ధర్నా చేశారు. ఈ కేసుకు సంబంధించి కొన్ని కీలక విషయాలను మీడియా మిత్రుల ముందు కుటుంబ సభ్యులు మాట్లాడటం జరిగింది.

## 13వ రాష్ట్ర స్థాయి ఎక్విప్డ్ బెంచ్ చాంపియన్ షిప్లో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న: వేమవరపు రత్నకుమారి



అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు లో ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 13వ రాష్ట్ర స్థాయి ఎక్విప్డ్ బెంచ్ చాంపియన్ షిప్.
ఈ పోటీల్లో సీనియర్ మహిళా విభాగం 47 కేటగిరీ లో గోల్డ్ మెడల్ (మొదటి స్థానం) కైవసం చేసుకున్న



జగ్గయ్యపేట కి చెందిన వేమవరపు రత్నకుమారి.
కోచ్ గంటా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకున్న రత్నకుమారి.
రత్నకుమారి గోల్డ్ మెడల్ సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తున్న జగ్గయ్యపేట స్థానికులు.





ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం , అక్టోబర్,05, 2026
www.trinetnews.com

# సీఎన్జీ వాహనదారుల కష్టాలు తీర్చేది ఎవరు?

**సీఎన్జీ వాహనదారులకు జగ్గయ్యపేటలో సీఎన్జీ దొరక్క ఇబ్బందులు**

**సీఎన్జీ వాహనాలు ఉన్న ఓనర్స్ మరియు డ్రైవర్లు ఇబ్బందులను పట్టించుకునేది ఎవరు?**

**ఎమ్మెల్యే రాజగోపాల్ తాతయ్య మా సీఎన్జీ వాహనదారుల కష్టాలను తీర్చండి**

**జగ్గయ్యపేట ప్రాంతంలో ఉన్నవారు సిఎన్జి వాహనాలు కొన్నవారు నష్టపోవాల్సిందేనా?**

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో చాలామంది కార్, ఆటో వాహనదారులు పొల్యూషన్ రహిత జగ్గయ్యపేట చేద్దామనుకొని సీఎన్జీ వాహనాలను చాలామంది కొనుక్కున్నామని చెబుతున్న కార్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు, కానీ సిఎన్జి పెట్టిన బంకుల్లో కనీసం ఆ మిషన్ పనిచేస్తుందో, పనిచేయట్లేదు అన్న విషయాన్ని కార్ డ్రైవర్, ఆటో డ్రైవర్స్ యూనియన్ గ్రూపులో కనీసం ఇన్ఫర్మేషన్ ఇవ్వపోవడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని డ్రైవర్స్ అందరు కూడా వాపోతున్నారు.

సిఎన్జి పనిచేయకపోయినప్పుడు మా యూనియన్ గ్రూపులో మెసేజ్ పెడితే మేము ఇక్కడి నుంచి బంకు దాక వెళ్లే పని ఉండదు.

అక్కడికి వెళ్లిన తర్వాత సీఎన్జీ లేదు యంత్రం పనిచేయట్లేదని తెలుసుకొని మళ్ళీ వెనక్కి తిరిగి




రావడం అనేది మాకు చాలా ఇబ్బందికరంగా ఉంది, సిఎన్జి పెట్టిన పెట్రోల్ బంకు యాజమాన్యం దీనిపై దృష్టిపెట్టి సాంకేతిక పరమైన సమస్యలు ఏదైనా ఉంటే సిఎన్జి మిషన్ సంబంధించి దానిని డ్రైవర్స్ యూనియన్ గ్రూపులో తెలియచేస్తే మాకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కార్ డ్రైవర్స్ యూనియన్ మరియు ఆటో డ్రైవర్స్ యూనియన్ వారు తెలియజేస్తున్నారు.

చిల్లకలు రోడ్ లో ఉన్న బంకులో సిఎన్జి ఉంది కానీ వారు హైవే మీద వచ్చే వాహనాలకు మాత్రం సరిపోతుంది జగ్గయ్యపేట చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న సిఎన్జి వాహనాలకు మేము సర్వీస్ ఇవ్వలేకపోతున్న మాకు సరిపోవట్లేదని డ్రైవర్స్ తో తెలియజేయడం జరిగింది.

మన ప్రాంతంలో సిఎన్జి వినియోగం ఉంది, సర్వీస్ ఇస్తారని నమ్మకంతో జగ్గయ్యపేట ప్రాంత ప్రజలు డ్రైవర్లు సిఎన్జి వాహనాలు కొనుక్కొని వారు జీవనోపాధికి ఉపయోగిస్తున్నారు, కానీ వాహనాలకు సీఎన్జీ దొరకపోవడం చాలా బాధాకరంగా ఉందని వాపోతున్నారు, సిఎన్జి జగ్గయ్యపేట లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలాగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఈ విషయంపై దృష్టిపెట్టి కార్, ఆటో యూనియన్, సీఎన్జీ వాహనదారులందరూ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) విజ్ఞప్తిని స్వీకరించి వెంటనే పని చేసి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి ఆటో డ్రైవర్లు మరియు కార్ డ్రైవర్స్ యూనియన్ విజ్ఞప్తి

కార్ మరియు ఆటో యూనియన్ వాళ్ళు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సి యన్ జి జగ్గయ్యపేట బంకు లో సిఎన్జి యంత్రాన్ని పెడితే మాకందరికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది, మా కష్టాలు తీర్చిన వారు అవుతారని కార్ ఓనర్స్ & డ్రైవర్స్ యూనియన్, ఆటో ఓనర్స్ & డ్రైవర్స్ యూనియన్ వారు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైల్వే పనులు కారణంగా తాగునీటి కోసం ప్రజల దాహార్తి కేకలు!

**నాలుగు రోజులుగా అందరికి తాగునీటి సరఫర చేయడంలో మున్సిపాలిటీ వైఫల్యం?**

**అభివృద్ధి పనుల ముందస్తు ప్రణాళికపై ప్రజల ప్రశ్నలు**

**తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని సీపీఐ డిమాండ్.**

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)






యన్.టి.ఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత నాలుగు రోజులుగా పలు ప్రాంతాలకు తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తాగునీటి కోసం ప్రజలు దాహార్తితో అల్లాడుతున్నా, ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా అవసరమైన పూర్తి స్థాయిలో నీటిని అందించడంలో మున్సిపల్ యంత్రాంగం విఫలమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బజార్లలో నీటి కోసం ప్రజల అవస్థలుముఖ్యంగా బజార్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇళ్లలో వంట, తాగునీరు తదితర కనీస అవసరాలకు నీరు లేకపోవడంతో ప్రజలు ఇతర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఉన్న కుటుంబాలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. నాలుగు రోజులుగా సమస్య కొనసాగుతున్న నేపథ్యంలో తక్షణ పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులు పూర్తి స్థాయిలో వాటర్ సప్లై చేయడం పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు ముందస్తు ప్రణాళిక లేదా?

రైల్వే అభివృద్ధి పనులు ప్రజా ప్రయోజనాలకు సంబంధించినవే అయినప్పటికీ, వాటి ప్రభావం ప్రజల కనీస తాగునీటి అవసరాలపై పడకుండా ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరంఉందనిపలువురు అభిప్రాయపడుతున్నారు.

పనులు ప్రారంభించే ముందు ప్రభావితమయ్యే ప్రాంతాలను గుర్తించి, అవసరమైనన్ని వాటర్ ట్యాంకర్లు, నీటి నిల్వలు, ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలను సిద్ధం చేసి ఉంటే ప్రస్తుత ఇబ్బందులను కొంతవరకు నివారించవచ్చని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రజల దాహాన్ని తీర్చడంలో మున్సిపాలిటీ విఫలమైంది: సీపీఐ

ఈ సమస్యపై సీపీఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైల్వే అభివృద్ధి పనుల కారణంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడటం సహజమైన పరిస్థితి అయినప్పటికీ, నాలుగు రోజులుగా ప్రజలకు తగిన ప్రత్యామ్నాయ నీటి సరఫరా అందరికి అందకపోవడం ఆందోళనకరమన్నారు.ప్రజలకు తాగునీరు అందించడం మున్సిపాలిటీ ప్రాథమిక బాధ్యత అని, అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ముందుగానే ప్రత్యామ్నాయ నీటి సరఫరాని పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.

“అభివృద్ధి పనులకు సీపీఐ వ్యతిరేకం కాదు. కానీ అభివృద్ధి పేరుతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి రావడం మాత్రం ఆమోదయోగ్యం కాదు. నాలుగు రోజులుగా నీటి కోసం ప్రజలు అవస్థలు పడుతుంటే మున్సిపల్ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి” అని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.

ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సంఖ్యలో పూర్తి స్థాయిలో వాటర్ ట్యాంకర్లను వెంటనే ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబానికి సరిపడా తాగునీరు అందించాలని ఆయన కోరారు. అలాగే నీటి సరఫరా పునరుద్ధరణకు పట్టే సమయంపై అధికారులు ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని సూచించారు.ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలినాలుగు రోజులుగా తాగునీటి సమస్య కొనసాగుతున్న నేపథ్యంలో జగ్గయ్యపేట మున్సిపల్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నీటి సరఫరా ప్రణాళికను పూర్తి స్థాయిలో రూపొందించడంతో పాటు, అవసరమైనన్ని ట్యాంకర్లను నిరంతరం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యామ్నాయ నీటి సరఫరాను కొనసాగించాలని కోరుతున్నారు.

అభివృద్ధి పనులు కొనసాగాలి... కానీ ప్రజల దాహం తీరాలి.అభివృద్ధి కోసం ప్రజలు సహకరిస్తారు... కనీస తాగునీటి కోసం ప్రజలు అధికారుల వైపు చూడాల్సిన పరిస్థితి మాత్రం ఉండకూడదు.నాలుగు రోజులుగా దాహార్తి... ఇంకెన్ని రోజులు వేచి చూడాలి.

# గాఢ నిద్రలో ఉన్న జగ్గయ్యపేట మున్సిపాలిటీ సిబ్బంది




**- బుద్ధుడి విగ్రహం పార్కును పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**- పాదచారులకు ప్రమాదంగా మారిన బుద్ధుడి పార్క్**

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో చెరువును బుద్ధుడి పార్కుగా కొన్ని లక్షల రూపాయలతో ఖర్చుపెట్టి పార్కును తయారు చేశారే గాని ఆ పార్కు చుట్టూ వర్షాలకు మొలుస్తున్న పిచ్చి మొక్కలను



తీసేయకపోవడం వలన ఆ పిచ్చి మొక్కల్లో నుండి పాములు తేళ్లు తిరుగుతున్నాయని అక్కడ ఉన్న స్థానికులు, జగ్గయ్యపేట కార్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు బిక్కుబిక్కుమంటూ వారి యొక్క అసోసియేషన్ ఆఫీస్ వద్ద భయభ్రాంతులకు గురవుతున్నారు.జగ్గయ్యపేట కార్ ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు కూర్చునే స్థలంలో ఆదివారం రోజు ఆ పిచ్చి మొక్కలను పీకేసి పరిశుభ్రం చేసుకొని అక్కడున్న బెంచ్ లపై సేద తీసుకుంటున్నారు, మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బంది జీవితాలు తీసుకుంటూ వారు చేయాల్సిన




పనిని మేము చేస్తున్నామని ఏద్దేవా చేస్తూ వారు పనిని ముగించారు.

**జగ్గయ్యపేట కార్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ డిమాండ్:**

బుద్ధుడు విగ్రహం ఉన్న పార్కు చుట్టూ మొలసిన పిచ్చి మొక్కలు అన్నిటిని శుభ్రపరచాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని జగ్గయ్యపేట కార్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు మున్సిపాలిటీ అధికారులను డిమాండ్ చేసారు.

# 13వ రాష్ట్ర స్థాయి ఎక్విప్డ్ బెంచ్ చాంపియన్ షిప్లో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న: వేమవరపు రత్నకుమారి





అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు లో ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 13వ రాష్ట్ర స్థాయి ఎక్విప్డ్ బెంచ్ చాంపియన్ షిప్.

ఈ పోటీల్లో సీనియర్ మహిళా విభాగం 47 కేటగిరీ లో గోల్డ్ మెడల్ (మొదటి స్థానం) కైవసం చేసుకున్న జగ్గయ్యపేట కి చెందిన వేమవరపు రత్నకుమారి.

కోచ్ గంటా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకున్న రత్నకుమారి.

రత్నకుమారి గోల్డ్ మెడల్ సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తున్న జగ్గయ్యపేట స్థానికులు.

# జగ్గయ్యపేట మున్సిపాలిటీలో సమస్యలపై ప్రజల ఆగ్రహం




**నిధులు ఉన్నా అభివృద్ధి పనుల్లో జాప్యం.. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, కుక్కల బెడదపై ఫిర్యాదులు**

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్) జగ్గయ్యపేట నియోజకవర్గం

జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, రహదారులు, వీధి కుక్కల నియంత్రణ వంటి అంశాల్లో మరింత శ్రద్ధ అవసరమని ప్రజలు కోరుతున్నారు.

**మీడియాకు సమాచారం ఇవ్వడంలోనూ నిర్లక్ష్యమేనా?**

మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, టెండర్లు, పనుల పురోగతి, ఖర్చు చేస్తున్న నిధులు తదితర వివరాలను ప్రజలకు, మీడియాకు ఎప్పటికప్పుడు తెలియజేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. అయితే సంబంధిత సమాచారం సకాలంలో అందకపోవడంతో మున్సిపాలిటీలో ఏం జరుగుతుందనే విషయంలో ప్రజల్లో అయోమయం నెలకొంటోందని పలువురు పేర్కొంటున్నారు.

ప్రజాధనంతో చేపడుతున్న పనుల వివరాలు పారదర్శకంగా వెల్లడించాలని, ఏ పని కోసం ఎంత నిధులు మంజూరయ్యాయి, ఎంత ఖర్చయ్యాయి, పని పూర్తయిందా లేదా అనే వివరాలను బహిరంగంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

**నిధులు ఉన్నా అభివృద్ధి ఎక్కడ?**

మున్సిపాలిటీకి వివిధ మార్గాల ద్వారా నిధులు అందుతున్నప్పటికీ పట్టణంలోని అనేక ప్రాంతాల్లో మౌలిక వసతుల సమస్యలు కొనసాగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి ప్రాథమిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

కొన్ని అభివృద్ధి పనులు ప్రారంభించిన తర్వాత పూర్తి కాకుండా మధ్యలోనే నిలిచిపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు అంటున్నారు. నిర్మాణ పనులు ప్రారంభించే ముందు నిధులు, బిల్లుల చెల్లింపు, పనుల గడువు వంటి అంశాలను స్పష్టంగా నిర్ణయించి, పనులు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని కోరుతున్నారు.

**పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు**

పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, కాలువల్లో పూడిక తొలగింపులో జాప్యం, పరిసరాల పరిశుభ్రతపై తగినంత పర్యవేక్షణ లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పారిశుధ్య సిబ్బంది హాజరు, వాహనాల వినియోగం, చెత్త సేకరణ, పారిశుధ్య పనుల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధులపై కూడా సమానంగా దృష్టి పెట్టాలని అంటున్నారు.

**వీధి దీపాలు లేక రాత్రివేళ ఇబ్బందులు**

పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు పనిచేయకపోవడం లేదా అవసరమైన ప్రాంతాల్లో కొత్త లైట్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రివేళ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

వీధి దీపాలపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించి, పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాత్రివేళ ప్రయాణించే ప్రాంతాల్లో వెలుతురు సమస్యను ప్రాధాన్యతగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

**వీధి కుక్కల బెడద.. ప్రజలకు భయం**

జగ్గయ్యపేట పట్టణంలోని పలు రోడ్లు, కాలనీల్లో వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారులను వెంబడించడం, చిన్నారులు మరియు వృద్ధులపై దూసుకెళ్లడం వంటి ఘటనలు జరుగుతున్నాయని వారు అంటున్నారు.

కుక్కల నియంత్రణకు సంబంధించి నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టి, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

**పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయనే ఆరోపణలు**

మున్సిపాలిటీ పరిధిలో కొన్ని అభివృద్ధి పనులు ప్రారంభమైనప్పటికీ పూర్తి కాకుండానే నిలిచిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందా? లేక ఇతర పరిపాలనా కారణాల వల్ల పనులు నిలిచిపోతున్నాయా? అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్న తర్వాతే బిల్లులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు కూడా కొందరి నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక నిర్ధారణ లేదు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను ప్రజలకు అధికారులు వివరించాలని స్థానికులు కోరుతున్నారు.

**బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణకు డిమాండ్**

గత కొంతకాలంగా మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. మంజూరైన నిధులు, అంచనా వ్యయం, టెండర్ విలువ, పనుల పురోగతి, కొలతలు, కాంట్రాక్టర్లకు చెల్లించిన బిల్లులు తదితర వివరాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలు లేదా అవకతవకలు జరిగాయనే ఆధారాలు ఉంటే సంబంధిత రికార్డులను పరిశీలించి, అవసరమైతే ఏసీబీ లేదా ఇతర సమర్థ దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజలకు జవాబుదారీగా ఉండాలి**

మున్సిపాలిటీ ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తూ, ప్రజల అవసరాల కోసం నిధులు ఖర్చు చేస్తుంది. అందువల్ల ప్రతి రూపాయి ప్రజాధనం ఎక్కడ ఖర్చవుతోంది అనే విషయం ప్రజలకు తెలిసేలా పారదర్శకత పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై స్పందించేందుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి, ఫిర్యాదు పరిష్కారానికి గడువు నిర్ణయించాలని కోరుతున్నారు. కేవలం కాగితాలపై పనులు పూర్తయినట్లు కాకుండా, క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను పరిశీలించి, ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

మొత్తంగా జగ్గయ్యపేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్లు, వీధి కుక్కలు, అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపులు వంటి అంశాలపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై ఉన్నతాధికారులు దృష్టి సారించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మెట్టిగూడ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్

అక్టోబర్ 04 (ట్రైనెట్ న్యూస్)

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్

ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ డివిజన్ నాయకులు మహిళా నాయకురాలు రూప రూత్ క్లారి, కస్తూరి, సంతోషి , సుజాత నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# విద్యా కమిటీ చైర్మన్ లను సన్మానించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి





త్రినెట్ న్యూస్, అక్టోబర్ 4:

మార్కాపురం జిల్లా అర్ధవీడు మండలం పాపినేనిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలలో వైసిపి సాను భూతిపరులు విద్యా కమిటీ చైర్మన్ గా, ఉప చైర్మన్ గా నాలుగు పాఠశాలల్లో ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ సభ్యులందరినీ వైసీపీ నాయకులు ఏపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఎర్రగొండపాలెం పరిశీలకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. ఇదే స్ఫూర్తితో,ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా నాయకులు,కార్యకర్తలు కలిసి పనిచేసి విజయం సాధించాలని ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. అలంకరించిన పదవులకు న్యాయం చేసేలాగా పనిచేయాలని ప్రవీణ్ కుమార్ రెడ్డి వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు మండ్ల వెంకటరమణ, భూపని బాల వెంకటేశ్వర్లు,షేక్ బీబీ, ఇగ్రిపోతూ రాజేష్ వైస్ చైర్మన్లు నారబోయిన అంజమ్మ, మండ్ల రమాదేవి,మండ్ల మేఘన,గుంత ఇవాంజలి మరియు కమిటీ సభ్యులు స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీ సీఎం సాధ్యమేనా?




త్రినెట్ న్యూస్, అక్టోబర్ 4:

తెలంగాణలో బీసీల జనాభా సగానికి పైగా ఉందని కుల సర్వే చెబుతోంది. రాష్ట్ర జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు రాజకీయ అధికారంలో, ముఖ్యంగా అత్యున్నత పదవిలో, అంతే స్థాయి ప్రాతినిధ్యం ఎందుకు కనిపించడం లేదు? ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అడగాల్సిన అసలు ప్రశ్న.జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలు ముఖ్యమంత్రి పదవికి ఎందుకు ఇంకా దూరంగా ఉన్నారు? సమస్య బీసీల సంఖ్యలో లేదు. ఎన్నికల్లో ఓటర్లుగా వారి బలం కూడా తక్కువ కాదు. నాయకులు లేరన్నది కూడా నిజం కాదు. తెలంగాణ రాజకీయాల్లో బీసీ నాయకులు చాలామంది ఉన్నారు. అయితే సంఖ్యాబలం ఎందుకు అధికార బలంగా మారడం లేదు? ఎందుకంటే జనాభా సంఖ్య ఒక్కటే రాజకీయ అధికారాన్ని నిర్ణయించదు.

ఆ సంఖ్య ఓటుగా మారాలి. ఓటు ఒక రాజకీయ ఆకాంక్షగా మారాలి. ఆ ఆకాంక్ష ఒక నాయకత్వాన్ని బలపరచాలి. ఆ నాయకత్వం పార్టీ అధిష్ఠానాన్ని నిర్ణయం తీసుకునే స్థాయికి తీసుకెళ్లాలి. ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది. బీసీ అంటే ఒకే రాజకీయ వర్గం కాదు. బీసీ అనేది ఒకే కులం కాదు. మున్నూరు కాపు, గౌడ, యాదవ, ముదిరాజ్, పద్మశాలి, కురుమ, రజక, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, గంగపుత్ర తదితర అనేక కులాలు, ఉపకులాల సమాహారం. వీళ్లందరికీ సామాజికంగా కొన్ని ఉమ్మడి సమస్యలు ఉండవచ్చు. కానీ రాజకీయ ప్రాధాన్యతలు, నాయకత్వాలు, స్థానిక సమీకరణాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. అందుకే "బీసీ సీఎం కావాలి" అనడం సులభం. "ఎవరు ఆ బీసీ సీఎం?" అనేది కష్టం. ఇంకా కష్టమైన ప్రశ్న "ఒక కులానికి చెందిన బీసీ నాయకుడిని మిగతా బీసీ కులాలు తమ నాయకుడిగా అంగీకరిస్తాయా?" ఇదే బీసీ రాజకీయాల ముందున్న అతిపెద్ద పరీక్ష. కుల సర్వే కొత్త ప్రశ్నను ముందుకు తెచ్చింది. ఇంతకాలం బీసీల జనాభా గురించి అంచనాలు, రాజకీయ వాదనలు ఉండేవి. ఇప్పుడు కుల సర్వే ఆ సంఖ్యను అధికారిక రాజకీయ చర్చలోకి తీసుకొచ్చింది. దాంతో సహజంగానే మరో ప్రశ్న వచ్చింది. జనాభాలో ఇంత వాటా ఉంటే అధికారంలో వాటా ఎంత? ఆ తర్వాత ఇంకో ప్రశ్న తప్పదు. అధికారంలో వాటా ఉంటే, ముఖ్యమంత్రి పదవిలో వాటా ఎందుకు ఉండకూడదు? అందుకే బీసీ సీఎం చర్చ కేవలం ఒక కులానికి చెందిన నాయకుడిని ముఖ్యమంత్రి చేయాలన్న డిమాండ్ కాదు.

ఇది తెలంగాణ రాజకీయ వ్యవస్థలో ప్రాతినిధ్యం, అధికార పంపిణీ, సామాజిక న్యాయం గురించి జరుగుతున్న పెద్ద చర్చ. రిజర్వేషన్ వేరు, అధికారం వేరు. ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా చూడాలి. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఒక విషయం. బీసీలకు ఎక్కువ టికెట్లు ఇవ్వడం మరో విషయం.

బీసీలను మంత్రులుగా చేయడం మరో విషయం. బీసీని ముఖ్యమంత్రిగా చేయడం మాత్రం పూర్తిగా వేరే విషయం. ఎందుకంటే ముఖ్యమంత్రి పదవి ఒక పార్టీ మొత్తం అధికార నిర్మాణానికి కేంద్రం. అక్కడ కుల సమీకరణంతో పాటు నాయకుడి వ్యక్తిగత ప్రజాదరణ, ఎమ్మెల్యేలపై పట్టు, పార్టీ సంస్థపై ప్రభావం, ఎన్నికల్లో గెలిపించే సామర్థ్యం, ఆర్థిక వనరులు, ప్రాంతీయ సమీకరణాలు, అధిష్ఠానంతో సంబంధాలుఇవన్నీ పనిచేస్తాయి. అందుకే బీసీ జనాభా ఎక్కువగా ఉన్నంత మాత్రాన బీసీ సీఎం వస్తారని అనుకోవడం కొంచెం అమాయకత్వమే అవుతుంది.

**మూడు ప్రధాన పార్టీలకూ పరీక్షే**

కాంగ్రెస్‌కు బీసీలను విస్మరించే అవకాశమే లేదు. బీసీ రిజర్వేషన్లు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను ఆ పార్టీ ముందుకు తీసుకెళ్తోంది. బీజేపీకి కూడా బీసీ రాజకీయాల్లో ఒక అవకాశం ఉంది. జాతీయ స్థాయిలో బీసీ నాయకత్వాన్ని ప్రొజెక్ట్ చేసిన రాజకీయ నేపథ్యం దానికి ఉంది. బీఆర్ఎస్‌కు పరిస్థితి మరింత సున్నితమైనది. తెలంగాణలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న పార్టీగా ఇప్పుడు అది బీసీ అంశాన్ని ఎలా ఎదుర్కొంటుంది అన్నది కీలకం అవుతుంది. కానీ మూడు పార్టీలకూ ఒకే ప్రశ్న. బీసీల ఓట్లు కావాలా? లేక బీసీ నాయకత్వం కూడా కావాలా ?, ఓట్లు కావాలని చెప్పడం చాలా సులభం. అధికారాన్ని పంచుకోవడం అంత సులభం కాదు. బీసీ సమాజం కూడా తనను తాను ప్రశ్నించుకోవాలి. బీసీ సీఎం రావాలంటే రాజకీయ పార్టీలు మాత్రమే మారితే సరిపోదు.

బీసీ సమాజం కూడా తన రాజకీయ వ్యూహాన్ని మార్చుకోవాలి. కుల సంఘాలు బలంగా ఉండటం ఒకటి. సమగ్ర రాజకీయ ఐక్యత ఉండటం మరోటి. ప్రతి కులానికి తన నాయకుడు ఉండటం సహజమే. కానీ ప్రతి కులం తన నాయకుడినే రాష్ట్రవ్యాప్త బీసీ నాయకుడిగా భావిస్తే సమగ్ర బీసీ రాజకీయ శక్తి ఎలా తయారవుతుంది? బీసీ సీఎం కోసం మొదటి పోరాటం గాంధీభవన్‌లోనో, తెలంగాణ భవన్‌లోనో, బీజేపీ కార్యాలయంలోనో మొదలుకాదు. బీసీ సమాజం రాజకీయ ఐక్యతలో మొదలవ్వాలి. డబ్బు, సంస్థ, నాయకత్వం కూడా కావాలి. రాజకీయాల్లో జనాభా బలం ఒక్కటే సరిపోదు. ఎన్నికల్లో పోటీ చేయడానికి డబ్బు కావాలి. ప్రతి నియోజకవర్గంలో సంస్థ కావాలి. కార్యకర్తల నెట్‌వర్క్ కావాలి. మీడియా, ప్రచారం, ఎన్నికల నిర్వహణ సామర్థ్యం కావాలి. బీసీ సమాజంలో ఇవన్నీ కలిగిన నాయకులు లేరని కాదు. కానీ రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రత్యామ్నాయ అధికార కేంద్రాన్ని నిర్మించగల స్థాయిలో ఉన్న నాయకత్వం ఎంతమేరకు తయారైంది?

**అదే కీలకం**

బీసీ నాయకుడు తన కులానికి మాత్రమే నాయకుడిగా మిగిలిపోతే ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం కష్టం. కుల నాయకుడి నుంచి తెలంగాణ నాయకుడిగా ఎదగాలి. అది జరిగితేనే రాజకీయ సమీకరణం మారుతుంది. అయితే బీసీ సీఎం అసాధ్యమా?, అసలు కాదు. రాజకీయాల్లో అసాధ్యం అన్నది చాలా అరుదైన మాట.ఒక బీసీ నాయకుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణ సంపాదిస్తే, బీసీ ఓటు ఒక సమగ్ర రాజకీయ శక్తిగా మారితే, ఏ పార్టీకి అయినా బీసీలను పక్కన పెట్టడం ప్రమాదకరమే అవుతుంది, అంతే కాదు పార్టీలు తమ ప్రాధాన్యతలు మార్చుకోవాల్సి వస్తుంది. అప్పుడు బీసీ సీఎం పదవి కోసం పార్టీని అడిగే పరిస్థితి ఉండదు. పార్టీనే బీసీ నాయకుడిని వెతుక్కునే పరిస్థితి వస్తుంది. రాజకీయాల్లో పదవులు చాలాసార్లు సిద్ధాంతం వల్ల రావు. అనివార్యత వల్ల వస్తాయి. బీసీ సీఎం కూడా అలాంటి రాజకీయ అనివార్యతగా మారితే ఇక ఎవరూ ఆపలేరు.

–కంభాలపల్లి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్, మొబైల్ : 905 211 6323

# తెలుగు యువత నేత అమరనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు



త్రినెట్ న్యూస్, అక్టోబర్ 4:

రామసముద్రం మండలం అరికిరి పంచాయతీకి చెందిన తెలుగు యువత నాయకులు అమరనాథ్ కి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రెడ్డప్ప, హేమంత్, మంజు, సుబ్రహ్మణ్యం, శీను, వెంకటేష్ తదితరులు పాల్గొని అమరనాథ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ఎల్‌బీసీలో క్లిష్ట దశను దాటాం

## ప్రమాదం జరిగిన ప్రాంతంలోని బలహీనశిలల మండలాన్ని దాటిన తవ్వకాలు

**-ఐదారు నెలల్లో సుమారు 700 మీటర్ల పురోగతి**
**-అదనపు యంత్రాలు, జర్మనీ నుంచి లోకోమోటివ్‌తో పనుల వేగం పెంపు**
**-2028 జూన్ నాటికి నీటి సరఫరా లక్ష్యం.. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం**
**--మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**









హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 4:

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల్లో అత్యంత క్లిష్టమైన భూగర్భ పరిస్థితులను అధిగమించి కీలక ముందడుగు వేశామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో ప్రమాదం జరిగిన ప్రాంతంలోని బలహీన శిలల మండలాన్ని (షియర్ జోన్) జాగ్రత్తగా దాటడంతో పనుల వేగం పెంచేందుకు మార్గం సుగమమైందన్నారు. అదనపు యంత్రాలను రంగంలోకి దించి, తవ్విన రాళ్లు, మట్టిని బయటకు తరలించే వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో వేగంతోపాటు కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కీలక నీటిపారుదల ప్రాజెక్టుల అమలుపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఎస్–ఎల్‌బీసీ సొరంగం పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, అదనపు యంత్రాల వినియోగంపై చర్చించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతంలోని మెట్ట ప్రాంతాలకు 30 టీఎంసీలకు పైగా నీటిని అందించి, ఏళ్ల తరబడి వేధిస్తున్న నీటి కొరతను తీర్చాలన్నదే లక్ష్యమని తెలిపారు. 2028 జూన్ నాటికి నీటిని అందించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించి, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**ఐదారు నెలల్లో 700 మీటర్లు**

గడిచిన ఐదారు నెలల్లో సొరంగం తవ్వకాలు సుమారు 700 మీటర్లు ముందుకు సాగినట్లు ప్రాజెక్టు బృందం మంత్రికి వివరించింది. అవుట్‌లెట్ వైపు సుమారు 450 మీటర్లు, ఇన్‌లెట్ వైపు 250 మీటర్ల మేర పురోగతి నమోదైందని తెలిపింది. తీవ్రమైన భూగర్భ, సాంకేతిక సమస్యలతోపాటు యంత్రాలు, తవ్విన పదార్థాల రవాణాలో ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తూ ఈ పురోగతి సాధించినట్లు పేర్కొంది. మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన సొరంగం పనులు సుమారు 79 శాతం పూర్తయ్యాయని, మరో 9.1 కిలోమీటర్ల మేర తవ్వకాలు మిగిలి ఉన్నాయని వివరించింది. అత్యంత ప్రమాదకరమైన షియర్ జోన్‌ను దాటడం ప్రాజెక్టులో ముఖ్యమైన ముందడుగని ఉత్తమ్ పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసిన అధికారులు, కార్మికుల కృషిని అభినందించారు. ఈ పురోగతిని కొనసాగిస్తూ సొరంగంలో 20 కిలోమీటర్లకు పైగా లోపల పనిచేస్తున్న సిబ్బంది భద్రతను కాపాడేందుకు అధికారులు, గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాగ్రత్తగా సాగిన తవ్వకాలుసొరంగం పనులకు నేతృత్వం వహిస్తున్న భారత సైన్యానికి చెందిన సొరంగ నిర్మాణ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఇన్‌లెట్ వద్ద ఎదురైన పరిస్థితులను వివరించారు. బలహీనమైన నేల, రాళ్లు ఒక్కసారిగా విరిగిపడే రాక్ బర్స్ట్ వంటి ప్రమాదకర పరిస్థితుల కారణంగా మరో ప్రమాదం జరగకుండా తొలి నెలల్లో తవ్వకాల వేగాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించినట్లు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) చిక్కుకుపోయిన ప్రాంతాన్ని చుట్టి వెళ్లేలా చేపట్టిన మళ్లింపు తవ్వకాల్లో మరింత బలహీనమైన శిలల మండలం ఎదురైందని వివరించారు. ఈ ప్రాంతాన్ని సురక్షితంగా దాటేందుకు 140 మిల్లీమీటర్ల సీమ్‌లెస్ పైపులతో తవ్వకాలు జరిగే భాగానికి ముందుగా గొడుగు మాదిరి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బలమైన రిబ్‌లను అమర్చడం, దశలవారీగా తవ్వడం, ముందున్న శిలల పరిస్థితిని తెలుసుకునేందుకు పరీక్షా డ్రిల్లింగ్ చేయడం, అదనపు రక్షణ ఏర్పాట్లతో ప్రమాదాలను నియంత్రిస్తూ ముందుకు సాగినట్లు చెప్పారు. ప్రస్తుతం శిలల పరిస్థితి మెరుగుపడుతుండటంతో సాధారణంగా పనులు సాగించే అవకాశం ఏర్పడుతోందని తెలిపారు.

**యంత్రాలతో వేగం పెంపు**

ప్రస్తుతం రెండు వైపులా కలిపి రోజుకు సుమారు ఎనిమిది మీటర్ల మేర పురోగతి నమోదవుతోందని ప్రాజెక్టు బృందం తెలిపింది. నిరంతరంగా సాధిస్తున్న పురోగతి రోజుకు ఏడు నుంచి ఏడున్నర మీటర్లుగా ఉందని, ఒకట్రెండు రోజుల్లో పది మీటర్లకు కూడా చేరిందని వివరించింది. అవుట్‌లెట్ వద్ద మూడు డ్రిల్లింగ్ భుజాలున్న బూమర్ యంత్రం ఇప్పటికే పనిచేస్తోందని, అక్కడ పనులు అవసరమైన వేగానికి చేరువలో ఉన్నాయని తెలిపింది. ఇన్‌లెట్ వద్ద కూడా ఇదే తరహా మరో యంత్రం అక్టోబరులో అందుబాటులోకి రానుందని పేర్కొంది. విద్యుత్‌తో నడిచే లోడర్లు, అధునాతన ఎక్స్‌కవేటర్లను కూడా పనుల్లో వినియోగిస్తున్నట్లు వివరించింది. జర్మనీ నుంచి తెప్పిస్తున్న రైలు ఇంజిన్ (లోకోమోటివ్) అక్టోబర్ నెలాఖరుకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని వినియోగంతో తవ్విన రాళ్లు, మట్టిని వేగంగా బయటకు తరలించవచ్చని, తద్వారా ఒక్కో దఫా పనికి పట్టే సమయం తగ్గుతుందని వివరించారు. సొరంగంలో 21 కిలోమీటర్ల వరకు దూరం నుంచి తవ్విన పదార్థాలను తరలించాల్సి రావడం ప్రధాన అవరోధంగా ఉందన్నారు.

తరలింపు ఆలస్యమైతే రాళ్లు, మట్టి లోపల పేరుకుపోయి, వాటిని తొలగించే వరకు తవ్వకాలు నిలిపివేయాల్సి వస్తోందని తెలిపారు. గతంలో ఒక్క దఫా పని చక్రం పూర్తయ్యేందుకు సుమారు 48 గంటలు పట్టేదని, ప్రస్తుతం దానిని 20 నుంచి 24 గంటలకు తగ్గించినట్లు ప్రాజెక్టు బృందం వివరించింది. అదనపు యంత్రాలు, వేగవంతమైన తరలింపు వ్యవస్థతో ఈ సమయాన్ని పది గంటలకు తగ్గించగలమని అంచనా వేసింది. అక్టోబర్ చివరి లేదా నవంబర్ ప్రారంభం నుంచి పనుల వేగం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అవసరమైన యంత్రాలను సకాలంలో సమకూర్చి, తవ్వకాల ప్రతి దశలో సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు.

**2028 మే--జూన్‌లో ప్రధాన సొరంగం అనుసంధానం లక్ష్యం**

టన్నెల్--1లో రెండు వైపుల నుంచి సాగుతున్న తవ్వకాలు 2028 మే--జూన్ నాటికి కలిసే దశకు చేరుకుంటాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. తవ్వకాలతోపాటే సొరంగం లోపలి గోడలను బలపరిచే స్ప్రే లైనింగ్ పనులు చేపడుతున్నారని, దీంతో సొరంగం అనుసంధానం పూర్తయ్యేలోపే లైనింగ్‌లో అధిక భాగాన్ని పూర్తి చేసే అవకాశం ఉందని సమీక్షలో వివరించారు. ప్రధాన సొరంగంతోపాటు టన్నెల్--2, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఇతర అనుబంధ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. వీటిలో ఏ పని అసంపూర్తిగా ఉన్నా నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. సుమారు 7.1 కిలోమీటర్ల పొడవున్న టన్నెల్--2లో సుదీర్ఘ విరామం తర్వాత లైనింగ్ పనులు తిరిగి ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో ఎంపీలు కె. రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, కె. జైవీర్‌రెడ్డి, వేముల వీరేశం, అనిల్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్; నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్; ఇంజినీర్ ఇన్ చీఫ్ ఓ.వి. రమేష్‌బాబు, సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులకు విందు ఇచ్చిన కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

## జమ్మూ వైద్య కళాశాల విద్యార్థులతో ఢిల్లీలో ఆత్మీయ సమ్మేళనం

**-వైద్య ఆచార్యుడిగా పనిచేసిన రోజులను గుర్తుచేసుకున్న కేంద్రమంత్రి**
**-ప్రముఖ ఆసుపత్రుల్లో ఉన్నత స్థానాల్లో సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులు**



న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (త్రినెట్ న్యూస్):

కేంద్ర శాస్త్ర, సాంకేతికత, భూవిజ్ఞాన శాఖల సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), పీఎంవో, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ఢిల్లీలో నివసిస్తున్న జమ్మూకు చెందిన వైద్య కళాశాల పూర్వ విద్యార్థులకు ఆదివారం విందు ఇచ్చారు.

న్యూఢిల్లీలోని తన నివాసంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నవారిలో అత్యధికులు జమ్మూ ప్రభుత్వ వైద్య కళాశాల పూర్వ విద్యార్థులే. జితేంద్రసింగ్ మెడిసిన్, మధుమేహ వైద్య ఆచార్యుడిగా పనిచేసిన సమయంలో వీరిలో పలువురు ఆయన వద్ద విద్యనభ్యసించారు.

ప్రస్తుతం ఈ పూర్వ విద్యార్థులు ఢిల్లీ--ఎన్సీఆర్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రముఖ ఆసుపత్రులు, వైద్య విద్యాసంస్థల్లో సీనియర్ వైద్యులు, అధ్యాపకులు, పరిపాలనా అధికారులుగా సేవలందిస్తున్నారు.

పూర్తిస్థాయిలో ప్రజా జీవితంలోకి ప్రవేశించడానికి ముందు జమ్మూ ప్రభుత్వ వైద్య కళాశాలతో తనకున్న అనుబంధాన్ని జితేంద్రసింగ్ గుర్తుచేసుకున్నారు. తన పూర్వ విద్యార్థులు వృత్తి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పూర్వ విద్యార్థులు తమ వృత్తిపరమైన ప్రయాణాలను వివరించడంతోపాటు కళాశాల తరగతి గది జ్ఞాపకాలను గురువుతో పంచుకున్నారు.

**విభిన్న వైద్య విభాగాల నిపుణులు**

ఈ సమ్మేళనంలో జనరల్ మెడిసిన్, న్యూరాలజీ, పల్మనరీ మెడిసిన్, ఆంకాలజీ, సైకియాట్రీ, ఫార్మకాలజీ, పీడియాట్రిక్స్, గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ, రేడియాలజీ, ఆఫ్తాల్మాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, ఆసుపత్రి పరిపాలన తదితర విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు.

లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ యాసిర్ ఇస్లాం, నోయిడాకు చెందిన డాక్టర్ సుంబుల్ ఎరుమ్, ఆర్ఎంఎల్ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ సుజాత థాపా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మ లహోల్, లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అఖిల్, మ్యాక్స్ ఆసుపత్రి ఆంకాలజిస్ట్ డాక్టర్ అతుల్, జీఐఎంఎస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏక్తా అరోరా పాల్గొన్నారు.

అలాగే డాక్టర్ సంజయ్ ఫోతేదార్, డాక్టర్ శిఖా మహాజన్, డాక్టర్ హీనా కుద్యార్, డాక్టర్ హిమానీ కుద్యార్, డాక్టర్ అశ్వనీ, ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ గగన్, డాక్టర్ నవీ గుప్తా, డాక్టర్ శివానీ దేశ్వాల్, డాక్టర్ ఆశిష్ మహాజన్, డాక్టర్ రింకీ ఆనంద్ గుప్తా, డాక్టర్ అభిషేక్ చంద్ర గుప్తా, డాక్టర్ అంకుష్ శర్మ, డాక్టర్ ఎస్.పి. బయోత్రా, డాక్టర్ నమితా కౌల్ తదితరులు హాజరయ్యారు.

**విద్యార్థుల విజయమే గురువుకు సంతృప్తి**

తన వద్ద చదువుకున్న విద్యార్థులు జీవితంలో పురోగతి సాధించి, ఉన్నత పదవులకు చేరుకొని, సమాజానికి అర్థవంతమైన సేవలందించడం ఒక గురువుకు లభించే గొప్ప సంతృప్తుల్లో ఒకటని జితేంద్రసింగ్ పేర్కొన్నారు. తన పూర్వ విద్యార్థుల విజయాలు, వైద్య రంగానికి వారు అందిస్తున్న సేవలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువుతో కళాశాల రోజుల జ్ఞాపకాలను పంచుకున్నారు. తమ వైద్య విద్యకు బలమైన పునాది వేసి, వృత్తి జీవితానికి మార్గదర్శనం చేసిన జితేంద్రసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనంగా సాగిన ఈ విందు కార్యక్రమం వారి విద్యార్థి జీవితం, వృత్తిపరమైన విజయాలను గుర్తుచేసే వేదికగా నిలిచింది.

# ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తుదిశ్వాస విడిచారు



ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారు కొద్ది నిమిషాల క్రితం చెన్నైలో కావేరి హాస్పిటల్లో వయోభారంతో తుదిశ్వాస విడిచారుచివరిగా ఆయన నాగ్ అశ్విన్ నిర్మాణంలో సింగ్ గీతం అనే సినిమాకి దర్శకత్వం వహించారు

94 ఏళ్ళ వయసులో కూడా దర్శకత్వం వహించి విమర్శకుల ప్రశంసల సైతం అందుకున్నారు

## సింగీతం శ్రీనివాసరావు గారు కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతి....మా అధ్యక్షుడు మంచు విష్ణు

సింగీతం శ్రీనివాసరావు గారు కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతి....మా అధ్యక్షుడు మంచు విష్ణు

ఈ నష్టం నాకు చాలా వ్యక్తిగతంగా అనిపిస్తోంది.

నేను ఎదుగుతున్న రోజుల్లో సింగీతం శ్రీనివాసరావు గారు నాకు ఇష్టమైన దర్శకులలో ఒకరు.

ఆయన సినిమాల వెనుక ఉన్న కళాత్మకతను నేను పూర్తిగా అర్థం చేసుకోకముందే, వాటిని ఎంతో ఆశ్చర్యంతో చూసేవాడిని.

నేను పెద్దయ్యాక, సినిమా రంగంలో భాగమైన కొద్దీ, ఆయనపై నా అభిమానం మరింత బలపడింది.

ఆయన సినిమాను నిజంగా ప్రేమించిన వ్యక్తి.

తన ఊహలలో నిర్భయంగా ఉంటూ, నిరంతరం ప్రయోగాలు చేస్తూ, ఏ ఒక్క జానర్‌కు గానీ, ఫార్ములాకు గానీ తనను తాను పరిమితం చేసుకోలేదు.

ఆయన తీసిన ప్రతి సినిమా మనకు ఏదో ఒకటి నేర్పుతుంది. ప్రతి సినిమా ఒక పాఠ్యపుస్తకం లాంటిది.

నాకు, సినిమాల మాయాజాలంతో నన్ను ప్రేమలో పడేలా చేసిన దర్శకులలో ఆయన ఎప్పటికీ ఒకరిగా నిలిచిపోతారు.

మనం ఒక నిజమైన దిగ్గజాన్ని కోల్పోయాము, కానీ ఆయన సినిమా చిరకాలం నిలిచి, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది.

# ఘనంగా సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం

## శ్రీ రామచంద్ర స్వామి వాకళ్యాణ మహోత్సవం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**

మేళ తాళాలు, వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల కోలాహలం, ఆధ్యాత్మిక శోభ నడుమ భద్రాచలం శ్రీ సీతారా మచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం... భాగ్యనగరంలో కన్నుల పండుగగా జరిగింది. హరి హర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మారగాని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతి ప్రధాన వేదికపై జరిగిన ఈ మహోత్సవంలో భద్రాచలం అర్చక బృందం సన్నాయి వాయిద్యాలతో భారీగా వచ్చిన భక్తుల కోలాహలంలో స్వామి వారి ఉత్సవ మూర్తులు, భద్రాచలం దేవస్థానం అర్చక బృందం, ప్రధానార్చకులు, స్థానాచార్యుల వ్యాఖ్యానంతో కూడిన వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య కళ్యాణ మహోత్సవానికి విజిలెన్స్ కమీషనర్ ఎంజీ గోపాల్, విశ్రాంత డీజీ కేఆర్ నందన్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, సాహిత్య అకాడమీ సెక్రటరీ డా. నామోజు బాలచారి, భద్రాచలం ఈవో దామోదర్ రావు పాటు.. పలువురు అధికారులు, అనధికార ప్రముఖులు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంజీ గోపాల్ మాట్లాడుతూ, భద్రాచలం సీతారామచంద్ర స్వయంగా రవీంద్రభారతిలో కొలువుదిరినట్లు ఉందని పేర్కొన్నారు. మారగాని శ్రీనివాసరావు అరుదైన కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో

## తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నిక



**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ 4:**

అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి స్వాములు, గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు .

ఈ సందర్భంగా ప్రతి జిల్లా నుంచి ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గ కమిటీలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ట్రస్ట్ అభివృద్ధికి, అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాల విస్తరణకు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా శబరిమలలో కొనసాగుతున్న మహా అన్నదాన కార్యక్రమం గురించి సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అయ్యప్ప భక్తులకు నిరంతర సేవ అందించేలా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని సేవా, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు.

నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బొబ్బర్ల సురేష్ స్వామి, ప్రధాన కార్యదర్శి గుత్త చంద్రశేఖర్ గురుస్వామి, కోశాధికారి పృథ్వి స్వామి ఉపాధ్యక్షులు బుర్ల శ్రీనివాస్, ఆకుల వెంకటేష్, కంచోజు సత్యనారాయణ మంత నరేంద్ర చారి, సహాయ కార్యదర్శులు అమరేంద్ర చారి, వెల్ది నాగరాజు, ప్రాంతీయ కార్యదర్శులు:నరసింహారావు, పల్లె నిఖిల్, నాల్ల నరసింహారావు, మణిపుత్ర మహేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గురు స్వాములు డా. బ్యాళ్ళ ఈశ్వర్, రుద్ర కోటేశ్వరరావు గురుస్వామి సిద్దు గురుస్వామి ట్రస్ట్ మెంబర్స్ పాల్గొన్నారు .

# త్వరలోనే తీపి కబురు

## పోడు భూముల సమస్యను పరిష్కరిస్తా-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశంలో మంత్రి పొంగులేటి పాల్గొని, ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, బృందాలుగా గ్రామ, మండల స్థాయిలో విస్తృతంగా పనిచేయాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ప్రజాపాలనలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా ముందుకు సాగుతున్నాం అని అన్నారు. దశాబ్దాలుగా ఉన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపిస్తూ రాష్ట్రంలోని రైతులకు, సామాన్యులకు భూసమస్యల నుంచి ఊరట కలిగిస్తున్నది ప్రజా ప్రభుత్వం అని మంత్రి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తరతరాలుగా పోడు చేసుకుంటూ, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారి భూసమస్యల పరిష్కారంపై, అటవీ భూములకు సంబంధించి కొన్ని అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున, కేంద్రంతో సంప్రదించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రభుత్వం దానిపై ఆలోచన చేసి కార్యరూపం దాల్చేలా త్వరలోనే తీపి కబురు ప్రకటిస్తాం అని మంత్రి స్పష్టం చేశారు.

# "చకోర -- Lunar Love Bird" సినిమా టీమ్ అందరిలో నిజాయితీ కనిపిస్తోంది, ఈ సినిమా సూపర్ సక్సెస్ కావాలి – ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్టార్ డైరెక్టర్ శివ నిర్వాణ

**ఈ నెల 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ**




High Joy Commercials బ్యానర్ పై డా. చింతాడ హేమారావు నిర్మాతగా, VIP -- Vintage Iconic Pictures నిర్మాణ సారథ్యంలో మంగా శ్రీనివాస్ రచన– దర్శకత్వంలో రూపొందిన మాస్ పోయెట్రీ మ్యూజికల్ లవ్ స్టోరీ "చకోర -- Lunar Love Bird'. శ్రవణ్, మలైకా టి. వాసుపల్ ను సరికొత్త ప్రేమ జంటగా పరిచయం చేస్తూ తెరకెక్కిన ఈ ప్రేమ కథ చిత్రం శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా ఈ నెల 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను స్టార్ డైరెక్టర్ శివ నిర్వాణ అతిథిగా విశాఖలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

డీవోపీ రుప్ప గోపీకృష్ణ మాట్లాడుతూ – ఈ సినిమాను ఒక ఛాలెంజ్ గా తీసుకుని చేశాం. జస్ట్ 45 డేస్ లో మొత్తం షూటింగ్ కంప్లీట్ చేశాం. సినిమా ఔట్ పుట్ చాలా బాగా వచ్చింది. మీ అందరినీ మూవీ ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాను. అన్నారు.

హీరోయిన్ అనుష్క లూహార్ మాట్లాడుతూ – నేను హిందీలో సినిమాలు, వెబ్ సిరీస్ లు చేశాను. టాలీవుడ్ లో నటించాలనేది నా డ్రీమ్. ఈ చిత్రంతో ఆ కల నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉంది. నటిగా నాకు ఈ మూవీ ఒక మంచి అవకాశంగా భావిస్తున్నా. మేమంతా చాలా ఎఫర్ట్స్ పెట్టి చేసిన ఈ సినిమాను మీ అందరూ ఇష్టపడతారు. అన్నారు.

హీరోయిన్ మలైకా టి.వాసుపల్ మాట్లాడుతూ – నేను కన్నడలో నాలుగు సినిమాల్లో హీరోయిన్ గా నటించాను. సీరియల్స్ కూడా చేశాను. ఈ సినిమాతో తెలుగులో హీరోయిన్ గా అడుగుపెట్టడం సంతోషంగా ఉంది. మాలాంటి కొత్త టీమ్ ను ఎంకరేజ్ చేసేందుకు వచ్చిన శివ నిర్వాణ గారికి థ్యాంక్స్. మీరు ఇచ్చే సపోర్ట్ మా కొత్త వాళ్లకు ఎంతో ఎనర్జీ ఇస్తుంది. "చకోర -- ాబఋతీ ాశీజవ దీఱతీ" ఒక క్యూట్ రొమాంటిక్ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ. ఈ చిత్రాన్ని అందంగా రూపొందించేందుకు మా ప్రొడ్యూసర్, డైరెక్టర్, మా టీమ్ ఎంతో ఎఫర్ట్స్ పెట్టారు. మా సినిమా మీకు తప్పకుండా నచ్చుతుంది. అన్నారు.

యాక్టర్ సుమన్ మాట్లాడుతూ – ఈ చిత్రంలో నేను హీరో ఫ్రెండ్ క్యారెక్టర్ లో నటించాను. ఈ అవకాశం కల్పించిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్ గారికి థ్యాంక్స్. ఈ సినిమా మా టీమ్ కు మంచి గుర్తింపు తీసుకొస్తుందని నమ్ముతున్నాను. ఈ నెల 9న థియేటర్స్ లో మా "చకోర -- ాబఋతీ ాశీజవ దీఱతీ" సినిమా చూడండి. అన్నారు.

ప్రొడ్యూసర్ డా. చింతాడ హేమారావు మాట్లాడుతూ – ఈరోజు మా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అతిథిగా వచ్చిన స్టార్ డైరెక్టర్ శివ నిర్వాణ గారికి థ్యాంక్స్. "చకోర -- ాబఋతీ ాశీజవ దీఱతీ" మూవీ మా టీమ్ అందరి కల. సినిమా అద్భుతంగా వచ్చింది. ఇదొక భిన్నమైన ప్రేమ కథ. ఈ సినిమా చూసి మీరు అందించే ప్రశంసలు, కొట్టే చప్పట్లే మాకు కోట్లాది రూపాయల ఆస్తిగా భావిస్తాం. జీవితంలో చకోర పక్షిని ఆదర్శంగా తీసుకోండి. మీరు అనుకున్నవి పట్టుదలగా సాధించండి. ఈ నెల 9న రిలీజ్ అవుతున్న మా చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో శ్రవణ్ మాట్లాడుతూ – హీరో కావాలనే నా కలను ప్రోత్సహించిన మా పేరెంట్స్ కు, ఈ చిత్రంలో అవకాశం కల్పించిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్ గారికి థ్యాంక్స్. శివ నిర్వాణ గారి సినిమాలకు నేను పెద్ద అభిమానిని. ఆయన మా ఈవెంట్ కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది. "చకోర -- Lunar Love Bird' సినిమాలో స్నేహితుల మధ్య బంధాన్ని, తల్లి కొడుకు మధ్య బంధాన్ని, ప్రేమ జంటలోని అనుబంధాన్ని చూస్తారు. ట్రైలర్ లో మీరు చూసినదానికంటే సినిమాలో ఇంకా ఎన్నో సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. 9వ తేదీన థియేటర్స్ కు రండి ట్రైలర్ లో మీకు చూపించకుండా దాచిన ట్విస్ట్ మా మూవీలో చూసి ఎంజాయ్ చేయండి. అన్నారు.డైరెక్టర్ మంగా శ్రీనివాస్ మాట్లాడుతూ – "చకోర -- ాబఋతీ ాశీజవ దీఱతీ" ఇదొక అమ్మ చెప్పిన ప్రేమ కథ. ఒక అబ్బాయి ప్రేమ కథ. ఒక అందమైన ప్రేమ కథ. చకోర ఒక విశిష్టమైన పక్షి. దాహం వేస్తే ఎక్కడ పడితే అక్కడ నీళ్లు తాగకుండా వర్షపు నీళ్లతోనే దాహం తీర్చుకుంటుంది. మనం కూడా జీవితంలో స్వచ్ఛమైన ప్రేమ కోసమే వేచి చూడాలనేది మా సినిమాలో చెబుతున్నాం. చకోర పక్షికి జాబిల్లిని చేరాలని కోరిక. దాన్ని చేరేందుకు అలుపెరుగకుండా ప్రయత్నిస్తుంటుంది. ఆ ప్రయత్నంలో మరణిస్తుంది గానీ ప్రయత్నం ఆపదు. మనం కూడా చకోర పక్షిలా మన లక్ష్యాన్ని చేరుకునేందుకు అవిశ్రాంతంగా ప్రయత్నించాలి. ఇదే చకోర పక్షి మనకు నేర్పించే పాఠం. మా సినిమాకు ప్రివ్యూస్ వేశాం. చూసిన వాళ్లు జెన్ జీ ప్రేమ కథ అని, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని చెబుతున్నారు. మరికొందరు క్లాసికల్ కమర్షియల్ సినిమా అంటున్నారు. మా సినిమా చూసిన ప్రతి ఒక్కరూ బ్యూటిఫుల్ ఫస్టాఫ్, వండర్ ఫుల్ సెకండాఫ్ అంటున్నారు. థియేటర్స్ లో ఈ నెల 9న ప్రేక్షకులు అందించే విజయం కోసం ఎదురుచూస్తున్నాం. అన్నారు.

అతిథిగా వచ్చిన డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ – వైజాగ్ కు వచ్చిన ప్రతిసారీ మన ఊరి అబ్బాయి అంటూ మీరు చూపించే ప్రేమ నాకెప్పుడూ ప్రత్యేకమే. అయితే నా సినిమాల్లో ఏ ఫంక్షన్ ఇక్కడ జరగలేదు. ఇరుముడి సక్సెస్ తర్వాత ఈ రోజు "చకోర -- ాబఋతీ ాశీజవ దీఱతీ" ఈవెంట్ ద్వారా మిమ్మల్ని కలుసుకోవడం సంతోషంగా ఉంది. చొక్కాకుల వెంకట్రావు గారు మాకు బంధువు. ఆయన తన స్నేహితుడు ప్రొడ్యూసర్ హేమారావు కోసం నన్ను ఈవెంట్ కు పిలిచారు. ఈ టీమ్ లోని ప్రతి ఒక్కరిలో నిజాయితీగా పనిచేశాం అనే ఫీల్ కనిపిస్తోంది. మన వైజాగ్ నుంచి పూరి గారు పరశు రామ్, నేను ఇలా చాలా మంది దర్శకులం అయ్యాం. ఇప్పుడు మంగా శ్రీనివాస్ దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. మీలో ఉన్న టాలెంట్ ను గుర్తించండి మీరు కూడా మరో పూరి, శివ నిర్వాణ కాగలరు. ఈ మూవీలో వర్క్ చేసిన యాక్టర్స్ అంతా ప్రామిసింగ్ గా ఉన్నారు. మ్యూజిక్, డీవోపీ..ఇలా టెక్నీషియన్స్ అందరూ మంచి ఔట్ పుట్ ఇచ్చారు. "చకోర -- ాబఋతీ ాశీజవ దీఱతీ" సినిమాకు సూపర్ సక్సెస్ రావాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటీనటులు – శ్రవణ్, మలైకా టి వాసుపల్, అనుష్క లూహార్, యామిని, ఎల్ బి శ్రీరామ్, సుమన్, బ్రహ్మాజీ, ఇంద్రజ, మణి చందన, నెల్లూరు సుదర్శన్, ప్రభావతి, మాధవి ప్రసాద్, జనార్దన్, ఆకెళ్ళ గోపాల కృష్ణ, వంగపండు,వంశీ, సుమంత్, భాను, సూర్య మాకిరెడ్డి, తదితరులు

టెక్నీషియన్స్

-------------

లొకేషన్స్ & ప్రమోషనల్ ఆఫీసర్ : సనపల చిన్నబాబు

క్యాషియర్ : హరీష్

లైన్ ప్రొడ్యూసర్: కపర్ది

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : లాలం కన్నాజీ

ఎస్ఎఫ్ఎక్స్ : రఘునాథ్ కేమిశెట్టి

వీఎఫ్ఎక్స్ : చందు ఆది

డీటీఎస్ సౌండ్ ఇంజనీర్ : రాధాకృష్ణ

పాటలు : రామ జోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్

యాక్షన్ కొరియోగ్రఫీ – రామ్ కిషన్

పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)

ప్రొడక్షన్ డిజైనర్ – రామ్ చరణ్ తేజ్ లాభాని

డీవోపీ – రుప్ప గోపీకృష్ణ

ఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్

మ్యూజిక్ డైరెక్టర్ – ప్రిన్స్ హెన్రీ

నిర్మాత – డా. చింతాడ హేమారావు

రచన, దర్శకత్వం – మంగా శ్రీనివాస్

# ఏపీలో ప్రతి పేద కుటుంబానికీ పక్కా ఇల్లు

## రూ.3,600 కోట్లతో మూడు లక్షల గృహాల నిర్మాణానికి శ్రీకారం

**దేశంలోనే తొలి 3డీ ప్రింటెడ్ గృహ నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం**

**మరో ఆరు లక్షల ఇళ్ల మంజూరుకు కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ హామీ**

**మోదీ--చంద్రబాబు నాయకత్వంలో ఏపీ నంబర్‌వన్‌గా ఎదుగుతుందని వెల్లడి**



**గుంటూరు, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పేద కుటుంబానికీ పక్కా ఇల్లు అందిస్తామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రకటించారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెంలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ 2.0 కింద మూడు లక్షల ఇళ్ల నిర్మాణానికి ఆయన శ్రీకారం చుట్టారు. రూ.3,600 కోట్ల వ్యయంతో ఈ గృహాలను నిర్మించనున్నారు.

అదేవిధంగా బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెంలో రూ.14 కోట్లతో నిర్మించనున్న 177 గృహాలతో కూడిన దేశంలోని తొలి 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ హౌసింగ్ పైలట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో 360 డిగ్రీల అభివృద్ధి జరుగుతోందని శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

**76 వేలు కాదు.. మూడు లక్షల ఇళ్లు**

ఆంధ్రప్రదేశ్‌కు మొదట 76 వేల ఇళ్లు మాత్రమే కేటాయించాలని తన శాఖ అధికారులు సూచించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. అయితే రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరడంతో ప్రధాని మోదీ ఆశీస్సులతో మూడు లక్షల పక్కా ఇళ్లకు తొలి విడత నిధులు విడుదల చేసినట్లు చెప్పారు.

"మరో ఆరు లక్షల ఇళ్లు కావాలని చంద్రబాబు కోరారు. ముందుగా ఈ మూడు లక్షల ఇళ్లను పూర్తి చేయండి. ఆ వెంటనే మరో మూడు లక్షలు, అనంతరం ఇంకో మూడు లక్షల ఇళ్లను మంజూరు చేస్తాం. ఆంధ్రప్రదేశ్‌లో పక్కా ఇల్లు లేని ఒక్క పేద కుటుంబం కూడా ఉండకూడదు" అని శివరాజ్‌సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

**ఆరు నెలల్లో 3డీ గృహాలు**

బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెంలో చేపడుతున్న 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ప్రాజెక్టు దేశ గృహ నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పునకు నాంది పలుకుతుందని కేంద్ర మంత్రి చెప్పారు. అధునాతన యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించే ఈ ఇళ్లను ఆరు నెలల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సంప్రదాయ నిర్మాణాలతో పోలిస్తే సమయం, ఖర్చు, శ్రమ ఆదా కావడంతోపాటు ఇళ్లు మరింత దృఢంగా ఉంటాయని వివరించారు.

**అమరావతి నుంచి పోలవరం వరకు అభివృద్ధి**

మోదీ దార్శనికత, చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా ఎదుగుతుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందించిందన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ వందశాతం నిధులతో వేగంగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం రాష్ట్ర కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తుందన్నారు.

**రైతులకు ఏటా రూ.20 వేల సాయం**

కేంద్ర ప్రభుత్వం పీఎం--కిసాన్ సమ్మాన్ నిధి కింద అందిస్తున్న రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రూ.14 వేలు జత చేస్తోందని తెలిపారు. దీనివల్ల రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతోందన్నారు. పండ్లు, పూలు, కూరగాయలు, ఔషధ పంటల సాగులో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

రాష్ట్రంలో ఇప్పటికే 23 లక్షల మంది మహిళలు 'లక్షాధికారి దీదీలు'గా ఎదిగారని, ఈ సంఖ్యను 60 లక్షలకు పెంచడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**అక్టోబర్ 15న జాతీయ సరస్ మేళా**

దేశ చరిత్రలో తొలిసారిగా ఢిల్లీ వెలుపల జాతీయ 'సరస్ మేళా'ను అక్టోబర్ 15న ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతిభ, ఉత్పత్తులను ప్రదర్శించే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని తెలిపారు.

**"ఏపీకి కూడా నేను మామనే"**

సభలో శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలుగులో ప్రసంగించి ప్రజలను ఆకట్టుకున్నారు. "తెలుగు భాష తేనె కంటే తీయనిది. జ్ఞానం, విజ్ఞానం, ప్రతిభ, గొప్ప సంప్రదాయాలకు ఆంధ్రప్రదేశ్ నిలయం. మధ్యప్రదేశ్‌కు నేను మామనైతే, ఆంధ్రప్రదేశ్‌కు కూడా మామనే. ప్రజలకు సేవ చేయడమే భగవంతుడిని పూజించడం" అని వ్యాఖ్యానించారు. ఆయన తెలుగు ప్రసంగానికి సభికుల నుంచి హర్షధ్వానాలు వెల్లువెత్తాయి.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, మొదట ప్రతిపాదించిన 75 వేల ఇళ్లకు బదులుగా మూడు లక్షల గృహాలను మంజూరు చేసిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మూడు లక్షల ఇళ్ల మంజూరు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అందించిన గొప్ప బహుమతిగా అభివర్ణించారు.

కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, కందుల దుర్గేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ప్రజాప్రతినిధులు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తక్షణమే కరువు మండలాలు ప్రకటించాలి: టీఆర్ఎస్ చీఫ్ కవిత డిమాండ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04 :**

రాష్ట్రం కరువుతో అల్లాడుతోందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తక్షణమే కరువు మండలాలను ప్రకటించాలంటూ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు 20 అడుగులు పడిపోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణ యాగం చేసినా.. వర్షాలు పడక పోవడంతో ఆయన చేతులెత్తేశారని వ్యంగ్యంగా అన్నారు. ఆదివారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 గంటలకు మించి విద్యుత్ ఇవ్వడం లేదని రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. విద్యుత్ కోతలు నిరూపించేందుకు సీఎం రేవంత్ స్వగ్రామం కొండారెడ్డిపల్లికి రమ్మన్నా వస్తానంటూ ఆయనకు కవిత సవాల్ విసిరారు. ప్రభుత్వం ఏం చేసైనా




రైతులకు కరెంట్ ఇచ్చి తీరాల్సిందేనని సీఎం రేవంత్‌కి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదుల్లో నిండుగా నీళ్లున్నా రాష్ట్రంలోని ప్రాజెక్టులను వాటితో నింపలేదని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని టీఆర్ఎస్ చీఫ్ కవిత ప్రశ్నించారు

# ఓటమి భయంతోనే ఉపఎన్నికలను అడ్డుకుంటున్నారు: బీజేపీ ఎంపీ డీకే అరుణ



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04:**

ఖైరతాబాద్ శాసనసభ ఉపఎన్నికల్లో ఓటమి ఎదురవుతుందనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక జరగకుండా అడ్డుకునేందుకు పిటిషన్లు వేయిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడాన్ని ఎంపీ డీకే అరుణ తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో పార్టీ ఫిరాయింపులను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక సిగ్గులేకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుంటోందని మండిపడ్డారు. ప్రస్తుతం ఆ ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అద్భుత పాలన అందిస్తున్నామని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు.. మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. పాలనపై నమ్మకముంటే, ఫిరాయింపు ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించి ఉపఎన్నికల్లో పోటీకి నిలబెట్టాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ లోపాయికారీ ఒప్పందంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని తీవ్రంగా అప్పులపాలు చేశాయని, అభివృద్ధిని కుంటుపరిచాయని డీకే అరుణ ఆరోపించారు. గతంలో ఖైరతాబాద్ సీటును బీజేపీ గెలుచుకుందని, రాబోయే రోజుల్లోనూ అక్కడ కమలం జెండానే ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తోందని స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పక తప్పదని డీకే అరుణ హెచ్చరించారు.

# మల్లమ్మకుంట రైతులకు శుభవార్త నష్టపరిహారం పెంచాల్సిందిగా సీఎంని కోరిన సంపత్ కుమార్

**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**

అలంపూర్ నియోజక వర్గంలోని తుమ్మిళ్ళ లిఫ్ట్ కింద నిర్మించబోయే మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ పూర్తి అయ్యి భూ నిర్వాసితులకు ఇవ్వాల్సిన నష్ట పరిహారం విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్. ఏ సంపత్ కుమార్ సుదీర్ఘ చర్చలు జరిపారు. ఇంతకు ముందే ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎకరాకు పదహారు లక్షల యాభై వేలు రూపాయలు కాకుండా ఆ నష్ట పరిహారాన్ని( మరింత

పెంచాలని ముఖ్యమంత్రి సంపత్ కుమార్ కోరారు.

సంపత్ కుమార్ విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిని కోల్పోయే రైతులకు



ఇబ్బంది లేకుండా తగిన నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంలో సంపత్ కుమార్ కీలకంగా వ్యవహరించి అలంపూర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం కొరకు చూపుతున్న శ్రద్ధను సీఎం ప్రశంసించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు.

# కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యం భవిష్యత్ అవసరాల దూరదృష్టితోనే కొత్త రహదారుల నిర్మాణం



**గుజరాత్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**

చింతన్ శివిర్– 2026 కు హాజరయ్యేందుకు గుజరాత్ చేరుకున్న సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్థానిక మీడియాతో మాట్లాడుతూ, దేశంలో రహదారుల అభివృద్ధికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. భవిష్యత్ అవసరాల దూరదృష్టితోనే జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందని చెప్పారు. హామ్ ప్రాజెక్టులు కూడా దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధిలో కీలకంగా మారాయని మంత్రి పేర్కొన్నారు. గడ్కరీ నాయకత్వంలో రహదారుల రంగంలో పర్వతమాల, రోప్‌వేలు వంటి అనేక కొత్త కార్యక్రమాలు ముందుకు వస్తున్నాయని, వాటి ద్వారా దేశంలోని మౌలిక వసతులు మరింత బలోపేతం అవుతున్నాయని తెలిపారు.

మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, రాజకీయాలకు అతీతంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్రాల అభివృద్ధికి సహకరిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశంసించారు. కాంగ్రెస్, బీజేపీ లేదా ప్రాంతీయ పార్టీ ఏ ప్రభుత్వం ఉన్నా అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. తాము కేంద్రాన్ని కోరిన పలు రహదారి ప్రాజెక్టులను కూడా ఆయన సానుకూలంగా పరిశీలించి మంజూరు చేస్తున్నారని మంత్రి తెలిపారు. అందుకే దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధి వేగంగా సాగుతోందని అన్నారు.

దేశంలో భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, చింతన్ శివిర్ ప్రధాన ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కేంద్రం చేపడుతున్న కొత్త విధానాలు, పథకాలను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని తెలిపారు. తెలంగాణ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రహదారి మౌలిక వసతులను అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రానికి అవసరమైన అన్ని కీలక ప్రాజెక్టులను సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.

# బీసీలకు100 కాలేజీ హాస్టళ్లు, 100 గురుకులాలు మంజూరు చేయాలి ప్రభుత్వ భూములను విక్రయించొద్దు

**-ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో విద్యార్థుల ధర్నా**
**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 4:**

బీసీల కోసం అదనంగా 100 కాలేజీ హాస్టళ్లు,100 రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను వేలం వేసి విక్రయించకుండాహాస్టళ్లు,గురుకులాలు పాఠశాలలు , పేదల ఇళ్ల నిర్మాణానికి వినియోగించాలని కోరారు. జాతీయ బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ నిఖిల్ పటేల్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అల్లం యాదయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. ప్రభుత్వ



భూములు ప్రజల ఆస్తులని, వాటిని విక్రయించడం వల్ల భావితరాలకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 325 బీసీ కాలేజీ హాస్టళ్లు, 320 బీసీ గురుకులాలు ఉన్నప్పటికీ చాలా వాటికి సొంత భవనాలు లేవని తెలిపారు. అద్దె భవనాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఏటా అద్దెల కోసం కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయని అన్నారు. అన్ని వసతులతో సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు రూ.8,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని, బీసీ విద్యార్థులకు ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కోర్సులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు నెలకు బాలికలకు రూ.1,000, బాలురకు రూ.800 పాకెట్‌మనీ ఇవ్వాలని, హాస్టళ్లలో అదనంగా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ భూముల విక్రయ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రధాని నరేంద్ర మోదీకి ఫిర్యాదు చేసి, పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో బీసీ నాయకులు రాజేందర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలు దూరంగా ఉండాలి -రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04 :**

యువత మాదకద్రవ్యాలు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన మాదకద్రవ్య రహిత యువతే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కీలకమని ఎంపీ పేర్కొన్నారు.

యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతోపాటు, ఆరోగ్యకరమైన,బాధ్యతాయుతమైనమాదకద్రవ్యరహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో మై భారత్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం "నషా ముక్త్ యువ" వాక్‌థాన్ నిర్వహించింది. ఆదివారం చార్మినార్ వద్ద ప్రారంభమైన ఈ వాక్‌థాన్




ప్రభుత్వ సిటీ కాలేజ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు కె. లక్ష్మణ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం వ్యక్తుల శారీరక, మానసిక ఆరోగ్యంపై మాత్రమే కాకుండా, కుటుంబాలు, సమాజం దేశంపై కూడా విస్తృత ప్రభావాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. మై భారత్ రాష్ట్ర డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూ,

యువత మాదకద్రవ్యాలకు అన్ని రకాల మత్తు పదార్థాల దుర్వినియోగానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ విశాల్, మై భారత్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రాజేష్, ఎన్ఎస్ఎస్ నరసింహ, డైవైఎస్ఓ శ్రీనివాస్, శశాంక్, ఏపీఎస్ యాదగిరి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీనివాస వ్రతం దోకిపర్రు మహాక్షేత్రానికి తరలివచ్చిన వందలాది భక్తులు

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 04:**

దోకిపర్రు మహాక్షేత్రంలోని భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివారం శ్రీనివాస వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి అనుగ్రహం కోసం వందలాది మంది భక్తులు వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణా రెడ్డి, సుధా రెడ్డి పర్యవేక్షణలో, ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ ఆధ్వర్యంలో శ్రీనివాస వ్రతాన్ని నిర్వహించారు. వ్రతానికి హాజరైన భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసి, పూజా కార్యక్రమాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా వారు చూశారు

**శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు**

శ్రీనివాస వ్రతంలో భాగంగా ముందుగా భక్తులు సంకల్పం చేసుకున్నారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన తదితర కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారిని, శ్రీ భూదేవి అమ్మవారిని స్మరిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. వ్రతంలో భాగంగా స్వామివారి అష్టోత్తర శతనామావళి, మంత్రపుష్పం, హారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వ్రతానికి హాజరైన దంపతులు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి నామస్మరణ, వేద మంత్రోచ్చారణలతోఆలయప్రాంగణం మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారికి









ప్రత్యేక నైవేద్యం సమర్పించి, మహాహారతి నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**ప్రసన్న ప్రత్యేక పూజలు**

ఈ సందర్భంగా పామిరెడ్డి ప్రసన్న ప్రత్యేకంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీనివాసుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**భక్తులకు వేద పండితుల ఆశీర్వచనం**

శ్రీనివాస వ్రతంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వేద పండితులు ప్రత్యేకంగా ఆశీర్వచనం అందించారు.

వ్రతంఅనంతరంభక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కుటుంబ సమేతంగా వ్రతంలో పాల్గొన్న భక్తులు స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. శ్రీనివాస వ్రతం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంతో గోవింద నామస్మరణ చేస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వ్రతం విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# పెట్టుబడిదారుల విశ్వాసానికి సుపరిపాలనే అదృశ్య మౌలిక వసతి కంపెనీ సెక్రటరీలు కార్పొరేట్ పాలనకు సంరక్షకులు

**సాంకేతికత నిర్ణయాలను మార్చగలదు.. నిజాయతీ, జవాబుదారీతనం మాత్రం మనుషుల చేతుల్లోనే ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**

పెట్టుబడిదారుల విశ్వాసాన్ని నిరంతరం నిలబెట్టే అదృశ్యమౌలికవసతి సుపరిపాలనేనని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆదివారం నిర్వహించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) 58వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ప్రసంగించారు.

ఐసీఎస్ఐ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఉపరాష్ట్రపతి, పారదర్శకమైన, నైతికమైన, సమ్మిళిత కార్పొరేట్ పాలనను బలోపేతం చేయడంలో సంస్థ దాదాపుఆరుదశాబ్దాలుగా విశేష సేవలందిస్తోందని ప్రశంసించారు. కంపెనీ సెక్రటరీలు కార్పొరేట్ పాలనకు సంరక్షకులని, భారతీయ పరిశ్రమల విశ్వాస వ్యవస్థకు కేంద్రబిందువుగా నిలుస్తున్నారని




తెలిపారు. వికసిత్ భారత్ నిర్మాణంలో ఐసీఎస్ఐ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) కీలక సంస్థాగత స్తంభాలని పేర్కొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం నిర్ణయాలు తీసుకునే విధానాన్ని మార్చగలదని, అయితే నిజాయతీ, నైతికత, జవాబుదారీతనం ఎప్పటికీ మానవ విలువలుగానే కొనసాగుతాయని ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు. కార్పొరేట్ రంగంలో ప్రజలు, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంపొందించేందుకు పారదర్శకతతో కూడిన బాధ్యతాయుత పాలన అత్యంత అవసరమని పేర్కొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



# విజయానికి ప్రతీక విజయదశమి

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ న్యూస్ 4:**
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం నింపాలనిచార్టర్డ్ అకౌంటెంట్ బొగ్గరాపు భాగ్యలక్ష్మి ఆకాంక్షించారు.
జై జవాన్ జై కిసాన్ జై కళాకార్ అండ్ గ్లోబల్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి, దసరా వేడుకలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చార్టర్డ్ అకౌంటెంట్ బొగ్గరాపు భాగ్యలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా ప్రజలు కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని, సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబంలో కొత్త ఆశలు, విజయాలు, ఆరోగ్యం, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో



**చార్టెడ్ అకౌంటెంట్ శ్రీమతి బొగ్గారపు భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న జస్టిస్ కృష్ణారెడ్డి, కే వి రమణారావు, దైవజ్ఞశర్మ తదితరులు...**

ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాందాస్ తేజావత్, ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ డా. నాగూల సత్యం గౌడ్ పాల్గొన్నారు. సభకు ముందు గురువులు పి. రంగనాయకి, పల్లి శిరీష , బి. కీర్తన, వందన తోట, వినయ్ రాథోడ్ కొరియోగ్రాఫర్ సయ్యద్ అస్లాం శిక్ష బృందాలు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# రవీంద్రభారతిలో ఘనంగా గాంధీ జయంతి--దసరా వేడుకలు






**హైదరాబాద్, అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**
జై జవాన్--జై కిసాన్--జై కళాకార్, గ్లోబల్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి, దసరా వేడుకలు ఆదివారం లక్డీకాపూల్‌లోని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాకారులు శాస్త్రీయ సంగీతం, నృత్యంతోపాటు వివిధ కళారూపాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన గురువులు, కళాకారులను ఘనంగా సత్కరించి, బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేశారు. ప్రతి కళాకారుడికి 'ఫ్యూచర్ స్టార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలను




అందజేశారు. సంస్థ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలనుపరిరక్షించడంతోపాటుకళాకారులను ప్రోత్సహించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు, గురువులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# కీ॥ శే॥. ఉదయ్ కి. గాయనీ గాయకుల ఘన నివాళి, స్వర నివాళి, జన నివాళి......!!!




**అక్టోబర్ 4 (ట్రైనెట్ న్యూస్):**
ఒకే వేదిక ఒకే భాష ఒకే బంకుటుంబం ఒకే మతం ఒకే భావన..... అదే పాట అదే మాట ఒకే వేదిక చేసుకొని ఉదయ్ కుమార్ కి ఘన నివాళులు అర్పించిన... గాయని గాయకులు... హైదరాబాద్ హిమాయత్ నగర్ శ్రీముఖి కాంప్లెక్స్ లో గల శారద స్టూడియో లో ఉదయ్ కుమార్ కి గాయని గాయకులు మొత్తం ఒకచోట స్వర నీరాజనాలతో., .... ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ అందరూ (150)మంది గాయనీ గాయకులు ఒక తాటిపైకి వచ్చి మధురమైన ఆహ్లాదకరమైన మెలోడీ క్లాసికల్ పాటలతో గాయనీ గాయకులు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పాటలు పాడుతూ ఉదయ్ కు ఘనంగా నివాళులు అర్పించినారు, ఈ మధ్యకాలంలో శ్రీమతి శారద రెండవ కుమారుడు ఉదయ్ శివైక్యం చెందిన విషయం మనందరికీ తెలిసిందే, శ్రీమతి Anjani Kumari,p.v.p, Supdt of CSCC Hyderabad Telangana,and N.G.O ఆధ్వర్యంలో రాగ రంజని స్వరార్చన కళా సేవా సంస్థ యువతేజం ట్రస్ట్ ఏ కలాం విజన్, డీ భారతి మణి ఫౌండేషన్ ఏ ఆనందలహరి కల్చరల్ ఈవెంట్స్ మరియు స్వరఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సంస్థ, ఫ్రెండ్స్ ఫర్ సోషల్ సర్వీస్ వారి సహకారంతో ఈ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన గాయని గాయకులే కాక పక్క రాష్ట్రాలకు చెందిన వారు కూడా వచ్చి ఉదయ్ కు ఘనంగా ఇవాళి అర్పించారు, శారదా స్టూడియోలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒక




ప్రవాహం లా ఒక ఉప్పెనలా వచ్చి స్వరనీరాజనాలతో నివాళు లర్పించడం గర్వించదగ్గ విశేషం, కోపతాపాలు ఈగోలు అన్ని పక్కన పెట్టి మనమంతా ఒకటే పాట ఒకే మాట మన జాతి గానం మన భాష గానం మన ప్రపంచ గానం అంటూ ఉప్పెనెల ఒక ప్రవాహముల వచ్చి శారద స్టూడియో ఒక మైలు రాయి, ఉదయ్ అందరి వాడు అనే నివాదంతో గాయని గాయకులు ఏకతాటిపై ఒక ప్రవాహం లా ఒక ఉప్పెనల వచ్చి ఆ కుటుంబానికి ఒక లైఫ్ లైన్ స్టోన్ ఏర్పాటు చేసి ఆ కుటుంబానికి మేమున్నాం అంటూ ఒక బాసటగా నిలిచి తమ స్వర నీరాజనాలతో... ఘనంగా నివాళులపంపించినారు ఇది ఉదయ్ కుమార్ మరణించిన ఆయన రికార్డు ఆయన బ్రేక్ చేసినారు, ఈ కార్యక్రమం శారద స్టూడియో హిమయత్ నగర్ నందు మహాత్మా గాంధీ జయంతి రోజు అక్టోబర్ 2 2026 న జరిగినది గాయనీ గాయకుల ప్రపంచంలో ఇదొక మైలు స్టోన్ గా మిగిలిపోతుంది..

# భారతీయ శాస్త్రీయ నృత్య కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలని

## 'కళార్చన'లో శాస్త్రీయ నృత్య, సంగీత ప్రదర్శనలు



**హైదరాబాద్, అక్టోబర్ 4:**
భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు . గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం సంయుక్త ఆధ్వర్యంలో నెలవారీ శాస్త్రీయ నృత్య, సంగీత కార్యక్రమంలో భాగంగా 'కళార్చన' పేరిట ప్రముఖ మృదంగ కళాకారుడు వేముగంటి శ్రీధరాచార్య మృదంగ కచేరీ, జుజన్నా కోస్ట్రైజ్‌స్కా భరతనాట్య ప్రదర్శన అంబర్ పేట్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు.
కార్యక్రమానికి అతిథులుగా ఈపీఎఫ్ఓ అకౌంట్స్



ఆఫీసర్ జి. ఉమ, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ మృదంగ విద్వాంసులు గురువు పాలకుర్తి రామచంద్ర శర్మ, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సీనియర్ సభ్యులు డా. ఎస్. అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాకారుల తమ ప్రతిభను ప్రదర్శించేందుకు




'కళార్చన' వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ పూర్ణచందర్ రావు, గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ అధ్యక్షురాలు డాక్టర్ జ్యోతి శేఖర్ పాల్గొని సభను సమన్వయం చేశారు.







# అలరించిన సినీ సంగీత విభావరి




**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ 4:**
అను సిస్టర్స్, సుమధుర ఆర్ట్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో గానగంధర్వులు, పద్మభూషణ్ డాక్టర్ పండితారాధ్యులబాలసుబ్రహ్మణ్యం ఆరాధనోత్సవం సందర్భంగా "బతుకంతా పాడాలని వుంది... పాటగా బ్రతకాలాలని వుంది..."పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించారు. కార్యక్రమానికి వంశీ సంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ గాయకుడు డాక్టర్ సిహెచ్. శ్రీనాథరావు, గోపీకృష్ణ, విజయ్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయనీ, గాయకులు ఆలపించిన సినీ గీతాలు




అలరించాయి.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136